
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY




16 అనంతపురం

బుధవారం 9 ఆగస్టు 2017

వానదేవుడి ఎఫెక్ట్..



నీరులేక వెలవెలబోతున్న డిస్ట్రిబ్యూటరీ కాలువ



తుంగభద్ర డ్యామ్

గట్టెక్కేదెలా?

రాయదుర్గం: వర్షాభావ పరిస్థితుల ప్రభావం ఈసారి జిల్లాపై తీవ్రంగా ఉండనుంది. తాగునీటి సమస్య నుంచి గట్టెక్కాలన్నా దిక్కుతోచని పరిస్థితే. కారణం తుంగభద్ర ఎగువ కాలువ(హెచ్చెల్సీ), హంద్రీనీవాలో జలాల లభ్యత అంతంతమాత్రంగా ఉండడమే. తాగు నీటికే ఇంతటి సమస్యగా ఉంటే.. ఇక సాగు నీటి గురించి ఆలోచించేదేమి ఉంటుంది? హెచ్చెల్సీ ద్వారా ఈఏడాది ఇప్పుడున్న పరిస్థితులను బట్టి అంచనా వేస్తే.. కేవలం ఆరు టీఎంసీలు మాత్రమే అందనున్నాయి. తాగునీటికే పది టీఎంసీల వరకు అవసరం ఉండగా.. ఇంకా నాలుగు టీఎంసీల మేరకు కోత పడనుంది. ఆగస్టులో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని ఆశించినా మొదటివారం గడిచిపోయినప్పటికీ ప్రకృతి


● మిగతా 6లో...

- ఖరీఫ్‌కు తప్పని క్రాప్ హాలిడే
- ఆఫ్అండ్ఆన్ పద్ధతి అమలుపై తర్జనభర్జన
- హంద్రీనీవాపైనా ఆశలు అంతంత మాత్రమే
- నిరాశపరచిన ఆగస్టు మొదటి వారం
- ఈ ఏడాది తాగు నీటికే పరిమితం కానున్న తుంగభద్ర
- పంటలు సాగు చేయరాదని అధికారుల ఆదేశాలు
- అగమ్యగోచరంగా జిల్లాలో తాగునీటి పరిస్థితి

ఇక సరికొత్తగా..

వివరాలు 6 లో

- నేషనల్ హైవే నెంబర్ 544 డిడి
- 103 కిలోమీటర్ల జాతీయ రహదారిగా గుర్తింపు
- డీపీఆర్ దిశగా అడుగులు
- రాయదుర్గం మీదుగా కర్ణాటకకు అనుసంధానం



జాతీయ రహదారిగా గుర్తింపు పొందిన రాయదుర్గం- అనంతపురం రోడ్డు

ప్రత్యామ్నాయ పంటల సాగుకు

విత్తనాలు సిద్ధం చేయండి

- అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయండి
- మంత్రి కాలవ శ్రీనివాసులు
- వ్యవసాయ, గృహనిర్మాణ శాఖాధికారులతో సమీక్ష



వివరాలు 16

నిʻబంధనంʼ

ఆనందమేదీ?

- రిలీవర్ ఉంటేనే రిలీవ్ చేస్తాం
- ఎంఈఓలు, హెచ్ఎంల వాదన
- నిబంధనతో రచ్చరచ్చ
- కన్నీటిపర్యంతం అవుతున్న బదిలీ టీచర్లు
- న్యాయం చేయాలంటూ సైన్స్‌సెంటర్‌లో గొడవ



అనంతపురం అర్బన్: బదిలీలు ముగిశాయని అందరూ ఊపిరిపీల్చుకుంటున్న సమయంలో రిలీవింగ్ రచ్చ మొదలయింది. బదిలీ అయినా రిలీవర్ ఉంటేనే రిలీవ్ చేసి పంపాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నిబంధన తప్పనిసరిగా పాటించాలని డీఈఓ లక్ష్మీనారాయణ ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ నిబంధనే ఉపాధ్యాయులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ʻబదిలీ చేశారుగా.. ఇక మిగతా 6లో...

కుందుర్పి మండలం నిజవల్లి పాఠశాలకు చెందిన రాజు అనే టీచర్ బదిలీ అయ్యారు. రిలీవర్ రాకపోవడంతో అక్కడి నుంచి ఆయన్ని రిలీవ్ చేయడం లేదు. 2012లోనూ ఇలాగే బదిలీ అయ్యాడు. అప్పట్లో కూడా రిలీవర్ లేకపోవడంతో రిలీవ్ చేయలేదు. ఇప్పుడు కూడా అదే పరిస్థితి ఏర్పడింది. తాను జీవితకాలం నిజవల్లిలో పనిచేయాల్సిందేనా అని వాపోయారు.

ఎంఈఓల కౌన్సెలింగ్ వాయిదా 14

ఆర్టీసీ కార్మికులకు శుభవార్త

పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంపు

జీవో విడుదల చేసిన ప్రభుత్వం

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఏపీఎస్ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులకు ఇది శుభవార్త. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం జీఓ నెంబర్ 138ని విడుదల చేసింది. ఈ ఉత్తర్వులు అమలు చేయాలని ఆర్టీసీ ఎండీకి సూచించింది. జిల్లాలోని 4 వేల మంది డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర ఉద్యోగులకు ఈ జీవో వర్తించనుంది. ప్రభుత్వ ఉత్తర్వులపై ఆర్టీసీ యూనియన్లు హర్షం వ్యక్తం చేశాయి. గుర్తింపు సంఘం ఎన్ఎంయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పీవీ రమణారెడ్డి, రీజనల్ కార్యదర్శి భాస్కర్ నాయుడు, రీజనల్ నాయకులు వాసుదేవరెడ్డి, సదాశివారెడ్డి, నరోత్తమరెడ్డి తదితరులు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడుకు, రవాణా మంత్రి అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆ రెండు ఇన్‌చార్జి బాధ్యతలూ ఆయనకే

గనుల శాఖ ఏడీ.. విజిలెన్స్ ఏడీగా..

బాధ్యతలు స్వీకరించిన డీడీ రాజబాబు

అనంతపురం జిల్లాపరిషత్తు: గనుల శాఖలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు ఏడీలకు ఇన్‌చార్జిగా ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజబాబు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గనుల శాఖ అనంతపురం ఏడీ వెంకటరావును కలెక్టర్ సరెండర్ చేయగా, విజిలెన్స్ ఏడీ శంకరనారాయణను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజబాబును ఆ రెండు ఏడీల స్థానాల్లో ఇన్‌చార్జిగా నియమిస్తూ ఆ శాఖ డైరెక్టర్ శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో మంగళవారం జిల్లాకు వచ్చిన ఆయన ఇన్‌చార్జి ఏడీగా బాధ్యతలు స్వీకరించారు.

11, 12 తేదీల్లో పీజీ స్పాట్ అడ్మిషన్లు

ఎస్కేయూ: స్కూసెట్-2017లో భాగంగా ఈనెల 11న సైన్స్ సబ్జెక్టులకు, 12 ఆర్ట్స్ సబ్జెక్టులకు పీజీలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఏ.వీ రమణ తెలిపారు. మొదటి, రెండవ కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు ఈ చివరి కౌన్సెలింగ్‌కు హాజరుకానవసరం లేదన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా సంబంధిత ధృవపత్రాలతో హాజరుకావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ధృవపత్రాల సమర్పణకు గడువు ఇవ్వబోమన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు సంబందిత ఫీజు అదే రోజు చెల్లించాలని నిర్ణయించారు. అనుబంధ కళాశాలల్లో మిగిలిన సీట్లలో ప్రవేశానికి ఆయా కళాశాలల యాజమాన్యాలతో సంప్రదించి ఆగస్టు 25వ తేదీలోగా ప్రవేశాలు పొందవచ్చునన్నారు.

అంతా ఆర్భాటమే...!

రెయిన్ లేదు..రెయిన్ గన్లూ లేవు

రైతుల జీవితాలతో ప్రభుత్వ చెలగాటం

మొద్దునిద్ర వీడాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పంట పొలాల పరిశీలన

అనంతపురం సప్తగిరిసర్కిల్/రాప్తాడు: 'జిల్లాలో సాగుచేసిన వేరుశనగ పంట ను ఎండిపోనివ్వం... రెయిన్ గన్ల ద్వారా రక్షక తడులిచ్చి కాపాడతామ'ని జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, అయితే అది ప్రచారఆర్భాటమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని కందుకూరు, రాప్తాడులో పార్టీ జిల్లా కార్యదర్శి జగదీష్‌తో కలిసి మంగళవారం ఆయన పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ఎండిపోతున్న వేరుశనగ పంటను పరిశీలించారు. పొలాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడారు. పంట పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వేరుశనగ పంట ఎండిపోతోందన్నారు. ఖరీఫ్‌లో 8 లక్షల హెక్టార్లకు గాను కేవలం 2 లక్షల హెక్టార్లలో మాత్రమే పంటలు సాగుచేశారన్నారు. అలాగే 6 లక్షల హె క్టార్లకు గాను.. 1.6 లక్షల హెక్టార్లలో మాత్రమే వేరుశనగ సాగు చేశారన్నారు. వర్షాభావంతో అవి కూడా ఎండిపోతున్నాయన్నారు. రెయిన్‌గన్ల ద్వారా రక్షక తడులిచ్చి పంటలు కాపాడుతామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్కడున్నా రని ప్రశ్నించారు. రెయిన్ గన్లు, లిఫ్టులు తదితర పద్ధతుల ద్వారా పంటలను కాపాడతామని గత ఏడాదంతా ప్రచార ఆర్భాటం చేశారని... అయితే ఇంత వరకూ ఒక్క ఎకరా పంటను కూడా కాపాడలేదన్నారు. ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవడానికి కూడా రైతులకు నీటి వసతి లేదన్నారు. సీఎం దృష్టంతా రాజధాని అమరావతి, నంద్యాల ఉప ఎన్నికలపైనే ఉందని, ప్రజలు, రైతుల సమస్యలు విస్మరించారని మండిపడ్డారు. ఎలాంటి కరువు సహాయక చర్యలు చేపట్టడం లేదన్నారు. గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. పోషణ భారమై పశువులను కబేళాలకు తరలిస్తున్నారన్నారు. పశు గ్రాసం, తాగునీటి కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేలా యంత్రాలు వాడుతూ నిధులు కాజేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి కరువు పరిస్థితిని తీసుకెళ్లామని, అయినా స్పందించకపోవడం దారుణమన్నారు. రైతుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయన్నారు. పంటలు పండక.. చేసిన అప్పులు తీర్చలేక.. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు, కుటుంబాలకు భరోసా ఇచ్చే నాథుడే కరువయ్యారన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి జగదీష్ మాట్లాడు తూ.. ప్రతిఏటా జిల్లాలో కరువు తిష్ట వేస్తోందన్నారు. ఇసుక దందా, వాటర్‌షెడ్, నీరు-చెట్టు, హంద్రీనీవా, ఉపాధి పథకాలు ఆదాయ వనరులుగా ఏర్పాటు చేసుకుని టీడీపీ నేతలు నిధులు దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, బీమాపంపిణీ అస్తవ్యస్తంగా మారిందన్నారు. జిల్లా రైతాంగ సమస్యలపై తమిళనాడు, మహారాష్ట్ర రైతుల తరహాలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో సామాజిక హక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు శ్రీరాములు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు జాఫర్, నారాయణస్వామి, కార్యదర్శివర్గ సభ్యులు మల్లికార్జున, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమయ్య, సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ, శింగనమల నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి రమేష్, రాప్తాడు మండల కార్యదర్శి నాగరాజు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, రైతు సంఘం నాయకులు మహదేవ, శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రాప్తాడు సమీపాన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తదితరులు

రైలు కిందపడి బీటెక్ విద్యార్థి మృతి

చంద్రగిరి: చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి మండలం నరసింగాపురం రైల్వే గేటు వద్ద రైలు కింద పడి బీటెక్ విద్యార్థి మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు.. మంగళవారం మధ్యాహ్నం రైల్వేగేటు సమీపంలో ఓ యువకుడు రైలు కింద పడి చనిపోయారని రైల్వే పోలీసులకు సమాచారం అందింది. పాకాల రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రమణ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శరీరం నుంచి తల వేరుగా తెగి పడి ఉండటంతో ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు. విచారణలో బీటెక్ చదువుతున్న కళ్యాణ్‌బాబు (27)గా గుర్తించారు. ఇతను అనంతపురం జిల్లా గోరంట్ల మండలం కరువులపల్లె తాండాకు చెందిన సత్యానాయక్ కుమారుడిగా తేలింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపాలిటీల పరిధిలో

పందుల వసతి గృహాలు ఏర్పాటు చేయండి

కలెక్టర్ వీరపాండ్యన్

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో పందుల వస తి గృహాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీరపాండ్యన్ ఆదేశించారు. పందుల తరలింపుపై కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం జిల్లాస్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. కమిటీ కన్వీనర్, అనంత నగరపాలకసంస్థ కమిషనర్ పీవీవీఎస్ మూర్తి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాలోని 12 మున్సిపాలిటీల్లో పందుల పెంపకందారుల వివరాలు, పం దుల సంఖ్య, తరలింపునకు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్‌కు వివరించారు. అన్ని మున్సిపాలిటీల్లో పందుల పెంపకందారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి పట్టణాలకు దూరంగా వాటిని తీసుకువెళ్లాలని సూచించామన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించిన వారి పందులను మధురై, చెన్నై నుంచి సిబ్బందిని రప్పించి తరలించినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అలా తరలించినప్పటికీ పట్టణాల్లో సంచరించే పందులను టమోటా, జామ పండ్లలో మందు పెట్టి చంపేశామన్నారు. పందుల పెంపకంతోపాటు గొర్రెల పెంపకం చేపట్టేందుకు మెప్మా ద్వారా రుణాలు మంజూరు చేయిస్తామని సూచించామని వివరించారు. అనంతరం కలెక్టర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ... పందుల పెంపకందారుల ప్రధాన ఆదాయ వనరులైన పందులను చంపడం సరైంది కాదన్నారు. పశువులకు వసతి ఏర్పాటు చేసిన విధంగానే పందులకు కూడా ఊరి బయట ఐదు లేదా 10 సెంట్ల స్థలం గుర్తించి షెడ్లు నిర్మించి నీటి,కరెంటు వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షెడ్ నిర్మించేందుకు రూ.5 లక్షలు వెచ్చించి బయో ఫెన్సింగ్ కల్పించాలన్నారు. పందుల పెంప కందారులతో సమావేశం నిర్వహించి వారి పందులను ఆ షెడ్స్‌లో ఉంచుకునేలా ఒప్పించాలన్నారు. ఆ మేరకు వారికి నోటీసులు జారీచేసి వారి పందులను షెడ్లకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక వసతి కల్పించినప్పటికీ పట్టణాల్లో పందులు సంచరిస్తే వాటి యజమానులను సెక్షన్ 133 మేరకు అరె స్టు చేయాలని ఆదేశించారు. అలాంటి వారిని గ్రామ బహిష్కరణ కూడా చేయవచ్చునన్నారు. పట్టణ ప్రాంతాల్లో గృహనిర్మాణాల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తాడిపత్రి, ధర్మవరం మినహా మిగతా ప్రాంతాల్లో ఆ విధానం ముందుకు సాగడం లేదన్నారు. నిర్లక్ష్యం వీడకపోతే చర్యలు తప్పవని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

అహుడా కార్యాలయం కోసం స్థల సేకరణ చేయండి: కలెక్టర్

అనంతపురం, హిందూపురం పట్టణ అభివృద్ధి సంస్థ రెండవ బోర్డు సమావేశం మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అహుడా కార్యాలయం ఏర్పాటు కోసం ఎకరా స్థలం గుర్తించేందుకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో నిర్మాణాలు చేపట్టేందుకు ఇదివరకు వేర్వేరుగా రుసుములు వసూలు చేసేవారు. ప్రస్తుతం భవన నిర్మాణాలకు సంబంధించి జీవో 119 మేరకు లే అవుట్లకు, జీవో నెంబర్ 275 సూచించిన రేట్ల మేరకు ఒకే రుసుము వసూలు చేసేందుకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అహుడా వైస్ చైర్మన్ పీవీవీఎస్ మూర్తి, ప్లానింగ్ అధికారి మోహన్‌కుమార్, టీపీఓ చంద్రశేఖర్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 9 న బుధవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.



మినీ లోకం



మీ పార్టీకే ఓటేశాం..
సాక్ష్యంగా ఒక సెల్ఫీ కూడా
తీసుకుంటాం సార్!

ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌కు పెనుకొండలో

శాశ్వత స్టాపింగ్

గుంతకల్లు: భువనేశ్వర్‌-బెంగళూరుసిటీ-భువనేశ్వర్‌ మధ్య నడుస్తున్న ప్రశాంతి ఎక్స్‌ప్రెస్‌ (నెం. 18463/64) రైళ్లకు పెనుకొండలో శాశ్వత స్టాపింగ్‌ సౌకర్యం కల్పించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఆరు నెలల క్రితం ఈ రైలుకు పెనుకొండలో ప్రయోగాత్మకంగా రెండు నిమిషాలసేపు స్టాపింగ్‌ కల్పించారు. ఆ గడువు పూర్తికావడంతో పెనుకొండలో ఈ రైళ్లకు స్టాపింగ్‌ కొనసాగించాలా, వద్దా అనే విషయమై ఆలోచించి ఈ మేరకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణికుల స్పందన బాగా ఉన్నందున, వారి సౌకర్యార్థం పెనుకొండలో ఈ రైళ్ల స్టాపింగ్‌ను శాశ్వత ప్రాతిపదికన కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

రెవెన్యూ ఉద్యోగుల సంఘం డిమాండ్‌

అనంతపురం కలెక్టరేట్‌: వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రెవెన్యూ ఉద్యోగుల సంఘం డిమాండ్‌ చేసింది. మంగళవారం స్థానిక వీఆర్వో భవన్‌లో వీఆర్‌ఏల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు కేశవనాయుడు, జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు జయరామప్ప, నీలకంఠారెడ్డి మాట్లాడారు. వీఆర్‌ఏలకు ప్రతినెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కారుణ్యనియామకాలపైనా దృష్టి సారించాలన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు కల్పించేలా చూడాలన్నారు. వీఆర్‌ఏల సమస్యలపై తమ సంఘం రాష్ట్రనాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా పరిధిలోని సమస్యలను జిల్లా యంత్రాంగం పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో జేసీ రమామణిని కలిసి పలు డిమాండ్లతోకూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల సంఘం కోశాధికారి కుళ్లాయప్ప, వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు జయరాజ్‌, ఉపాధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

10లోగా విద్యార్థి గణన పూర్తి కావాలి

ఎంఈఓలకు ఎస్‌ఎస్‌ఏ పీఓ ఆదేశం

అనంతపురం అర్బన్‌: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన విద్యార్థి గణన ప్రక్రియను ఈనెల 10వ తేదీలోగా పూర్తిచేయాలని ఎంఈఓలను సర్వశిక్ష అభియాన్‌ (ఎస్‌ఎస్‌ఏ) పీఓ సుబ్రహ్మణ్యం ఆదేశించారు. ఇక్కడి ఎస్‌ఎస్‌ఏ కార్యాలయంలో ఎంఈఓలతో మంగళవారం ఆయన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి గణనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటున్నారు. ఆ విద్యార్థులందరూ ఎక్కడున్నారో వారి వివరాలు తెలుసుకుని నమోదు చేయాలన్నారు. అందుకే మూడురోజుల్లో 100 శాతం పూర్తిచేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎస్‌ఎస్‌ఏ పథకాలుంటాయన్నారు. అలాగే ఎన్‌రోల్‌మెంట్‌ సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. కాబట్టి ఎంఈఓలు, స్కూల్‌ కాంప్లెక్స్‌ హెచ్‌ఎంలు ఎన్యుమరేటర్లకు సూచనలిచ్చి విద్యార్థిగణనను పూర్తి చేయించాలని సూచించారు. ఒకవేళ పిల్లలు కనిపించకుండాపోయినా.. బడిలో ఉండకపోయినా..వారి వివరాలు, కారణాలు ప్రొఫార్మా-1లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో అలెస్కో బాలమురళి, అసిస్టెంట్‌ అలెస్కో ఆనందభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సూట్‌ వసూళ్లపై దృష్టి పెట్టండి

జేసీ-2 ఖాజామొహిద్దీన్‌

అనంతపురం కలెక్టరేట్‌: జిల్లాలోని రైతుల నుంచి సూట్‌ వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జేసీ-2 ఖాజామొహిద్దీన్‌ ఆదేశించారు. మార్కెట్‌ యార్డు ఆవరణలోని ఏడీ కార్యాలయంలో మార్కెటింగ్‌ శాఖ ఏడీ హిమశైలతో కలిసి మార్కెటింగ్‌ సెక్రటరీలతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. సూట్‌ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఆయా మార్కెట్‌ యార్డుల పరిధిలో సూట్‌ వసూళ్లపై సంబంధిత అధికారులు నిత్యం నిఘా ఉంచాలన్నారు. స్థానిక పోలీసుల సహకారంతో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సూట్‌ వసూలు చేస్తే తీసుకునే చర్యలపై కరపత్రాలు ముద్రించి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మార్కెట్‌ ఫీజు వసూళ్లలో 2017-18 సంవత్సరానికిగాను తనకల్లు, రాయదుర్గం, ధర్మవరం మార్కెట్‌ కమిటీలు వెనుకంజలో ఉన్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు మార్కెట్‌ ఫీజు వసూలు చేసేందుకు సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు. చిత్తశుద్ధితో పనిచేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

'చవితి' వేడుకలకు సిద్ధం కండి

గణేష్‌ ప్రతిమల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

డీఎస్పీ మల్లికార్జున వర్మ

సబ్‌ డివిజన్‌ పోలీసు అధికారులతో సమావేశం

ఆంధ్రజ్యోతి, అనంతపురం: వినాయక చవితి పండుగ నేపథ్యంలో అనంతపురం సబ్‌ డివిజన్‌ అధికారులు ముందస్తు జాగ్రత్తలతో ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకునే విధంగా తీసుకోబోయే చర్యలకు ఉపక్రమించారు. ఇందు లో భాగంగా డీఎస్పీ మల్లికార్జున వర్మ మంగళవారం తన కార్యాలయంలో అ నంతపురం సబ్‌ డివిజన్‌ సీఐలు, ఎస్‌ఐలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముందస్తు చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు డీఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. వినాయకచవితిని పురస్కరించుకుని ప్రతిమలు ఏర్పాటుచేయాలనుకున్న ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు సంబంధిత పోలీస్‌స్టేషన్లలో దరఖాస్తు ఫాం తీసుకోవాల్సిఉందన్నారు. పోలీసుల షరతులకు అనుగుణంగా దరఖాస్తు పూరించి, సంబంధిత పోలీస్టేషన్లలో అందజేయాలన్నారు. డీఎస్పీ కార్యాలయం నుంచి అనుమతి జారీ అయితేనే ప్రతిమలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమతి లేకుండా వినాయక ప్రతిమలు ఏర్పాటు చేయకూడదన్నారు. మట్టి ప్రతిమలు మాత్రమే ఏర్పాటుచేసుకునే విధంగా వారిలో అవగాహన కల్పించాలన్నారు. పండుగ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఇప్పటి నుంచే నిఘా ఉంచాలన్నారు. ఇందులో ఎక్కడా రాజీకి తావుండకూడదన్నారు. పండుగ ప్రశాంతంగా జరుపుకునే వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సీఐలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐలు సాయిప్రసాద్‌, మురళీ కృష్ణ, కృష్ణమోహన్‌, శివనారాయణ స్వామి, రాజేంద్రనాథ్‌ యాదవ్‌, ఎస్‌ఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ ఉద్యోగుల ప్రమోషన్లపై దృష్టి పెట్టండి

అనంతపురం కలెక్టరేట్‌: రెవెన్యూశాఖలో ఉద్యోగుల ప్రమోషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు జేసీని కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లోని జేసీ చాంబర్‌లో జేసీ రమామణిని రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు జయరామప్ప, నీలకంఠారెడ్డి, కుళ్లాయప్ప కలిసి వినతి పత్రం అందించారు. వీఆర్‌ఏ స్థాయి నుంచి జూనియర్‌ అసిస్టెంట్లు, సీనియర్‌ అసిస్టెంట్లు, డిప్యూటీ తహసీల్దార్లు పదోన్నతుల కోసం కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్నారన్నారు. అర్హులైన వారి జాబితాను తక్షణం తయా రు చేసి ఆయా కేడర్ల వారీగా పదోన్నతులు కల్పించి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు చొరవ చూపాలన్నారు. ఇందుకు జేసీ స్పందిస్తూ... కలెక్టర్‌ దృష్టికి తీసుకువెళ్లి పదోన్నతులు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బీదానిపల్లి హెచ్‌ఎం సస్పెన్షన్‌

రొద్దం/అనంతపురం అర్బన్‌: మండలంలోని బీదానిపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం నగేశ్‌ను డీఈఓ సస్పెండ్‌ చేసినట్లు మంగళవారం ఎంఈఓ శ్రీరాములు తెలిపారు. సోమవారం ఆయన విధులకు హాజరు కాకపోవడంతో గ్రామస్థులు పాఠశాలకు తాళం వేసి విద్యార్థులను ఇళ్లకు పంపించారన్నారు. అంతేకాకుండా విషయాన్ని పాఠశాల కమిటీ చైర్మన్‌ ఆంజనేయులు ఫోన్‌ద్వారా తనకు సమాచారం చేరవేశారన్నారు. ఈ కథనం పత్రికల్లో ప్రచురితం కావడంతో స్పందించిన డీఈఓ హెచ్‌ఎంను సస్పెండ్‌ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

గుంతకల్లుటౌన్ : స్థానిక రాజేంద్రనగర్‌లోని అనురాగ వృద్ధాశ్రమలో మంగళవారం ఏపీబీసీ సంఘం నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీబీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కమిత్కర్ మనోహర్, ప్రధాన కార్యదర్శి పీ మహబుబ్‌బాష, రాష్ట్ర వాల్మీకి సేన అధ్యక్షుడు ఏరూరు రంగస్వామి మాట్లాడుతూ ఏపీబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయ్‌కిరణ్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అంతేకాకుండా వృద్ధాశ్రమానికి వచ్చిన రూ. 16 వేలు కరెంట్ బిల్లును చెల్లించడానికి ఆ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మహబుబ్‌బాష ముందుకు వచ్చారు.

త్వరలో స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ : డీసీహెచ్ఎస్

గుంతకల్లుటౌన్: జిల్లాలోని ప్రభుత్వాసుపత్రిలో స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేస్తామని డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్ పేర్కొన్నారు. స్థానిక గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రిని డీసీహెచ్ఎస్ మంగళవారం మధ్యాహ్నం తనిఖీ చేశారు. అక్కడి సమస్యలను రోగులను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి శనివారం సాయంత్రం 4 గం టల నుంచి 5 గంటల వరకు వైద్యులు, నర్సులు, సిబ్బంది రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలో చర్చించుకోవాలని సూచించామన్నారు. ప్రతిరోజూ ఆసుపత్రిలో ఓపీ, ఆపరేషన్లు, జర్వాల గురించి తెలుసుకుంటున్నామన్నారు. ఎం ఎన్ఓ, ఎఫ్ఎన్ఓల పోస్టుల విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇజంతకర్ చంద్రశేఖర్, సూపరిటెండెంట్ కమలమ్మ, వైద్యులు మల్లికార్జునరెడ్డి, నగేష్, శ్రీకాంత్‌రెడ్డి, గంగన్న, లలిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నా రు. కాగా, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని డీసీహెచ్ఎస్ ర మేష్‌నాథ్‌కు లక్ష్యం ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ పీ మంజునాథ్ నాయుడు, కార్యదర్శి ఎం మాధవరావు వినతి పత్రాన్ని అందజేశారు. ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, 300 పడకల గల ఆసుపత్రిగా మార్చాలని కోరారు.


బాలింతతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ ఎన్నికల ప్రచారం కోసం నంద్యాలకు వెళ్లారు. బుధవారం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 40, ఉర్లగడ్డ రూ. 25, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 40, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు
వాసవి : గౌతమ్‌నందా
చైతన్య : నక్షత్రం
కేపీఎస్ : ఫిదా

గుత్తి
అమృత్: నక్షత్రం
కేపీఎస్ : గౌతమ్‌నంద

పామిడి
మంజు: ఫిదా
హనుమాన్ : నక్షత్రం

'నంద్యాల'లో టీడీపీదే విజయం

మంత్రి కాలవ శ్రీనివాసులు

గుత్తి : కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని 50 వేలకు పైగా మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర పౌరసంబంధాల, గృహ నిర్మాణాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని టీడీపీ నాయకుడు నారాయణస్వామి గృహ ప్రవేశాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన గుత్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ట్రిబుల్ బెడ్‌రూం నిర్మించి ఇస్తామన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని 50 వేలకుపైగా మెజార్టీతో గెలిపించాలన్నదే టీడీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు లక్ష్యమన్నారు. గతంలో పులివెందుల నియోజకవర్గంలో వైఎస్ విజయమ్మ, ఆళ్లగడ్డ భూమా నాగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కోసం తాము సహకరించామని గుర్తుచేశారు. సంప్రదాయానికి భిన్నంగా అభ్యర్థిని నిలబెట్టడం దుర్మార్గమైన చర్య అని ప్రజలు భావిస్తున్నారన్నారు. వైసీపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ఉన్నప్పటికి టీడీపీకి ప్రజలు ఏక పక్షంగా పట్టం కడతారన్నారు. కార్యక్రమంలో అనంతపురం మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ, జిల్లా టీడీపీ నాయకులు వెంకటశివుడు యాదవ్, స్థానిక నాయకులు నారాయణస్వామి, చిన్నరెడ్డి యాదవ్, అశోక్, పైడికొండ సర్పంచు వెంకటరాముడు, మాజీ సర్పంచు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి కాలవ

విద్యార్థినులకు యూనిఫాం అందజేత


విద్యార్థినులకు యూనిఫాం అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు దాతలు యూనిఫాం అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ... అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డెల్లాస్‌లో నివాసముంటున్న కేశవరెడ్డి, భారతి దంపతుల కుమారుడు రాజరెడ్డి జ్ఞాపకార్థం అతని స్నేహితుడు విడపనకల్లు మండలం ఆర్‌కొట్టాలకు చెందిన విశ్రాంత ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఎల్ గోపాలనాయుడు ద్వారా కళాశాలలోని 30 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి రెండు జతల యూనిఫాంను అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు నాగార్జున ప్రసాద్, వెంకటేశ్వర్లు, సుబ్రమణ్యం, రామాంజనేయులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్య శిబిరం

గుత్తి: పైలా సేవా పౌండేషన్ తాడిపత్రి వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ఇలాహి ఫంక్షన్ హాల్‌ల్లో గురువారం బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పైలా సేవా పౌండేషన్ ట్రస్ట్ నిర్మాకుడు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు పైలా నరసింహయ్య పేర్కొన్నారు. స్థానిక ఇలాహి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అపరేషన్లకు ఎంపికైన వారిని బెంగళూరుకు తీసుకెళ్లి శంకర్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయిస్తామన్నారు. కంటి వైద్య నిపుణులతో లెన్స్‌కూడా అమరుస్తామన్నారు. ఆపరేషన్ కోసం వచ్చిన వారికి వసతి, భోజన సౌకర్యం ఉచితంగా కల్పిస్తామన్నారు. కంటి పరీక్షలకు, ఆపరేషన్ కోసం వచ్చే వారు రేషన్ కార్డు, ఓటరు కార్డు జిరాక్స్‌లను, రెండు ఫొటోలు, సెల్ ఫోన్ నెంబరు తీసుకుని రావాలన్నారు. చిన్న పిల్లలకు, వికలాంగులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సంస్థ సభ్యులు నాగరాజు, బాలచంద్ర, రాముడు, లక్ష్మన్న, పెద్దన్న, మూర్తి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పైలా నరసింహయ్య

వేళకు బస్సు సర్వీసులు నడపాలని విద్యార్థుల రాస్తారోకో

ఉరవకొండ: కళాశాల వేళలకు అనుకూలంగా పాల్తూరు, హావళిగి మార్గాల్లో బస్సు సర్వీసులు నడపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు మంగళవారం రాస్తారోకో చేపట్టారు. డిపో ఎదుట బైఠాయించి ఆందోళనకు దిగారు. కళాశాల సమయానికి బస్సులు లేక పోవడం వల్ల వేళకు కళాశాలకు చేరుకోలేక పోతున్నామన్నారు. దీంతో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. అదనంగా మరో బస్సును ఏర్పాటు చేయాలన్నారు. అనంతం డిపో మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



శాంతికి విఘాతం కల్గించొద్దు : సీఐ

పామిడి : పామిడి పోలీసు సర్కిల్ పరిధిలో శాంతికి విఘాతం కల్గిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని సీఐ నరేంద్రరెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో మంగళవారం క్రైం మీటింగు నిర్వహించారు. పామిడి, పెద్దవడుగూరు, యాడికి మండలాల్లో పోలీసుల అనుమతులతోనే వినాయక చవితి నాడు విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం రోజున శాంతియుతంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పామిడి, పెద్దవడుగూరు, యాడికి ఎస్ఐలు రవిశంకర్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు సన్మానం

పామిడి : మండలంలోని పాళ్యంతండాలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ముగ్గురు టీచర్లను సర్పంచు రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సత్కరించారు. బదిలీ అయిన సుహాసిని, సుజాత, కవిత టీచర్లను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవదాసు, అంగన్‌వాడీ వర్కర్ లక్ష్మి, సీఆర్‌పీ బాబు, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

పామిడి : మండలంలోని అనుంపల్లిలో పెద్దక్క సహజంగా మరణించడంతో మృతురాలి భర్త గోవింద్‌కు చంద్రన్న బీమా తక్షణ సాయం కింద రూ. 5వేలను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అనూరాధ, బీమామిత్ర నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

పందులను తరలించండి

పామిడి : పట్టణానికి దూరంగా పందులను తరలించాలని మున్సిపల్ కమిషనర్ నాసీర్‌హుసేన్, ఎస్ఐ రవిశంకర్‌రెడ్డి పందుల పెంపకందారులకు సూచించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం పందుల పెంపకందారులతో వీరు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

పామిడి : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈఓఆర్‌డీ చంద్రమోహన్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండలంలోని రామరాజుపల్లిలో సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ పనులను సర్పంచు ప్రభావతి కూడా పరిశీలించారు.

నోటు పుస్తకాల పంపిణీ

గుత్తి: పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు గుత్తి ఆర్ఎస్‌లోని శ్రీ సర్వాచార్య సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను మంగళవారం పంపిణీ చేశారు. 16 మంది విద్యార్థినులకు సంబంధించి కళాశాల స్పెషల్ ఫీజు, పరీక్ష ఫీజును కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ నిర్వాహకులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం బొడ్రాయికి పూజలు



విడపనకల్లు: మండలంలోని హావళిగిలో వర్షం కోసం గ్రామస్థులు బొడ్రాయికి పూజలు చేశారు. యువకులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసాలు ఉంటూ బొడ్రాయికి 101 బిందెలతో జలాభిషేకం చేశారు. తొమ్మిది మంది యువకులు 101 బిందెలతో అభిషేకాలు చేసి, 101 టెంకాయలను కొట్టారు. బొడ్రాయికి పూజలు చేస్తే వర్షాలు బాగా కురుస్తాయన్న నమ్మకంతో పూజలు చేశామని గ్రామస్థులు తెలిపారు.

నేడు రుణాల కోసం ఇంటర్వ్యూ

గుత్తిరూరల్: ఆర్థిక సంవత్సరం 2017-18 సంబంధించి రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బుధవారం ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జలజాక్షి మంగళవారం తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీలు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఉదయం 11 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్నవారు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.

సమాజ్‌వాదీ పార్టీ కార్యవర్గం ఏర్పాటు

గుత్తి : మండలంలో సమాజ్‌వాదీ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవగా ఎన్నుకున్నట్లు జిల్లా యూత్ అధ్యక్షుడు అశ్వత్థ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల యూత్ కన్వీనర్‌గా సంజీవరెడ్డిని, ప్రధాన కార్యదర్శిగా కేదార్‌నాథ్, కార్యదర్శులు నాని, గోవిందు, మహేశ్, శశియాదవ్, హరి, చంద్రలను వీరితో పాటు మరో పదిమంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా కమిటీ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి మండలాల వారీగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులు ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్లు పొందాలి

గుత్తి: రైతులు ఆన్‌లైన్ సేవలను సద్వినియోగం చేసుకొంటూ పట్టాదారు పాసుపుస్తకాలను ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్లుగా మార్చు కోవాలని తహసీల్దారు విజయకుమారి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్‌ను కేవలం 15 నిమిషాల్లో పొందవచ్చని అన్నారు. ఇదివరకు రూ.250 చెల్లించి మూడు నెలలపాటు వేచి చూడాల్సి వచ్చేదన్నారు. మీసేవ కేంద్రంలో వేలి ముద్రవేసి రూ. 25 చెల్లిస్తే 15 నిమిషాల్లో సర్టిఫికెట్, టైటిల్‌డీడ్‌లను పొందవచ్చన్నారు. ఈ మేరకు మంగళవారం మొట్టమొదటిసారిగా పట్టాదారు పాసుపుస్తకం ఎలక్ట్రానిక్ సర్టిఫికెట్లను రైతులకు అందజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు మునివేలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించాలని ధర్నా

గుత్తి: పట్టణంలోని జామియా మసీద్‌కు చెందిన వక్ఫ్‌బోర్డు భూములను పరిరక్షించాలి ముస్లింలు సానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట మంగళవా రం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జామియామసీద్ అంజుమన్ కమిటీ అధ్యక్షుడు అబ్రార్ అలీ మాట్లాడుతూ వక్ఫ్ భూ ములు 490, 626 సర్వే నెంబర్లలోని 4 ఎకరాల కోట్ల విలువ చేసే భూమిని కొందరు ఆక్రమించారన్నారు. ఆ భూములు ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. పలుమార్లు ఆందోళన చేసున్నా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ముస్లిం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దారు విజయకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ ఉపాధ్యక్షుడు మహబుబ్ బాషా, నాయకులు మహబుబ్ పీరా దాదాపీర్, నిజాముద్దీన్, కౌన్సిలర్ నజీర్, సదాక్‌వలి, హాజీపీరా, జాఫర్, నబీరసూల్ పాల్గొన్నారు.

18న మారెమ్మ విగ్రహ ప్రతిష్ఠ

గుత్తిరూరల్: మండలంలోని ధర్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఈ నెల 18వ తేదీన మారెమ్మ విగ్రహాన్ని ప్రతిష్ఠ చేస్తున్నట్లు మంగళవారం గ్రామస్థులు ఒక ప్రకటలో తెలిపారు. 17వ తేదీన ఉదయం గణపతి పూజ, హోమం, నవగ్రహ హోమం, జలధివాసం, మహామంగళ హారతులు, సాయంత్రం గ్రామోత్సవం, 18వ తేదీ ఉదయం యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రం నిర్వహిస్తామని తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

గుత్తిరూరల్: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈఓఆర్డీ శశికళ ప్రజలకు సూచించారు. మంగళవారం మండలంలోని ధర్మాపురం గ్రామంలో ఆమె పర్యటించారు. మురుగు కాలువలను, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించారు. కార్యక్రమంలో సర్పంచు శ్రీనివాస చౌదరి, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

గుంతకల్లురూరల్: మండలంలోని జి కొట్టాల గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్ల గ్రామోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హరిజనవాడలో నూతనంగా నిర్మించిన కోదండరామ స్వామి ఆలయంలోని రాముల వారి విగ్రహాలకు, ధ్వజస్తంభాలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం హోమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ట్రాక్టర్‌లో ఊరేగించారు. బుధవారం ఉదయం 7-45 గంటలకు యంత్రప్రతిష్ఠ, 10-30 గంటలకు ధ్వజస్తంభప్రతిష్ఠ, అనంతరం శ్రీసీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి విగ్రహాలకు శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించనున్నట్లు ఆలయ అర్చకుడు శ్రీకాంత్‌శర్మ తెలిపారు.

రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభం

గుంతకల్లుటౌన్ : పట్టణంలోని ఆలూరు రోడ్డులోని రామవేంద్రస్వామి ఆలయంలో మంగళవారం రామవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి పూజలు నిర్వహించారు. అనంతరం కోదండ రామస్వామి ఆలయం వద్ద రామవేంద్రస్వామి ఉత్సవమూర్తిని విశేష పుష్పాలతో అలంకరించి రథంలో కొలువు దీర్చారు. మేళతాళాల మధ్య రామవేంద్రస్వామిని ఊరేగించారు. ఎన్టీఆర్ సర్కిల్, కొత్తబస్టాండ్, బీరప్ప సర్కిల్ మీదుగా దేవాలయం వరకు ఈ ఊరేగింపు కొనసాగింది. మహిళలు, పిల్లలు, బ్రాహ్మణులు కోలాటాలు ఆడారు. సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తిని పల్లకిలో ఉంచి ఆలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకుడు రాజారాం, భక్తులు పాల్గొన్నారు.

గుత్తిరూరల్: మండలంలోని ఇసురాళ్లపల్లిలోని ఆనందాశ్రమంలో వెలసిన రాఘవేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి పుణ్యారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి బృందావనానికి క్షీరాభిషేకం, అష్టోత్తర పారాయణం చేశారు. బుధవారం పంచామృతాభిషేకం, విశేష అలంకరణ, మధ్యాహ్నం పల్లకి ఊరేగింపు, మహామంగళ హారతి, తీర్థ ప్రసాదాల వితరణ, సాయంత్రం రథోత్సవ కార్యక్రమం ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. రాత్రికి తెనాలి భక్తచింతామణి పౌరాణిక నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు.




గుంతకల్లులో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం, ఇసురాళ్లపల్లిలోని రాఘవేంద్రస్వామి మూలవిరాట్టు

మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త తీరుపై స్టోరు డీలర్ల నిరసన

గుంతకల్లురూరల్: మున్సిపల్ ఛైర్‌పర్సన్ కోడెల అపర్ణ భర్త చంద్రశేఖర్ తమను దుర్భాషలాడారని ఆరోపిస్తూ పట్టణ స్టోరు డీలర్లు మంగళవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్టోర్ డీలర్లు మాట్లాడుతూ.. అధికార పార్టీకి చెందిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త చంద్రశేఖర్ ఒక డీలర్ తప్పు చేశాడని ఆరోపించి అధికారులకు ఫిర్యాదు చేయాలే కానీ అందరికీ వర్తించేలా నోటికి వచ్చినట్లు తిట్టడం సరికాదని అన్నారు. పట్టణంలోని బర్మాశాల కాలనీలో నిర్వహిస్తున్న ప్రభుత్వ చౌకధాన్యపు డిపోలో నిత్యావసర సరుకులకు రక్షణ లేకపోవడంతో ఆ డీలర్ తహసీల్దారు దృష్టికి తీసుకొని వెళ్లి స్టోర్‌ను హంపయ్య కాలనీకి మార్చడం జరిగిందన్నారు. తన బినామీలకు రేషన్ షాపులను కట్టబెట్టాలన్న దురుద్దేశంతోనే చంద్రశేఖర్ వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. అతడి నుంచి కాపాడాలంటూ తహసీల్దారు హరిప్రసాద్‌కు విన్నవించుకున్నారు. దీనిపై సీఎస్ డీటీ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ... రేషన్ వేయడానికి ముందుగానే దండోరా వేయించి రేషన్ ప్రతి ఒక్కరికి అందజేస్తామని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా వెంటనే రేషన్ వేయాలని స్టోర్ డీలర్లకు తహసీల్దారు ఆదేశించారు.

డీలర్‌ను అరెస్టు చేయాలని ధర్నా

పట్టణంలోని 1వ ఎఫ్‌పీ షాపులో మహిళా లబ్ధిదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్న బినామీ డీలర్ ప్రసాద్‌ను అరెస్టు చేయాలని తహసీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం లబ్ధిదారులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. తాను డీలర్లందరినీ కలిపి తిట్టలేదని అన్నారు. మహిళల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ రేషన్ సక్రమంగా వేయడం లేదని కాలనీకి చెందిన మహిళలు తన దృష్టికి తీసుకువచ్చారని, దీంతో రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేయడానికి వస్తే తనపై బురద చల్లడం తగదని అన్నారు. కార్యక్రమంలో బర్మాశాల కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో నోటీసు బోర్డుల ఏర్పాటు

గుంతకల్లురూరల్: ప్రభుత్వం మంజూరు చేయగా లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకోక పోవడంతో ఆ ఖాళీ స్థలాల్లో రెవెన్యూ అధికారులు మంగళవారం నోటీసు బోర్డులను తహసీల్దారు హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పా టు చేశారు. కసాపురం రోడ్డులోని మైనార్టీ కాలనీలో 266-బీ1, బీ2 సర్వేనంబర్ల కింద 205 మందికి ఇంటి పట్టాలను మంజూరు చేసిందన్నారు. ఇందులో 37 మంది లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఖాళీ స్థలాలుగా మిగిలిపోయాయి. నెల రోజుల కిందట పత్రికా రూపంలో ఖాళీ స్థలాలకు చెందిన యజమానులుంటే తమకు వివరణ ఇవ్వాలని కోరారు. అయినా ఆ స్థలాలకు చెందిన వారు ఎవరూ ముందుకు రాక పోవడంతో నోటీసు బోర్డులను పాతినట్లు తహసీల్దారు తెలిపారు. అయితే మరో రెండు వారాల్లో స్థలాలకు చెందిన లబ్ధిదారులు రాని పక్షంలో ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్లి ఆ ఇంటి పట్టాలను రద్దు చేస్తామన్నారు. తర్వాత అధికారుల ఆదేశాల మేరకు అర్హులైన వారిని గుర్తించి ఇంటి పట్టాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ పునీత్, వీఆర్వో భరత్ పాల్గొన్నారు.



నోటీసు బోర్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

విధుల్లోకి తీసుకోలేదని తహసీల్దారుపై చిందులు

గుంతకల్లురూరల్: తనను విధులకు ఎందుకు తీసుకోరంటూ తహసీల్దారు హరిప్రసాద్‌పై ఆ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్ మంగళవారం మధ్యాహ్నం చిందులు తొక్కారు. పెనుగొండకు చెందిన అనిల్‌కుమార్ గుంతకల్లు తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. తనకు ఆరోగ్యం బాగోలేదని రెండు నెలల సెలవును తీసుకున్నాడు. ఇంకా 15 రోజుల సెలవు మిగిలివుండగా, తనకు ఆరోగ్యం కుదుటపడిందంటూ మంగళవారం ఆయన డాక్టర్ సర్టిఫికెట్‌తో తహసీల్దారు కార్యాలయానికి చేరుకున్నారు. తహసీల్దారు హరిప్రసాద్ అతడితో మాట్లాడుతూ మొదటి జేసీని కలిసి, అక్కడ అనుమతిని పొందిరావాలని, అప్పటి దాకా విధులకు తీసుకోలేనని సూచించారు. దీంతో కార్యాలయ ప్రాంగణంలో అందరూ చూస్తుండగా తహసీల్దారుపై సీనియర్ అసిస్టెంట్ చిందులు తొక్కారు. ఇదే కార్యాలయంలో పని చేస్తున్న టైపిస్టు హనుమాన్‌ప్రసాద్ విధులకు హాజరు కాకపోయినా హాజరు వేసి జీతాలను తహసీల్దారు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంగా తహసీల్దారును వివరణ కోరగా ప్రొసీజర్‌ను చెబితే సీనియర్ అసిస్టెంటు అర్థంపర్థం లేకుండా దురుసుగా ప్రవర్తించాడని సమాధానమిచ్చారు.



సీనియర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్

ఆనందమేదీ?

(మొదటి పేజీ తరువాయి)

మమ్ములను రిలీవ్ చేసి పంపండి' అని ఉపాధ్యాయులు గొడవకు దిగుతున్నారు. 'ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు తీసుకురండి.. పంపుతామ'ని ఎంఈఓలు, హెచ్ఎంలు చెప్పి తప్పించుకుంటున్నారు. దీంతో బదిలీ ఉపాధ్యాయులు జిల్లా అధికారులవద్దకు పరుగులు తీస్తున్నారు. మంగళవారం జిల్లాలోని బొమ్మనహాళ్, డీ హీరేహాళ్, కణేకల్లు, కుందుర్పి, మడకశిర, అమరాపురం, గుడిబండ, రొళ్ల తదితర మండలాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు జిల్లా సైన్స్ సెంటర్‌కు తరలివచ్చారు. తాము బదిలీ అయ్యామని, తమ భార్య, లేదా భర్త రిలీవ్ అయి కొత్త పాఠశాలలకు వెళ్లారని, ఇప్పుడేమో తమను రిలీవ్ చేయకపోతే తమ పరిస్థితి ఏమిటని మొరపెట్టుకుంటున్నారు. అయితే వారికి సమాధానమిచ్చే అధికారులే కరువయ్యారు.

ఇదిగో ఇలా..

రామాంజనేయులు డీ హీరేహాళ్ మండలం నాగసముద్రం ఉన్నత పాఠశాలలో సోషియల్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఈయన ప్రస్తుత బదిలీల్లో విడపనకల్లు మండలం గడేకల్లుకు బదిలీ అయ్యారు. ఆయన భార్య కూడా ఇదే బదిలీలో స్పౌజ్ పెట్టుకుని విడపనకల్లు మండలం డోనేకల్లుకు బదిలీపై వెళ్లారు. ఆమె రిలీవై కొత్త పాఠశాలలో జాయిన్ కాగా, రామాంజనేయులును మాత్రం రిలీవర్ లేక ఆ పాఠశాల హెచ్ఎం రిలీవ్ చేయలేదు. దీంతో తమ పరిస్థితి ఏమిటని ఆయన మొరపెట్టుకుంటూ కనిపించారు. జ్యోతి అనే మహిళా టీచర్ బొమ్మనహాళ్ మండలం శ్రీధర్‌గట్ట ఉన్నత పాఠశాలలో బయలాజికల్ సైన్స్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ప్రస్తుత బదిలీల్లో ఆమె బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చారు. ఈమెకు రిలీవర్ రాకపోవడంతో ఆ పాఠశాల హెచ్ఎం రిలీవ్ చేయలేదు. ఆమె కూడా తమకు న్యాయం చేయాలంటూ కన్నీటిపర్యంతమయ్యారు. జిల్లాలో సుమారు 200 మంది ఉపాధ్యాయుల పరిస్థితి ఇలాగే ఉంది. బదిలీ అయినా రిలీవర్ లేక అక్కడే ఉండిపోవాల్సి వస్తోంది. 8 ఏళ్లు పూర్తిచేశామని, బదిలీలో అనుకూల ప్రాంతం వచ్చిందని, అయితే ఇప్పుడు ఆ ఆనందం కూడా లేకుండా పోయిందని పలువురు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమను రిలీవ్ చేయాల్సిందేనని అధికారుల వద్ద పట్టుబడుతూ వాదనకు దిగుతున్నారు. దీంతో అధికారుల పరిస్థితి ముందు నుయ్యి.... వెనుక గొయ్యిలా మారింది. రిలీవ్ చేసి పంపితే ఆ పాఠశాలలో టీచర్లు ఉండరు. పిల్లలకు అన్యాయం జరుగుతుంది. రిలీవ్ చేయకపోతే టీచర్లు మానసికంగా ఇబ్బందిపడతారు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో విద్యాశాఖ ఉండిపోయింది. నిబంధన ప్రకారం ఇప్పుడు బదిలీ అయి రిలీవ్ కాని టీచర్లు డీఎస్సీ నియామకాలు జరిగే వరకూ అక్కడే ఉండిపోవాల్సి వస్తుంది. మరి దీనికి అధికారులు ఏమి పరిష్కారం చూపిస్తారో వేచిచూడాల్సిందే.

గట్టెక్కేదెలా?

(మొదటి పేజీ తరువాయి)

కరుణించకపోవడంతో నిరాశేమిగిలింది. దీంతో తుంగభద్ర జలాశయం నీటిమట్టం 1633 కాగా ఇప్పటివరకు 1614 అడుగులు మాత్రమే ఉండి..43 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉన్నాయి. అందులో నుంచి ఆరు టీఎంసీలకు మించి అందని పరిస్థితి నెలకొంది. దీంతో ఖరీఫ్‌లో పంట సాగు చేయలేని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా ఖరీఫ్‌లో క్రాప్‌హాలిడే ప్రకటించినట్లే. రబీ సీజన్‌లో నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలు సాగు చేసుకునేందుకు అవకాశాలుంటాయి.

జిల్లాలో తాగునీటి అవసరాలే ప్రధానం

హెచ్చెల్సీ నుంచి అందే వాటా నీటిని పూర్తిగా తాగునీటి అవసరాలు తీర్చుకునేందుకు వినియోగించాలని నిర్ణయించుకున్నారు. ముఖ్యంగా పది టీఎంసీల వరకు తాగేందుకు అవసరం కాగా.. అందులో రాయదుర్గం పట్టణానికి 0.24 టీఎంసీలు, జీబీసీకి 0.448, పీఏబీఆర్ పరిధిలోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం, సత్యసాయి ప్రాజెక్టు, అనంతపురం, కళ్యాణదుర్గం, మడకశిరతో పాటు రాయదుర్గంలోని గ్రామీణ ప్రాంతాలకు 4.583 టీఎంసీల నీరు అవసరం. అలాగే చిత్రావతి నుంచి సత్యసాయి ప్రాజెక్టు కింద ఉన్న కదిరి, పుట్టపర్తి, ధర్మవరం పట్టణాలకు 3.86 టీఎంసీలు అవసరం. ఎంపీఆర్ నుంచి తాడిపత్రి, గుత్తి, పామిడి ప్రాంతాలకు 0.58 టీఎంసీలు, సౌత్ కెనాల్ ద్వారా 0.168 టీఎంసీల నీరు అవసరం. అలాగే మరికొన్ని ప్రాంతాలకు తాగునీరందించాల్సి ఉంది. దీంతో వీటన్నింటికీ ఆరు టీఎంసీల నీరు ఏ మాత్రం సరిపోదనే వాదన వినిపిస్తోంది.

హంద్రీనీవా పరిస్థితి అంతంతమాత్రమే

శ్రీశైలం జలాశయం నుంచి జిల్లాకు ఈ ఏడాది హంద్రీనీవా జలాలు కూడా అందుతాయో లేదోననే పరిస్థితి నెలకొంది. హెచ్చెల్సీ నుంచి జలాలు అంతంత మాత్రంగానే అందుతుండడంతో.. కనీసం హంద్రీనీవా అయినా ఆదుకునే పరిస్థితి ఉంటుందని భావించారు. అయితే అక్కడ కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా గత ఏడాది జూలై నెలలో శ్రీశైలం జలాశయంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద జలాలను రోజుకు వెయ్యి క్యూసెక్కుల ప్రకారం లిఫ్టింగ్ చేసేవారు. ఈపాటికి జీడిపల్లి రిజర్వాయర్‌కు జలాలు అందేవి. 34 టీఎంసీల మేరకు హంద్రీనీవా నుంచి జలాలు మళ్లించగా.. అందులో 26 టీఎంసీల వరకు జిల్లాకు వాడుకున్నాం. తుంగభద్ర నుంచి 23 టీఎంసీలకు పైగా అందాల్సి ఉండగా.. గత ఏడాది కేవలం 12 టీఎంసీలు మాత్రమే అందాయి. అయితే అప్పట్లో హంద్రీనీవా పూర్తిగా గట్టెక్కించింది. ఎగువన ఉన్న కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో సాగు చేసిన ఆయకట్టు పొలాలను కొంతవరకు హంద్రీనీవా జలాలు ఆదుకోవడంతో హెచ్చెల్సీపై ఆ స్థాయిలో ఒత్తిడి లేకుండాపోయింది. ఈ ఏడాది అటు శ్రీశైలం, ఇటు తుంగభద్ర జలాశయాల్లో నీటి లభ్యత పూర్తిగా తగ్గిపోవడంతో జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి చర్యలు చేపట్టాలో ఇప్పటివరకు అధికారులకు స్పష్టత లేదు. అయినప్పటికీ ఆలస్యంగానైనా హంద్రీనీవా జలాలు వస్తాయనే ఆశ ఒక వైపు, తుంగభద్రలో నీటి లభ్యత మరింత పెరిగే అవకాశం ఉందనే ఆశ మరోవైపు ఉన్నాయి. అయితే భవిష్యత్తు మాత్రం అగమ్య గోచరంగా మారింది.

ఆఫ్‌అండ్‌ఆన్ పద్ధతి అమలుపై తర్జనభర్జన

హెచ్చెల్సీ ద్వారా జిల్లాకు అందాల్సిన వాటా నీటిని నేరుగా అందించలేని పరిస్థితి ఉంటుందని బోర్డు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈనెల 10న కర్ణాటక ప్రభుత్వం ఐసీఏ సమావేశం నిర్వహించి.. నీటి వినియోగంపై నిర్ణయం తీసుకోనుంది. కాగా, హెచ్చెల్సీ పరిధిలోని ఆయకట్టులో ఆరుతడి పంటలకు కర్ణాటక ప్రభుత్వం నీరందించాలనే ఒత్తిడి రైతుల నుంచి తీవ్రంగా ఉంది. దీనిపై ఐసీఏ సమావేశంలో స్పష్టత రానుంది. కాగా, కర్ణాటక పరిధిలోని ఆయకట్టుకు నీరందించేందుకు బోర్డు రెండు విధానాలను చర్చకు పెట్టినట్లు తెలుస్తోంది. హెచ్చెల్సీలో నీటి ప్రవాహాన్ని ఆఫ్ అండ్‌ఆన్ పద్ధతిలో వినియోగించి ఇరురాష్ట్రాలకూ కేటాయించిన వాటా నీటిని సరఫరా చేయాలనే యోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ పద్ధతి అనుసరించడం వల్ల ఎక్కువ జలాలు నష్టపోవాల్సి వస్తుంది. రెండవ విధానం ప్రకారం.. కాలువలో కాకుండా.. కర్ణాటకలోని డిస్ట్రిబ్యూటరీలకు మాత్రమే ఆ పద్ధతి అమలు చేసి హెచ్చెల్సీలో నిరంతరాయంగా ప్రవాహం కొనసాగించి ఆంధ్రా వాటా నీటిని నేరుగా మళ్లించడంపై కూడా చర్చ జరుగుతోంది. రెండవ విధానంపైనే ఆంధ్రా మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. కాగా, జలాశయం నుంచి 105వ కిలోమీటర్ వరకు వాటా నీటిని మళ్లించడం బోర్డు అధికారులకు తలనొప్పితో కూడుకున్న పని. ఆయకట్టుకు నీటిని కర్ణాటక తీసుకెళుతుండడంతో రైతులు జలచౌర్యానికి పాల్పడే అవకాశం అధికంగా ఉంటుంది. దీంతో ఆంధ్రా సరిహద్దుల్లో బోర్డు నిర్ణయించిన మేరకు జలాలు ఇవ్వలేని పరిస్థితి ఎదుర్కోవాల్సి ఉంటుంది.

జలాశయంలో 16 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

తుంగభద్ర జలాశయంలో నిన్నమొన్నటి వరకు నాలుగు వేల క్యూసెక్కుల మేరకు ఇన్‌ఫ్లో ఉండగా సోమవారం నుంచి 16 వేల క్యూసెక్కుల నీటి లభ్యత ఉంటోంది. ఎగువనున్న శివమొగ్గ, అగుంబి ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండడంతో రోజుకు ఒక టీఎంసీ నీరు జలాశయంలోకి చేరుతోందని బోర్డు అధికారులు వెల్లడిస్తున్నారు. దీని ప్రకారం గత ఏడాది ఈ పాటికి పది టీఎంసీల మేరకు నీటిని ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలు వాడుకోగా 39 టీఎంసీల నీరు జలాశయంలో నిల్వ ఉండేవి. ఈ ఏడాది ఇప్పటివరకు చుక్క నీరు వాడుకోకపోయినా 43 టీఎంసీల నీరే నిల్వ ఉన్నాయి. దీంతో గత ఏడాదితో పోల్చితే ఇప్పటివరకు పది టీఎంసీల నీటి లభ్యతలో కోత పడింది. సాధారణంగా 200 టీఎంసీల వరకు నీరు జలాశయంలో లభ్యం కావాలి. ఆశించిన మేరకు నీటి లభ్యత లేకపోగా కేవలం 40 టీఎంసీలే ఉండడంతో.. అందులో కూడా నాలుగు టీఎంసీల మేరకు నష్టాలు ఉంటాయి. దీంతో జలాశయం నుంచి అందే వాటా నీరు ఏ మాత్రం సరిపోవు కాబట్టి.. ఇప్పటికే జిల్లాలో ఉన్న 1,45,236 ఎకరాల ఆయకట్టులో ఎలాంటి పంటలూ సాగు చేయకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ప్రతి ఏటా నీటి లభ్యత తగ్గిపోతుండడంతో 90 వేల ఎకరాలకు నీరందిస్తామని ఐఏబీ సమావేశాల్లో ప్రకటించే వారు. పరిస్థితి తారుమారు కావడంతో ఆ 90 వేల ఎకరాల్లోనూ ఒక్క ఎకరా కూడా సాగులోకి తీసుకువచ్చే పరిస్థితి లేదు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం

నిరంతర కృషి: మంత్రి సునీత



బాలికల గురుకుల పాఠశాల నిర్మాణంపై మాట్లాడుతున్న మంత్రి పరిటాల సునీత

రామగిరి: విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని నసనకోట వద్ద రూ.14.5 కోట్లతో చేపట్టిన మహాత్మా జ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాల భవన పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ 28 తరగతి గదులు నిర్మిస్తున్నారు. ప్రత్యేకంగా హాస్టల్ వసతి కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ పాఠశాలలో ఆధునిక సౌకర్యాలతో కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, ప్రతి ఫ్లోర్‌లో మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అదే నెలలోనే ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. పెండింగ్ పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఆహ్లాదకరంగా వాతావరణాన్ని మార్చాలని సూచించారు. విద్యార్థినులకు వాటర్‌ప్లాంట్ ఏర్పాటు కోసం పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ముందుకు వచ్చినట్టు ఆమె తెలిపారు. మంత్రి వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శివకుమార్, టీడీపీ నాయకులు ఎల్.నారాయణచౌదరి, రామ్మూర్తినాయుడు, పరంధామయాదవ్, కాంట్రాక్టర్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇక సరికొత్తగా..

రాయదుర్గం: నిన్నటివరకు రాష్ట్రీయ రహదారిగా ఉన్న అనంతపురం-రాయదుర్గం రోడ్డుకు ప్రస్తుతం జాతీయ రహదారిగా గుర్తింపు లభించింది. ఆ దిశగా అభివృద్ధి చేసేందుకు రంగం సిద్ధమయింది. ఆ రోడ్డుకు ఎన్‌హెచ్ 544డీడీగా కొత్త నెంబర్ ఇస్తూ నేషనల్ హైవే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కర్ణాటకకు అనుసంధానంగా ఈ రహదారి అభివృద్ధి చెందనుంది. ఇప్పటివరకు జిల్లాలో మారుమూల ప్రాంతంగా ఉన్న రాయదుర్గానికి జాతీయ రహదారి అనుసంధానం కావడం కీలక ఘట్టం. ముఖ్యంగా కర్ణాటకలోని జాతీయ రహదారికి.. అనంతపురంలోని జాతీయ రహదారిని అనుసంధానం చేస్తూ 103 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేస్తూ.. దీనికి సంబంధించిన డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) సిద్ధం చేసేందుకు చర్యలు చేపట్టారు. రెండేళ్లుగా జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చిన రాయదుర్గం ప్రాంత ప్రజల కల చివరికి నెరవేరనుంది.

రెండేళ్ల క్రితం నుంచే ప్రతిపాదన

అనంతపురం నుంచి రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో ఉన్న కర్ణాటక రాష్ట్ర సరిహద్దు వరకు 103 కిలోమీటర్ల రోడ్డు నెంబర్ ఎస్‌హెచ్ 30ని జాతీయ రహదారిగా అభివృద్ధి చేయాలని రెండేళ్ల క్రితం ప్రస్తుత సమాచార పౌరసంబంధాలు, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ప్రభుత్వానికి ప్రతిపాదించారు. దీనిపై సమగ్రంగా నివేదిక కోరుతూ తాత్కాలిక సర్వేకి ప్రభుత్వం ఆదేశించింది. అనంతపురం నుంచి రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గంలోని బెళుగుప్ప మండలంతో పాటు రాయదుర్గం పురపాలక సంఘం మీదుగా కర్ణాటకలోని మొలకాల్మూరులో ప్రవేశించి బెంగళూరు-బళ్లారి రహదారికి అనుసంధానం అవుతోంది. ఆయా ప్రాంతాల్లో వ్యాపార అభివృద్ధితో పాటు కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాలను అనుసంధానపరిచే రహదారిగా గుర్తింపు పొంది వాహనాల రాకపోకల సంఖ్య కూడా బాగా పెరిగి ట్రాఫిక్ రద్దీ ఎక్కువవుతూ వచ్చింది. అనంతపురంలో ఉన్న జాతీయ రహదారి 44 తో ప్రారంభమై కర్ణాటకలోని బెంగళూరు-బళ్లారి జాతీయ రహదారి 150ఏతో అనుసంధానం చేస్తూ 103 కిలోమీటర్లను జాతీయ రహదారి 544డీడీగా గుర్తింపు ఇచ్చారు. కేవలం ఎనిమిది కిలోమీటర్ల పొడవు ఉన్న కర్ణాటకలోని మొలకాల్మూరు మీదుగా హానగల్ వరకు మిగిలి ఉన్న రాష్ట్ర రహదారి3ను కూడా జాతీయ రహదారిగా అనుసంధానం చేస్తే పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. దీంతో రహదారి అభివృద్ధి కోసం రెండేళ్లుగా నేషనల్ హైవే అధికారులు సమగ్ర సర్వే నిర్వహిస్తూ వచ్చారు. దీనికి సంబంధించి ఆర్‌అండ్‌బీ అధికారులు కూడా జాతీయ రహదారిగా గుర్తించేందుకు ఎలాంటి అభ్యంతరం లేకుండా నేషనల్ హైవే శాఖకు రహదారిని అప్పగించేందుకు సమ్మతించారు. దీంతో రెండేళ్ల అనంతరం జాతీయ రహదారి 544డీడీగా నెంబర్ ప్రకటిస్తూ అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు.

నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి

సాధారణంగా స్టేట్ హైవే పరిధిలో ఉన్న రహదారిని నేషనల్ హైవే పరిధిలోకి తీసుకోగానే అంచెలంచెలుగా నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేస్తారు. కర్ణాటక సరిహద్దు నుంచి అనంతపురం వరకు 105.400 కిలోమీటర్ల పొడవువున్న ఈ రహదారిని 103 కిలోమీటర్లకు కుదించారు. కళ్యాణదుర్గంలో బైపాస్‌ను నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేయడంతో రెండు కిలోమీటర్ల మేరకు పొడవు తగ్గింది. దీంతో పాటు అనంతపురంలో ఉన్న జాతీయ రహదారి 44 నగర శివారులో ఉండడంతో అక్కడ కూడా కొంత పొడవు తగ్గిపోయి చివరికి 103 కిలోమీటర్ల పొడవు రహదారి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు ప్రస్తుతం ఉన్న ఏడున్నర మీటర్ల రహదారిని పది మీటర్లకు అభివృద్ధి చేయడం తొలి అంకం. అంతకుముందు రహదారికి సంబంధించి నేషనల్ హైవే శాఖాధికారులు పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి డీపీఆర్‌ను ప్రభుత్వానికి సమర్పిస్తారు. అందులో ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు, రోడ్డు వెడల్పు, మలుపులు వంటివన్నీ గుర్తించి సమగ్ర నివేదిక సిద్ధం చేసి జాతీయ రహదారిగా అభివృద్ధి చేసేందుకు నిధుల అంచనాలు కూడా అందులో వివరిస్తారు. అనంతరం పది మీటర్ల రహదారిగా అభివృద్ధి చేసి క్రమేపీ 20 మీటర్లకు విస్తరించి ఫోర్‌లేన్ రహదారిగా రూపకల్పన చేస్తారు. జాతీయ రహదారిగా గుర్తింపు రావడంతో ఆయా ప్రాంతాల మీదుగా రాకపోకలు పెరగడంతో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది.

డీపీఆర్‌కు అలైన్‌మెంట్ తీస్తున్నాం: మధుసూదన్‌చౌదరి, డీఈ, నేషనల్ హైవేస్

అనంతపురం నుంచి కళ్యాణదుర్గం, రాయదుర్గం మీదుగా కర్ణాటకకు వెళ్లే రహదారిని జాతీయ రహదారి 544డీడీగా ప్రకటించారు. ప్రస్తుతం జాతీయ రహదారిగా అభివృద్ధి చేసేందుకు రోడ్డులోని అలైన్‌మెంట్లు తీసి డీపీఆర్‌కు సిద్ధం చేస్తాం. ప్రభుత్వ అనుమతి రాగానే డీపీఆర్ కూడా పూర్తి చేసి అంచెలంచెలుగా నాలుగు లేన్ల రహదారిగా అభివృద్ధి చేస్తాం.

రోడ్డు ప్రమాదం కేసులో ఆటోడ్రైవర్‌కు ఏడాది జైలు

కదిరిటౌన్: రోడ్డు ప్రమాదం ద్వారా వ్యక్తి మృతికి కారణమైన ఆటో డ్రైవర్ షేక్ సాజహాన్‌కు ఏడాది జైలు శిక్ష, రూ. 2 వేల జరిమానా విధిస్తూ కదిరి ఏజే ఎఫ్‌సీఎమ్ కోర్టు న్యాయమూర్తి వాణి బుధవారం తీర్పు చెప్పారు. 2014లో కదిరి మున్సిపల్ పరిధి నాగిరెడ్డిపల్లి వద్ద షేక్ షాజహాన్ ఆటోను అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి ఓ వ్యక్తి మృతికి కారణమయ్యాడు. దీనిపై కదిరి పట్టణ పోలీసులు దర్యాప్తు చేసి, చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఈ కేసు పూర్వాపరాలు, సాక్షాధారాలు, వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి వాణి.. షేక్ షాజహాన్‌ను ముద్దాయిగా పరిగణిస్తూ.. జైలు శిక్ష విధించారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ ఖాదర్‌బాషా వాదించారు.

అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ల సీజ్



సీజ్ అయిన ట్రాక్టర్లు

తాడిపత్రిటౌన్: పట్టణంలోని అశోక్‌పిల్లర్, నందలపాడు ఫ్లైఓవర్ వద్ద మంగళవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) కరుణసాగర్‌రెడ్డి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. అధిక లోడుతో వెళ్తున్న నాపరాళ్లు, ఇసుక ట్రాక్టర్లను సీజ్‌చేసి, రూ.60 వేల అపరాధ రుసుం విధించినట్లు ఎంవీఐ తెలిపారు. మూడు ఇసుక ట్రాక్టర్లను ఆర్డీవోకు అప్పగించామన్నారు.

వేర్వేరుచోట్ల నలుగురి ఆత్మహత్య

ధర్మవరంఅర్బన్/రాయదుర్గంరూరల్/గుడిబండ: జిల్లాలో వేర్వేరుచోట్ల మంగళవారం నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. ధర్మవరం పట్టణంలోని గాంధీనగర్ సమీపాన రైలు కింద పడి ఆటో డ్రైవర్ బాలకృష్ణ (35) ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందిరానగర్‌కు చెందిన ఇతడు సోమవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లి, తిరిగి రాలేదు. తెల్లవారుజామున గాంధీనగర్ వద్ద రైల్వే పట్టాలపై శవమై కనిపించాడు. స్థానికులు గమనించి, అతడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. భార్యాపిల్లలు బాలకృష్ణ మృతదేహంపై పడి, బోరున విలపించారు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాలకృష్ణకు భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

ఊజీ మాత్రలు మింగి వృద్ధురాలు..

ధర్మవరం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన పతకమూరి లక్ష్మీనరసమ్మ(65) మంగళవారం ఊజీమాత్రలు మింగి, ఆత్మహత్య చేసుకుంది. ఈమె భర్త వెంకటరాముడు మూడేళ్ల క్రితం మృతిచెందాడు. కుటుంబంలో ఏం జరిగిందో తెలియదుకానీ, మంగళవారం ఉదయం లక్ష్మీనరసమ్మ ఊజీమాత్రలు మింగి మరణించినట్లు స్థానికులు తెలిపారు. ఈమెకు కుమారులు నారాయణస్వామి, వెంకటరాముడు ఉన్నారు. విషయం తెలుసుకున్న రూరల్ ఇన్‌చార్జి ఎస్‌ఐ హారూన్‌బాషా, సిబ్బందితో గ్రామానికెళ్లి లక్ష్మీనరసమ్మ మృతదేహాన్ని పరిశీలించి, ఆత్మహత్యకు కారణాలను కుటుంబ సభ్యులను అడిగి, తెలుసుకున్నారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్‌ఐ కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

బిడ్డల మరణాన్ని జీర్ణించుకోలేక..

రాయదుర్గం మండలం వడ్రవన్నూరు గ్రామానికి చెందిన హనుమంతప్ప (50).. బిడ్డల మరణాన్ని జీర్ణించుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు కూలి పనులు చేసుకుంటూ, జీవనం సాగించేవాడు. పదేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో ఇతడి కుమారుడు, అనారోగ్యంతో కుమార్తె చనిపోయారు. పిల్లల మరణంతో హనుమంతప్ప కుంగిపోయాడు. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది, మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో పురుగుల మందు తాగి, పాఠశాల వద్ద అపస్మారక స్థితిలో పడిపోయాడు. గ్రామస్థులు గుర్తించి, రాయదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఎస్‌ఐ మహానంది మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కడుపునొప్పి భరించలేక..

గుడిబండ మండలం ఆచారిపాళ్యం గ్రామానికి చెందిన వివాహిత శిల్ప (29) కడుపునొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకుంది. ఈమె కడుపునొప్పితో బాధపడుతుండేది. మంగళవారం నొప్పి తీవ్రంగా రావడంతో భరించలేక పురుగుల మందు తాగింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను శిర ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ఖాజాహుస్సేన్ తెలిపారు.

ప్రశాంతంగా వినాయక చవితి చేసుకుందాం

ఎస్పీ అశోక్ కుమార్ పిలుపు

కదిరి: కుల, మత, రాజకీయాల ప్రమేయం లేకుండా అందరి సహకారంతో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకుందామని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పోలీసు అతిథిగృహంలో వినాయక చవివి ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశానికి ఎస్పీ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. అపోహలకు తావులేకుండా ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడానికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. చట్టాలకు లోబడి నడుచుకోవాలన్నారు. వినాయక విగ్రహాల వద్ద, ఊరేగింపులో ఎవరైనా అవాంఛనీయ ఘటనలకు దిగితే.. వెంటనే వాట్సాప్, ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసే వారి అభిప్రాయాలు కూడా స్వీకరించారు. సమావేశంలో డీఎస్పీలు కరీముల్లా షరీఫ్, ఖాసీంసాబ్, మహబూబ్ బాషా, సీఐలు శ్రీనివాసులు, శ్రీధర్, ఎస్‌ఐలు మధుసూదన్‌రెడ్డి, గోపాలుడు, వెంకటప్రసాద్, సహదేవుడు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, సిబ్బంది వివిధ పార్టీల నాయకులు, వినాయక విగ్రహ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల గౌరవాన్ని నిలపండి..

విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సంపాదించి, తల్లిదండ్రుల గౌరవాన్ని నిలపాలని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పోలీసులు దత్తత తీసుకున్న ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. మొదట కుటాగుళ్ళలోని మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. బాలికలు ఏదైనా సాధించగలరన్నారు. ఆ లక్ష్యంతోనే కష్టపడాలని సూచించారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 250 మంది విద్యార్థులకు పోలీసులు ఉచితంగా రైటింగ్ ప్యాడ్‌లు ఎస్పీ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉర్దూ బాలికల పాఠశాలలో కంప్యూటర్ గదిని ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతలాబాయి, కుటాగుళ్ళ హెచ్ఎం ధర్మారెడ్డి, టీచర్లు నారాయణస్వామి, రవినాయక్, ఉర్దూ స్కూల్ హెచ్ఎం గౌసియాబేగం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



కుటాగుళ్ళ ఉన్నత పాఠశాలలో పర్యటిస్తున్న ఎస్పీ

హత్య కేసులో ఇద్దరి అరెస్టు

హిందూపురం టౌన్: వృద్ధుడిని హత్య చేసిన కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ రాజగోపాల్ నాయుడు తెలిపారు. మంగళవారం రూరల్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌ఐ ఆంజనేయులుతో కలిసి నిందితుల అరెస్టు వివరాలను సీఐ వెల్లడించారు. హిందూపురం మండలం కంచనపల్లికి చెందిన గోవిందప్ప (60)ను గతనెల 26న రాత్రి చురకత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడిన అతడిని హిందూపురం ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం అనంతపురం తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 6న మృతిచెందాడు. దీనిపై హత్య కేసు నమోదు చేసి, నిందితులు అశ్వత్థప్ప, గంగాధర్‌ను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. మూడో నిందితుడు మైనర్ కావడంతో జువైనల్ కోర్టులో హాజరు పరచాల్సి ఉందన్నారు. సమావేశంలో ఏఎస్‌ఐ వెంకటరాముడు, శ్రీకాంత్ ఉన్నారు.



నిందితుల అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న సీఐ, ఎస్‌ఐ

ఆర్టీసీ బస్సు నుంచి పొగలు

తాడిపత్రిటౌన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు నుంచి పొగలు రేగాయి. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ డిపోనకు చెందిన తాడిపత్రి-ఆళ్లగడ్డ బస్సు కదిలిన కొద్దిసేపటి తరువాత లోపలి నుంచి పొగలు వచ్చాయి. ప్రయాణికులు భయభ్రాంతులకు లోనై కేకలు వేశారు. వెంటనే డ్రైవర్ బస్సును ఆపి, పొగలు ఎక్కడి నుంచి వచ్చాయో పరిశీలించాడు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా పొగలు వచ్చినట్లు తెలిసింది. ప్రయాణికులను మరో బస్సులో ఎక్కించి, గమ్యస్థానాలకు పంపారు.



బస్సు నుంచి పొగలు వస్తున్న దృశ్యం

పాత కక్షలు.. భార్యతో చనువు..

ధర్మవరంఅర్బన్: పాత కక్షలతోపాటు తన భార్యతో చనువుగా ఉంటున్నాడన్న కారణాలతో పట్టణ సమీపంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన విద్యార్థి పవన్ కుమార్‌ను అల్లాబకాష్ హత్య చేసినట్లు ఇన్‌చార్జి డీఎస్పీ శివరామిరెడ్డి తెలిపారు. స్థానిక అర్బన్ పోలీసు స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో హత్యకేసుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ వెల్లడించారు. విద్యార్థి పవన్‌కుమార్‌తో అల్లాబకాష్‌కు పాత కక్షలుండేవి. తన భార్యతో చనువుగా ఉంటున్నాడని కక్ష పెంచుకున్నాడు. పవన్‌కుమార్‌ను హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. ఆ మేరకు ఐదు రోజుల క్రితం చంపేసి, పరారయ్యాడు. దీనిపై కేసు నమోదు చేసుకుని, అల్లాబకాష్‌ను మంగళవారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ వివరించారు. సమావేశంలో అర్బన్, రూరల్ సీఐలు హరినాథ్, శివరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాబులకు వినూత్న శిక్ష

అనంతపురం టౌన్: మద్యం తాగి, వాహనాలు నడిపే వారికి కోర్టు వినూత్న శిక్షలు అమలు చేస్తోంది. రోడ్డు భద్రత నియమాలను అతిక్రమించిన వారితోనే ఇతరులకు నియమాలను తెలియజెప్పేలా శిక్ష విధించింది. రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా ఆర్టీఏ అధికారులు సోమవారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న ఆరుగురిని పట్టుకుని, కేసులు నమోదు చేశారు. వారిలో ఐదుగురిని మంగళవారం కోర్టుకు పంపారు. న్యాయస్థానం వారికి రూ.1000 చొప్పున జరిమానా, రెండుగంటలపాటు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేలా తీర్పునిచ్చింది. ఈ మేరకు ఆ మందుబాబులు మంగళవారం సాయంత్రం కోర్టు రోడ్డులో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎదుట రోడ్డుపై నిలబడి, వచ్చిపోయే వాహనదారులకు రోడ్డు భద్రత కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీఏ, పోలీసు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థి మృతి..

కనగానపల్లి: మండలంలోని తూంచెర్ల గ్రామంలో మంగళవారం విద్యుదాఘాతంతో విద్యార్థి సంతోష్ (12) మరణించాడు. బిల్లే పెదయ్య, నారమ్మ దంపతుల రెండో కుమారుడైన సంతోష్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతుండేవాడు. మంగళవారం ఉదయం స్కూల్‌కు వెళ్లాల్సిన ఆ విద్యార్థి పశువుల పాకలో కొళాయి నుంచి మోటారు ద్వారా నీరు పట్టే ప్రయత్నంలో జెట్ మోటారును పట్టుకున్నాడు. అప్పటికే మోటారు విద్యుత్ సరఫరా ఉండటంతో షాక్ తగిలి, సంతోష్ మృతిచెందాడు. స్థానికులు గమనించి మోటారును ఆఫ్ చేసి, విద్యార్థిని పక్కకు తీశారు. అప్పటికే మరణించాడు. దీంతో కుటుంబంలో విషాదం అలముకుంది. రాఖీ కట్టడానికి గ్రామానికి వచ్చిన అక్క అపర్ణ 'నేను రాఖీ కట్టకనే వెళ్లిపోయావా.. తమ్ముడూ..' అంటూ రోదించిన తీరు అందరినీ కదలించింది. కనగానపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని, శవాన్ని ధర్మవరం ఆస్పత్రికి తరలించారు.



విద్యార్థి మృతికి కారణమైన మోటారు



సంతోష్ శవంపై పడి రోదిస్తున్న బంధువులు

జొన్న చొప్ప.. వేరుశనగ పొట్టు.. వరిగడ్డి..
ఒకప్పుడు పూటకో తిండి తింటూ..
పుష్టిగా ఉండేవి..
కనుల పండుగ తెచ్చేవి.. పశువులు..

రానురాను జొన్న చొప్ప దూరమైంది..
ఆ తర్వాత వేరుశనగ పొట్టు కరువైంది..
ఆపై వరి గడ్డి దొరకడం కష్టమైంది..
పొలం గట్లపై పచ్చిగడ్డి
కనిపించకుండా పోయింది..

ఇక.. ఏం తిని బతకాలి?
ఎలా ప్రాణం నిలుపుకోవాలి?
అప్పుల పాలైన రైతు
మాత్రం ఏం పెట్టగలడు?
ఎలా వాటి ఆకలి తీర్చగలడు?

చేసేదిలేక..
వాటి ఆకలిని చూడలేక..
మూగ రోదనను వినలేక..
కొడవలి పట్టి.. కొండకెక్కుతున్నాడు..

కంటికి కనిపించిన వేప, రావి, మర్రి
ఆకులన్నీ కోసుకొస్తున్నాడు..
వాటినే గాటిలో వేస్తున్నాడు..
గ్రాసంగా పెడుతున్నాడు..

ఆకలిని తట్టుకోలేక..
ఆకులను తింటున్న
పశువులను చూసి.. తల్లడిల్లిపోతున్నాడు..
గుండె పగిలి.. కన్నీళ్లు పెట్టుకుంటున్నాడు..

అలవాటులేని తిండి తిని..
చేతనైతే అరిగించుకుంటున్నాయి..
లేకుంటే చచ్చిపోతున్నాయి..
అంతరించిపోతున్నాయి..

అన్నదాతకు అంతులేని శోకాన్ని మిగిల్చి..
ఆత్మీయతకు సెలవు చెప్పి..
చిరకాల నేస్తాన్ని ఒంటరిని చేసి..
దిక్కులేని వాడిని చేసి..

పశువులకు ప్రాణాపాయం వచ్చిపడింది. వాటి మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. తిందామంటే గడ్డి లేదు. తాగుదామంటే నీరు లేదు. పశువులు ఎలా బతుకుతాయి? ఇప్పటికైనా తేరుకోకపోతే.. ఆవులు, ఎద్దులు, గేదెలు ఒకప్పట్లో ఉండేవని మన పిల్లలు చెప్పుకోవాల్సి వస్తుంది.





ఆకలితో సొమ్మసిల్లి పడిపోయిన లేగదూడలు

ప్రాణాపాయంలో పశు సంపద!

తాగడానికి నీరు కరువు..
తీవ్రరూపం దాల్చిన గ్రాసం కొరత..
ఆకులతో మూగజీవాల కడుపు నింపుతున్న అన్నదాతలు..
పెనుకొండ డివిజన్‌లో తీవ్రమైన సమస్య..
1.41 లక్షల పశువులకు 1000 టన్నుల గడ్డి అవసరం..
గ్రాసం సమకూర్చలేక కబేళాలకు తరలిస్తున్న వైనం..

మడకశిర/రొళ్ల

వేసవైనా.. వర్షాకాలమైన మూగజీవాలకు గ్రాసం కొరత మాత్రం తప్పడం లేదు. కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలో రైతులు వ్యవసాయం తరువాత పాడి పరిశ్రమపై ఎక్కువగా ఆధారపడి జీవిస్తున్నారు. మేకలు, గొర్రెలను పోషించుకుంటూ జీవించేవారు కూడా అధికంగా ఉన్నారు. పెనుకొండ డివిజన్ పరిధిలోని 11 మండలాల్లో గ్రాసం కొరత తీవ్రంగా ఉంది. 1.41 లక్షల పశువులు, 5.13 లక్షల మేకలు, గొర్రెలున్నాయి. పశువులకు సంబంధించి 11 మండలాల్లో 1000 టన్నుల గ్రాసం కొరత ఉంది. పచ్చని పంట పొలాలతో కళకళలాడాల్సిన భూములు వర్షాభావం కారణంగా బండ బారిపోయాయి. ఇక బీడుభూములు, పచ్చిక బయళ్లలో గరిక కూడా మొలవలేదు. దీంతో ఎన్నడూలేని విధంగా పశుపోషణ భారంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కంటే ప్రస్తుతం గ్రాసం కొరత అధికంగా ఉంది. వేలాది రూపాయలు పెట్టి కొనుగోలు చేద్దామన్నా గ్రాసం దొరకడం లేదు. దీంతో రావి, మల్బరీ, వేప, మర్రి ఆకులతో కడుపు నింపాల్సిన దుస్థితి నెలకొందని పలువురు రైతులు కంట తడి పెడుతున్నారు. లోడు గడ్డి రూ.15వేల నుంచి 20వేలు పెట్టినా దొరకడం కష్టసాధ్యమవుతోంది. పాడిపశువులను పస్తులుంచలేక గుడిబండ పశువుల సంతలో తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కోవాలని రైతులు కోరుతున్నారు. గ్రామగ్రామానా పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసి, ఉచితంగా గ్రాసం సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



పశువుల మేత నిమిత్తం రావి ఆకులు తీసుకెళ్తున్న రైతు నరసింహప్ప

రెండు వేలకు వేపాకు కొన్నా

నాకు 15 మేకలున్నాయి. తీవ్ర వర్షాభావం కారణంగా మేత కరువైంది. రెండు వేలకు వేపాకు కొని, మేకల కడుపు నింపుతున్నా. ఇలాంటి దుర్భర పరిస్థితి ఎన్నడూ చూడలేదు. రోజూ రూ.50 నుంచి వంద రూపాయల వరకు పెట్రోలు ఖర్చు వస్తోంది. పస్తులుంచలేక ఆకులు కోసుకొచ్చి మేతగా వేస్తున్నాం.

- హనుమంతప్ప, రైతు, కొడగార్ల గుట్ట

ఖరీఫ్‌లో ఇలా ఎన్నడూ చూడలేదు

ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు కావస్తోంది. ఈ పాటికి రెండుమూడు పదునుల వర్షం కురిసి, పచ్చని పచ్చిక బయళ్లతో కళకళలాడాల్సి ఉండేది. నేటికీ చినుకు జాడలేక గడ్డి మొలవలేదు. రోడ్డు పక్కన మట్టిలో పూడుకుపోయిన గడ్డి పోసలను పారతో చెక్కి, పశువులకు మేతగా వేస్తున్నా. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

- హనుమంతరాయప్ప, రైతు, రొళ్ల

పశువులను అమ్ముకోవాల్సి వచ్చింది

వర్షాలు కురవకపోవడం, పచ్చిక కూడా మొలవకపోవడంతో పాడి పశువులకు గ్రా సం సమకూర్చలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఎకరాలో సాగు చేసిన మొక్కజొన్నను రూ.20వేలకు కొనుగోలు చేయాల్సి వచ్చింది. అది కూడా రెండు నెలలకు మించి చాలదు. ప్రస్తుతం గడ్డిలేకపోవడంతో పశువులను పస్తులుంచలేక సంతలో అమ్ముకోవాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు గ్రాసం సమకూర్చాలి.

- మంజునాథ్, రైతు



మేత కోసం మర్రి ఆకులు

మేకలు, గొర్రెల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. వర్షాభావ పరిస్థితుల కారణంగా చెరువులు, కుంటల్లో చుక్కనీరు లేదు. భూగర్భజలాలు అడుగంటిపోవడంతో బోర్లు సైతం ఎండిపోతున్నాయి. దీంతో నీరు, గ్రాసం కొరత తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే రైతులు పాడి పశువులను కొండ ప్రాంతాలకు తీసుకెళ్లి, వాటి ఆకలి తీర్చే ప్రయత్నం చేస్తున్నారు. మేకలు, గొర్రెలకు మేత కొనుగోలు చేసిన చరిత్రే లేదనీ, కానీ, ఈ సారి వేప ఆకు కొని, వాటి కడుపు నింపాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్త చేశారు.

మాగుడు గడ్డి పంపిణీ చేస్తాం

పెనుకొండ డివిజన్ పరిధిలో 11 మండలాల్లో గ్రాసం కొరత ఉంది. దాదాపు 1000 టన్నుల గడ్డి అవసరం. ప్రస్తుతం మాగుడుగడ్డితో పాటు దాణామృతం పంపిణీ చేస్తాం. రైతులు వెటర్నరీ డాక్టరును సంప్రదించి, రిడ్స్ అనే యాప్‌లో పేరు నమోదు చేసుకోవాలి. తరువాత మీ సేవ ద్వారా డబ్బు చెల్లిస్తే వెంటనే మాగుడు గడ్డి సరఫరా చేస్తాం.

- పెంచలయ్య, వెటర్నరీ డీడీ



రోడ్డు పక్కన మట్టిలో గరికను చెక్కుతున్న రైతు హనుమంతరాయప్ప..


రావి ఆకులతో ఆవుల పొట్ట నింపుతున్నా

ఖరీఫ్ ప్రారంభం నుంచి వర్షాలు లేక గరిక చిగురించలేదు. దీంతో పశువులకు మేత కరువైంది. పాడి ఆవులను పస్తులుంచలేక రావి ఆకులు వేసి, కడుపు నింపుతున్నా. దీంతో పాల దిగుబడి కూడా తగ్గింది. రూ.5 వేలకు రావి చెట్టు కొని, రోజూ రావి ఆకులు పెడుతనాఅ్న. ప్రభుత్వం వెంటనే పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేసి, గడ్డిని పంపిణీ చేయాలి.

- నరసింహప్ప, రైతు, రొళ్లకొండ



మేకల మేత కోసం వేపాకు తీసుకెళ్తున్న హనుమంతప్ప



గుడిబండ సంతకు అమ్మకానికి వచ్చిన పాడిగేదెలు, ఆవులు

సమస్యల జంక్షన్!



ధర్మవరం రైల్వేస్టేషన్

అది రైల్వే జంక్షన్. అక్కడ అన్ని సౌకర్యాలూ ఉంటాయనుకుంటే తప్పులో కాలేసినట్లే. కనీసం కాలకృత్యాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్లు కూడా లేవు. ఆ దయనీయమైన జంక్షనే ధర్మవరం...

ధర్మవరం జంక్షన్‌లో సౌకర్యాల కరువు..

మరుగుదొడ్లు కూడా లేని దుస్థితి..

కాలకృత్యాలు తీర్చుకోవాలంటే కిలోమీటరు దూరం వెళ్లాల్సిందే..

పట్టించుకోని రైల్వే శాఖ..

రైలు ప్రయాణం కోసం సాధారణంగా అరగంటో, గంటో ముందుగా స్టేషన్ చేరుకుంటారు. ధర్మవరంలో ఆ సమయంలో ప్రయాణికులు పడే ఇబ్బందులు అన్నీయిన్నీ కావు. ఒకవైపు అధిక ధరలు, మరోవైపు కనీస సౌకర్యాలు లేక నానా కష్టాలు పడుతుంటారు. ఇందులో సాధారణ ప్రయాణికుల పరిస్థితి మరింత అధ్వానంగా ఉంటుంది. మహిళలైతే మరీ దారుణం. పేరుకే ధర్మవరం రైల్వే జంక్షన్. ఇక్కడ సమస్యలు తిష్ట వేశాయి. మరుగుదొడ్లు, తాగునీరు, తినుబండారాలపై అధిక ధరలు.. తీవ్ర ఇక్కట్లు తెచ్చి పెడుతున్నాయి. నాలుగేళ్ల క్రితం ధర్మవరం మోడల్ స్టేషన్‌గా రైల్వే శాఖ ఏర్పాటు చేసింది. దీంతో పాత బుకింగ్ సెంటర్‌ను మార్చి మరోచోట ఏర్పాటు చేశారు. నూతన బుకింగ్ కౌంటర్ వద్ద మరుగుదొడ్లను ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రిజర్వేషన్ టికెట్ కౌంటర్ వద్ద వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేశారు. అందులోకి సాధారణ ప్రయాణికులను అనుమతించరు. రైల్వే స్టేషన్‌లో కాలకృత్యాలు తీర్చుకోవాలంటే ఎక్కడికెళ్లాలో దిక్కుతోచని పరిస్థితి. కొత్త రైల్వే కార్యాలయం నుంచి పాత కౌంటర్ వద్ద ఉన్న మరుగుదొడ్డి వద్దకెళ్లాలంటే కనీసం అరగంట పడుతుంది. ఆ అరగంట కాలినడకన వెళ్లి కాలకృత్యాలు తీర్చుకుని వచ్చేలోపు ట్రైన్ వెళ్లిపోతుందన్న భయం. మరుగుదొడ్డి అక్కడ ఉందనే విషయం చాలామంది ప్రయాణికులకు తెలియనే తెలియదు.



ధర్మవరం.. ✍



తాగునీరు మరింత అధ్వానం

రైల్వేస్టేషన్‌లో గతంలో కొళాయిల్లో వచ్చే నీటినే ప్రయాణికులు తాగేవారు. తర్వాత కొళాయిల నీరు పాచిపట్టడం, ఉప్పుగా మారడంతో గతిలేని పరిస్థితిలో ప్రయాణికులు డబ్బు వెచ్చించి, నీరు కొనుగోలు చేయాల్సి వస్తోంది. జంక్షన్‌లో బయటి ధర కంటే రెండింతలు ఎక్కువ అమ్ముతున్నా.. ప్రశ్నించేవారు కరువయ్యారు. ఈ లెక్కన స్టేషన్‌లో రోజూ దాదాపు 50 వేలు నీటి ద్వారానే సంపాదిస్తున్నారని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.



స్టేషన్‌లో మహిళా ప్రయాణికులు



స్టేషన్‌కు అరకిలోమీటరు దూరంలో ఉన్న మరుగుదొడ్డి

● మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

ధర్మవరం రైల్వేస్టేషన్‌ను మోడల్‌స్టేషన్‌గా ఏర్పాటు చేసినా వసతులు కల్పించకపోవడం విచారకరమని ప్రయాణికులు నరసింహులు, భాస్కర్, మోహన్ వాపోతున్నారు. రైళ్ల రాకపోకల వేళలు చూపే బోర్డు కూడా సరిగా లేదంటున్నారు. పాత బుకింగ్ సెంటర్ వద్ద ఉన్న సులభ్‌కాంప్లెక్స్‌ను తొలగించి, నూతన కార్యాలయం వద్ద ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఒంటె వాహనంపై ఊరేగిన నెట్టికంటి

గుంతకల్లు రూరల్: శ్రావణ మంగళవారం సందర్భంగా ప్రసిద్ధ కసాపురం క్షేత్రంలో శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఒంటెవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో వేకువ జామునే స్వామి వారి మూలవిరాట్టుకు ప్రత్యేక పూజలు గావించారు. గంగాభిషేకం, పంచామృతాభిషేకాలు, విశేష పుష్పాలతో అలంకరణ చేశారు. స్వామి వారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన ఒంటె వాహనంపై శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను కొలువు దీర్చి, ఆలయ ప్రాకారోత్సవం గావించారు. స్వామి వారి పల్లకి మోయడానికి భక్తులు ఉత్సాహం చూపారు. కార్యక్రమంలో ఆయ ఈఓ ముత్యాలరావు, ఏఈఓ మధు, సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు, అర్చకులు చక్రవర్తి, అనంత పద్మనాభ శర్మ, రాఘవాచార్యులు, ట్రస్టుబోర్డు చైర్‌పర్సన్ సుగుణమ్మ, సభ్యులు తలారి రామలింగ, మహేశ్వర్, జగదీశ్ ప్రసాద్, చెల్లూరి నరసింహులు, నారాయణస్వామి పాల్గొన్నారు.

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

ఖాళీ అవుతున్న కళాశాలపై

కదలిక

● అతిథి అధ్యాపకులను తీసుకోవాలని ఆర్జేడీకి మంత్రి కాలవ ఆదేశాలు..

రాయదుర్గం: రోజురోజుకీ విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ.. బొమ్మనహాళ్‌లోని విన్సెంట్ ఫెర్రర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఖాళీ అవుతుండటంపై 'ఇలాంటి కళాశాలను మూసేస్తే పోలా' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' మంగళవారం ప్రచురించిన కథనం పాలకుల్లో చలనం తెచ్చింది. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు.. ఆర్జేడీని ఆదేశించారు. ఈ మేరకు ఆయనకు ఫోన్ చేసి, జూనియర్ కళాశాలపై చర్చించారు. కళాశాలలో అవసరం మేరకు అతిథి అధ్యాపకులను నియమించుకోవాలన్నారు. దీనిపై విద్యాశాఖ మంత్రితో చర్చించి, ఆదేశాలు జారీ చేసేలా ప్రయత్నిస్తానన్నారు. ప్రభుత్వం నుంచి అతిథి అధ్యాపకుల నియామకం ఆలస్యమైతే అప్పటి వరకు నియమించుకున్న వారి వేతనాలను తానే చెల్లిస్తానన్నారు. రాయదుర్గం పట్టణంలో మంజూరైన బాలికల జూనియర్ కళాశాలలో కూడా అతిథి అధ్యాపకులను నియమించుకుని, బోధన సాగించాలన్నారు. అక్కడ కూడా అవసరమైతే వేతనాలను వ్యక్తిగతంగా చెల్లిస్తానన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఆయా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో మాట్లాడి, వెంటనే నియామకాలు చేపట్టాలని ఆదేశించారు.

నేమకల్లు కిటకిట

శ్రావణ మాస మంగళవారం సందర్భంగా నేమకల్లులో భక్తులు కిటకిటలాడారు. ప్రముఖ దేవర నేమకల్లు ఆంజనేయస్వామికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్‌స్వామి, సంతోష్‌కుమార్‌స్వామి, మురళి ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం పవిత్ర గంగాజల, పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చన, కుంకుమార్చన, ప్రత్యేకాలంకరణ, ఆకు పూజలు గావించారు. స్వామివారిని రాగి కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేకంగా గులాబి, రోజా, తులసి, మందార, నిమ్మ, ఫలపుష్పాలతో ప్రత్యేక హారాలు సమర్పించారు. జిల్లా పరిధిలోని వివిధ డిపోల నుంచి ప్రత్యేక హనుమాన్ దర్శన్ బస్సులు, ప్రైవేటు వాహనాలు, ద్విచక్రవాహనాల్లో వచ్చిన భక్తులతో నేమకల్లు ఆలయం కిటకిటలాడింది. మధ్యాహ్నం వరకు స్వామివారికి ప్రత్యేక పూజలు, మహామంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. రామాంజనేయ స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ యాజమాన్యం చిరుకూరి సుధాకర్ దంపతులు భక్తులకు అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. సాయంకాలం ఆలయ ఆవరణలో హనుమాన్ భక్తులు, ఆంజనేయ భక్త మండలి సభ్యులు దీపారాధన, ప్రత్యేక భజనలు చేశారు.

● బొమ్మనహాళ్



రాగి కవచ అలంకారంలో ఆంజనేయుడు

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాకియవెల్లి
సి) ఇండియన్ షేక్స్‌పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్‌పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.


Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ---------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పంధొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : ----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ---------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ---------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పంధొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఓఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఓఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చురీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం ఐదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే

7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్

15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు

17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు

19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్

20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు

21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862

22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862

23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919

25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం

27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908

29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909

30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25

31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866

33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16

34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922

35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హానీ కమిటీ
3) మాడిమాన్ కమిటీ 4) ఏదీకాదు

36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6

42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937

43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు

44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు

45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29

47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు

48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923

49. కేంద్రంలో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947

50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్**ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

నేడు వైద్యుల మెరిట్ జాబితా విడుదల

అనంతపురం వైద్యం: జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలోని ప్రభుత్వాస్పత్రుల (మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కేర్ సెంటర్) లో ఖాళీగా ఉన్న 20 వైద్యుల పోస్టులకు సంబంధించి మెరిట్ జాబితాను బుధవారం విడుదల చేస్తున్నట్లు డీఎం హెచ్‌ఓ వెంకటరమణ పేర్కొన్నారు. జిల్లాలో 37 పోస్టులు ఖాళీగా ఉండగా.. కొన్ని రోజుల క్రితం మెరిట్ ప్రకారం 37 మందిని ఎంపిక చేశామన్నారు. అయితే వారిలో 17 మంది మాత్రమే చేరడంతో మిగిలిన 20 పోస్టుల కోసం అదే నోటి ఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న తరువాతి స్థానాల్లోని 20 మంది అభ్యర్థులను మెరిట్ ప్రాతిపదికన రెండవ విడతలో ఎంపిక చేశామన్నారు. ఈ 20 మంది అభ్యర్థులకు సంబం ధించిన వివరాలు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అనంతపురము. జీఓవీ.ఇన్‌లో ఉంచామని, ఈ విషయం గమనించి అర్హత పొందిన వారందరూ ఈనెల 17వ తేదీన జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ఆయన తెలియజేశారు. ఇతర సమా

17న కౌన్సెలింగ్
ఆన్‌లైన్‌లో అభ్యర్థుల వివరాలు

చారం కోసం జిల్లా కేంద్రంలోని వైద్యఆరోగ్యశాఖ కార్యాల యంలో సంప్రదించాలని ఆయన సూచించారు.
నేడు ఇద్దరు స్టాఫ్‌నర్సులకు నియామక పత్రాల అందజేత
జిల్లావైద్యఆరోగ్యశాఖ పరిధిలోని డీఈఐసీ కేంద్రంలో పలు పోస్టుల భర్తీకి సం బంధించి గత ఏడాది నోటిఫికేషన్ విడుదల చేసి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. వాటిలో ఇటీవల కొన్ని పోస్టులను భర్తీ చేయగా.. ఇందులో స్టాఫ్‌నర్సులు పోస్టులు-2 ఉండడంతో సుమారు 90 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో మెరిట్ ప్రాతిపదికన ఇద్దరిని ఎంపిక చేసినట్లు డీఎంహెచ్‌ఓ వెంకటరమణ తెలియజేశారు. వారిద్దరికీ మంగళవారం నియామక పత్రాలందజే యనున్నట్లు ఆయన తెలియజేశారు.

30,92,123 మందికి పిల్లలకు వ్యాక్సిన్ : డీఎంహెచ్‌ఓ

ఆగస్టు 1 నుంచి ఇప్పటి వరకు జిల్లాలో 30,92, 123 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు డీఎంహెచ్‌ఓ వెంకట రమణ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా 746 ప్రభుత్వ పాఠశాలలు, 187 అంగన్‌వా డీ కేంద్రాల్లో 69,578 మందికి వ్యాక్సిన్ వేసినట్లు తెలిపారు. అలాగే ఈనెల 1 నుంచి 8వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 3,021 ప్రభుత్వ పాఠశాలలు, 484 అంగన్‌వాడీ కేంద్రాల్లో కలిపి 30,92,123 మందికి వ్యాక్సిన్ వేసినట్లు తెలియజే శారు. ఈ కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి అర్హు లైన పిల్లలందరికీ వ్యాక్సిన్ వేసేలా చర్యలు చేపడతామ న్నారు.

10 రోజులు..
28,710 మరుగుదొడ్లు
డ్వామాకు లక్ష్యం విధించిన కలెక్టర్
పూర్తి చేసేందుకు ఉపాధి సిబ్బంది సమాయత్తం

అనంతపురం అర్బన్: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణా లపై జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ దృష్టి సారించారు. ఇటీవల ఉపాధి ద్వారా 15 వేల మరుగుదొడ్లను లక్ష్యంగా పెట్టుకుని డ్వామా శాఖ పూర్తి చేయించింది. ఈ నేపథ్యంలో స్వచ్ఛభా రత్ మిషన్ కింద మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ బాధ్యతలను డ్వామాకు మంగళవారం కలెక్టర్ అప్పగించారు. 10 రోజుల్లో 28,710 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయించాలని ఆదేశించారు. దీంతో డ్వామా శాఖ మరుగుదొడ్ల నిర్మాణాలపై దృష్టి సారించింది. మంగ ళవారమే డ్వామా పీడీ నాగభూషణం ఉపాధి ఏపీడీలు, ఏపీఓలు, ఇతర సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఆదే శాలు జారీ చేశారు. ఆయన కూడా కూడేరు మండలం కల గళ్ల గ్రా మానికి వెళ్లి మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామసభ నిర్వహించి కూలీలు, లబ్ధిదారులతో చర్చించారు. ఒక్కొక్క ఏపీఓకు రెండుమూడు పంచాయతీలను అప్పగించి అక్కడ మరుగుదొడ్ల నిర్మాణాలు పర్యవేక్షించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పీడీ తెలిపారు. కలెక్టర్ ఆదేశాలను చాలెంజ్‌గా తీసుకుని లక్ష్యం సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఇందుకు లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరిం చాలని పీడీ కోరారు.

కోర్టుకెళ్లేందుకైనా సిద్ధం
ఈఈ నారాయణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురం కార్పొరేషన్: తనకు అన్యాయం జరిగితే..తాను కోర్టుకు వెళ్లేందుకైనా సిద్ధమేనని ఈఈ నారా యణ పేర్కొన్నారు. 'ఈఈ సరెండర్...?' శీర్షికన ఆంధ్రజ్యోతిలో మంగళవారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై ఆయన స్పందించారు. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీకి ఫిర్యాదు చేయడం ఏమిటంటూ ఆయన పెదవి విరిచారు. కమిషనర్ తనకు మెమో ఇవ్వడం కానీ, వివరణ అడగడం కానీ చేయలేదన్నారు. స్టాండిం గ్ కమిటీ సమావేశంలో సభ్యులు ప్రశ్నించినప్పుడు తన వద్ద ఆ సమాచారం లేద న్నారు. అయితే ఆ సాకుతో తనను సరెండర్ చేసేలా ఈఎ న్‌సీకి కమిషనర్ లేఖ రాయడం తనకు బాధ కలిగిస్తోంద న్నారు. ఒక అణగారిన వర్గం ఉద్యోగినన్న ఉద్దేశంతోనా లేక మరి ఏ ఉద్దేశంతో ఆయన ఈఎన్‌సీకి లేఖ రాశారో తనకు తెలియదన్నారు. ఏది ఏమైనా తనకు ఇంకా సుమారు ఏడాది సర్వీసు ఉందన్నారు. అలాగే తన భార్య స్థానికంగా ఉద్యోగం చేస్తోందన్నారు. తనపట్ల ఆయన ఇలాగే వ్యవహ రిస్తే...స్పాజ్ కేసు కింద తాను కోర్టుకు వెళ్లడానికైనా సిద్ధమే నని స్పష్టం చేశారు. అంతేకాకుండా స్టేట్ ఎస్సీ, ఎస్టీ కమి షన్‌కు తాను ఫిర్యాదు చేస్తానని ఆయన పేర్కొన్నారు.

మాతృప్రేమ మహత్తరమైనది

పుట్టపర్తి: ప్రపంచంలో అన్నింటికంటే మాతృప్రేమ చాలా గొప్పదని నాటిక ద్వారా సత్యసాయి యూత్ తెలి యజేసింది. మంగళవారం సాయంత్రం సాయికుల్వంత్ మందిరంలో హర్యానా, చండీఘడ్ యూత్ బృందాలు..సత్య సాయిని కరుణ గల తల్లితో పోల్చుతూ నాటిక ప్రదర్శించాయి. తల్లిదండ్రుల ప్రేమ అనన్యమైనదని, ప్రేమ, విశ్వాసం, కరుణ గల హృదయంతో సాటి వ్యక్తులను సేవిం చాలని నాటిక ద్వారా తెలిపారు. నిస్వార్థ సేవ, ప్రేమకు సత్యసాయి మాతృమూర్తితో సమానమని తెలిపారు. అనం తరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.



నాటికలోని దృశ్యం



ఆలయం చుట్టూ శ్రీవారి కవచాలతో ప్రదక్షిణలు చేస్తున్న కర్ణాటక భక్తులు

శ్రీవారి కవచాలకు బంగారు పూత

కదిరిటౌన్: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం శ్రీవారి కవచాలకు కర్ణాటక రాష్ట్రం బెంగళూ రుకు చెందిన చంద్రశేఖర్ అనే భక్తుడు బంగా రు పూత వేయించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శ్రీవారి కవచాలు, శంకుచక్రాలు, కిరీటం, నాగపడ గలు చేతబట్టుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా వారికి ఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వ హించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి వారికి దుశ్శాలువాలు కప్పి, పూలమా లలతో ఘనంగా సన్మానించి, శ్రీవారి చిత్రపటాన్ని అందజే శారు.



శ్రీదేవిభూదేవి సమేతంగా శ్రీవారు

శ్రీవారికి ప్రత్యేక పూజలు

కదిరిటౌన్: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం చంద్రగ్రహణాన్ని పురస్క రిం చుకుని ఆలయ తలుపులు మూసివేశారు. మంగళవారం ఉదయం 8 గంటలకు శాస్త్రోక్తంగా ఆలయం శుద్ధిచేసి, సంప్రోక్షణ గావించి శ్రీవారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో అ లంకరణ గావించి పూజలు నిర్వహించారు. ఉదయం 10.30 గంటల నుంచి శ్రీవారి దర్శనానికి భక్తు లను అనుమతించారు. యధావిధిగా స్వామివారికి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పచ్చిపులు సు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, నాగరాజు, రఘునాథరెడ్డి, హనుమంతు, కదిరి నాగరాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతను ఎప్పటికీ మొదటిస్థానంలోనే నిలపండి
జేటీసీ రమాశ్రీ

అనంతపురం టౌన్: ఆన్‌లైన్ సేవల్లో జిల్లా రవాణా శాఖను ఎప్పటికీ రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిపే దిశగా సిబ్బంది పనిచేయాలని జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమాశ్రీ అనంత రవాణాశాఖ సిబ్బందికి సూచించారు. మంగళవారం జిల్లా రవాణా కార్యా లయాన్ని ఆమె సందర్శించారు. అనంతరం అధికారు లతో నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ... జిల్లా రవాణాశాఖ అధికారుల సమష్టి కృషితో రాష్ట్రంలో మొదటిస్థానానికి తీసుకురావడం అభినంద నీయమని, భవిష్యత్తులోనూ ఇదే స్థానాన్ని కొనసా గించేందుకు కృషిచేయాలని ఆకాంక్షించారు. అలాగే టార్గెట్ల సాధనలోనూ ఎప్పటికప్పుడు ముందుండాల న్నారు. కార్యాలయానికి వచ్చే వాహనదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచిం చారు. కార్యక్రమంలో ఎంవీఐలు మధుసూదన్, రమేష్, ఏఎంవీఐలు, ఏఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ అనంతపురం వీసీ నియామకానికి సెర్చ్ కమిటీ

అమరావతి, ఆగస్టు 8 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీ యూ అనంతపురం వైస్ చాన్సెలర్ నియామకానికి సెర్చ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఈ వర్సి టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ నామినీగా ఆర్‌జియుకెటి వైస్‌చాన్సెలర్ ప్రొఫెసర్ వి.రామచంద్రరాజు, యూ జీసీ నామినీగా డాక్టర్ షాహిద్ జమీల్ (ది వె ల్‌కమ్ ట్రస్ట్/డీబీటీ ఇండియా అలయెన్స్ - న్యూ ఢిల్లీ), రాష్ట్ర ప్రభుత్వ నామినీగా ఉన్నత విద్యాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆదిత్యనాథ్‌దాస్ ఇందులో ఉ న్నారు. ఈ కమిటీ వీసీ నియామకానికి గాను ము గ్గురు మెంబర్ల ప్యానెల్‌ను ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

11 తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి ఆమోదం

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలోని 11 తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి రెవెన్యూ ఉన్నతాధికారులు ఆమోదం తెలిపారు. ఈ మేరకు సీసీఎల్‌ఏ అనిల్ చంద్రపునేత మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలోని అనంతపురం, ఆత్మకూరు, బెళుగుప్ప, బుక్క పట్నం, నీకేపల్లి, ధర్మవరం, గుత్తి, హిందూపురం, కదిరి, కూడేరు, పామిడి కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాల యాల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేస్తూ జిల్లాయంత్రాంగానికి ఉత్తర్వులు అందాయి. ఈ మేరకు కొత్త తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి జిల్లాయం త్రాంగం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

జగన్‌లాంటి నాయకులు రాజకీయాల్లో ఉంటే..
అశాంతి, అరాచకమే
మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ఆంధ్రజ్యోతి, అనంతపురం: వైసీపీ అధినేత జగన్‌లాంటి నాయకులు రాజకీయాల్లో ఉంటే రాష్ట్రంలో అశాంతి, అరాచ కాలే రాజ్యమేలుతాయని మాజీ మంత్రి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లెరఘునాథరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడుపై వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మంగళ వారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మండిపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని బడు గు, బలహీనవర్గా లకు చెందిన సొమ్ము కాజేసిన చరిత్ర జగన్‌దన్నారు. జగన్ చర్యలు భరించలేక తన పదవికే ముప్పు వస్తుందేమోనన్న భయంతో ఆనాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జగన్‌ను బెంగుళూ రులో ఉంచారన్నారు. జగన్ అవినీతి, ధన దాహానికి ఎంతోమంది బలైపోయారన్నారు. ఉన్నత స్థానాల్లో ఉండా ల్సిన ఐఏఎస్ అధికారులు, పారిశ్రామిక వేత్తలు ఎందరో జైళ్లకు వెళ్లి కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి కల్పించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అలాంటి వ్యక్తి ప్రజల కోసం పని చేసే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును తూలనాడడం సమంజసం కాదన్నారు. పేద ప్రజల సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం గా పనిచేస్తున్నందుకు తమ నాయకుడు చంద్రబాబునాయుడును కాల్చమంటారా అని ప్రశ్నించారు. నంద్యాలలో ముమ్మాటికీ తమ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సినిమా గ్రేడ్

ఉరవకొండ

మల్లేశ్వరి	: నక్షత్రం
వెంకటేశ్వర	: దువ్వాడ జగన్నాథమ్
బాలాజీ	: గౌతమ్‌నందా

కేజీబీవీని తనిఖీ చేసిన ఏడీసీడీఓ

కూడేరు: స్థానిక కస్తూరిభాగాంధీ విద్యాలయాన్ని అసిస్టెంట్ డీసీడీఓ కమలాక్షి మంగళవారం తనిఖీ చేశారు. ఆమె విద్యార్థులతో చదువుల గురించి అడిగితెలుసుకున్నారు. వంట గదులు, మరుగుదొడ్లు పరిశీలించారు. నీటి సమస్య గూర్చి ఆరాతీశారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధిదించాలని సిబ్బందికి సూచించారు. వివిధ అంశాల గురించి ఎస్ఓ ఉమాదేవితో వివరాలు అడిగి తెలుసుకున్నారు.

సంక్షేమ హాస్టళ్లలో చేరండి

కూడేరు: సంక్షేమ హాస్టళ్లలో చేరు విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కూడేరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయుడు శ్రీనివాసులు సూచించారు. మంగళవారం కూడేరు జడ్పీ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థినులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. హాస్టళ్లలో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగ్గా ఉన్నాయని, పుస్తకాలు, కాస్మోటిక్స్ తదితర వాటిని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తోందని అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

బెళుగుప్ప : మండలంలోని పెన్నానది, హగరీ నదీ పరివాహక ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవంటూ ఎస్ఐ నాగస్వామి హెచ్చరించారు. రెండు రోజుల నుంచి తమ సిబ్బందితో కలిసి మండలంలోని కాలువపల్లి, గుండ్లపల్లి నదీ పరివాహక ప్రాంతాల్లో దాడులు నిర్వహించామని, సోమవారం రెండు, మంగళవారం ఆరు ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

రూ. 90 లక్షలతో నూతన తహసీల్దార్ కార్యాలయం

కూడేరు: కూడేరు తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి రూ. 90 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. 1992లో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయ భవనం దెబ్బతినింది. వర్షం వచ్చిందంటే కార్యాలయం మొత్తం తడిసి ముద్దవుతోంది. పైకప్పు కూడా పెచ్చులూడి పడుతోంది. ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. దీంతో ప్రభుత్వం నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధులను విడుదల చేస్తూ జీఓ జారీచేసినట్లు డిప్యూటీ తహసీల్దార్ భషీర్ అహ్మద్ తెలిపారు.

కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు

ఉరవకొండ: కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఆ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో వర్కర్లు, హెల్పర్లు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నారన్నారు. వర్కర్లకు రూ. 10 వేలు, హెల్పర్లకు రూ. 6 వేలకు పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలన్నారు. అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వన్నూర్‌సాబ్, మండల రైతు సంఘం అధ్యక్షుడు మల్లికార్జున, ఏఐవైఎఫ్ నాయకులు మారుతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలి

ఉరవకొండ : ఉడకని అన్నం, నీళ్ల సాంబారు వడ్డిస్తూ విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని వైఎస్ఆర్ఎస్‌యూ నాయకులు ఆరోపించారు. ఉరవకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించడం లేదన్నారు. పురుగుల అన్నాన్ని పెడితే విద్యార్థులు ఎలా తింటారని ప్రశ్నించారు. ఈ విషయంపై వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రవంలో వైఎస్ఆర్ఎస్‌యూ నాయకులు జిలాన్, నవీన్,కృష్ణ, ప్రవీన్, రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

పయ్యావుల ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ

ఉరవకొండ: మండల పరిధిలోని మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో ఉచితంగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు గోవిందు మాట్లాడుతూ.. గ్రామంలోని 400 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. పదవ తరగతి చదివే విద్యార్థులకు పయ్యావుల సోదరుల ఆధ్వర్యంలో రెండేళ్ల నుంచి స్నాక్స్ అందజేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శేషగిరిరావు, టీడీపీ నాయకుడు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ఉరవకొండ: ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని గుంతకల్లు డీఎస్పీ శ్రీధర్‌రావు పేర్కొన్నారు. స్థానిక మహాత్మ డిగ్రీ కళాశాలలో మంగళవారం ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలల్లో యాటి ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కమిటీల ఆధ్వర్యంలో ర్యాగింగ్ పట్ల చైతన్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎఐ నాగేశ్‌బాబు, మహాత్మ కళాశాల ప్రిన్సిపాల్స్ జయప్రకాశ్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోండి : డ్వామా పీడీ


కూడేరులో మాట్లాడుతున్న డ్వామా పీడీ

కూడేరు : పంచాయతీలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, కళ్యగళ్యను స్వచ్ఛ పంచాయతీగా తీర్చిదిద్దడానికి సహకరించాలని డ్వామా పీడీ నాగభూషణం కోరారు. మండలం కళ్యగళ్యలో స్వచ్ఛ భారత్ కింద 177 మరుగుదొడ్లు మంజూరుకావడంతో లబ్ధిదారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 15వేలు అందిస్తామని, ఈనెల 13వ తేదీలోపు మరుగుదొడ్లు నిర్మాణం పూర్తిఅయితే నిధులు వెంటనే అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అయ్యమ్మ, ఎంపీటీసీ పోతురాయిలక్ష్మి, ఏపీఓ నాగమణి, టెక్నికల్ అసిస్టెంట్ వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయ, వెలుగు సీసీ నాగార్జున, గ్రామ కార్యదర్శి మంజునాథ్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల పరిధిలోని ఇప్పేరు గ్రామంలో తహసీల్దార్ వసంతలత ఆధ్వర్యంలో మరుగుదొడ్ల లబ్ధిదారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్ఐ మురళి, స్థానిక సర్పంచ్ కిష్టప్ప, గ్రామ కార్యదర్శి భారతి, వీఆర్ఏ కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని ఏడు గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం గ్రామసభలు అధికారులు మంగళవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పెంచలపాడు, హావళిగి, కరకముక్కల, ఆర్ కొట్టాల, వీ కొత్తకోట, విడపనకల్లులో మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసుకోవాలని అన్నారు. వీటిపైన సమీక్ష నిర్వహించి 9వ తేదీన మెటీరియల్ పంపిణీచేసి 10వ తేదీ నుంచి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ నెల 20వ తేదీలోపు అన్ని మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. మరుగుదొడ్లు మంజూరు కాని వారు దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు శంకరయ్య, ఎంపీడీఓ షకిలాబేగం, ఏఈలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

పామిడి : మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లను ఈనెల 15లోపు నిర్మించుకోవాలని తహసీల్దార్ బాలాజీరాజు, ఎంపీడీఓ రమేష్‌నాయక్, ఈఓఆర్డీ చంద్రమోహన్ సూచించారు. మండలంలోని నీలూరు, పాళ్యంతండా, దిబ్బసానిపల్లి, ఖాదర్‌పేట గ్రామాల్లో మంగళవారం వ్యక్తిగత మరుగుదొడ్ల లబ్ధిదారులతో వారు చర్చించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీఓ తులసీప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు మునీంద్ర, దేవదాసు, సర్పంచులు రమేష్‌నాయక్, జయమ్మ, ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్

కూడేరు: చిన్నారుల్లో మిజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు టీకాలు వేసే ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారం మండలంలోని ఇప్పేరు, నాగిరెడ్డిపల్లి, అంతరగంగ, అరవకూరు, కమ్మూరు, రామచంద్రాపురం, గొట్టుకూరు గ్రామాల్లో ని చిన్నారులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో డాక్టర్ తిప్పయ్య, సీహెచ్ఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు నాగేంద్ర ప్రసాద్, సరోజమ్మ, శాంతకుమారి, ఏఎన్ఎంలు హనుమక్క, పద్మావతి, రాజేశ్వరి, అనసూయమ్మ, రాజేశ్వరి, సాయికృప, తిరుమలేశ్వరి, చంద్రప్ప, శివప్రసాద్, మురళి తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : జరుట్టరాంపురం, రాంపురం కొట్టాల, వెంకటాంపల్లిపెద్దతాండా, వెంకటాలంపల్లి గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది మంగళవారం ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలోని విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓలు శ్రీరాములు, వెంకటేశులు, ఎంపీఎంఓ మరియాదాసు, ఆరోగ్య కార్యకర్తలు పద్మావతి, గాయత్రి, సుకన్య, గ్రేసి, పద్మలత, లక్ష్మి, జ్యోతి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప : నరసాపురం, గుండ్లపల్లి గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు వైద్యాధికారులు మంగళవారం మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ రెండు గ్రామాల్లో 490మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకటరమణ, శాంతకుమారి, రవిరాజు, నారమ్మ, పద్మావతి, భాగ్యమ్మ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహాల కోసం గ్రామసభ


బెళుగుప్పలో నిర్వహిస్తున్న గ్రామసభ

బెళుగుప్ప : మండలంలోని గంగవరం, శీర్పి, బెళుగుప్ప గ్రామాల్లో పక్కా గృహాల మంజూరుకు లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు తిప్పయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధ, శీర్పిలో తహసీల్దార్ వెంకటాచలపతి, గంగవరంలో హౌసింగ్ ఏఈ హరినాయక్, మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ జయరాములు, గ్రామకార్యదర్శులు తిప్పేస్వామి, వెంకటేశులు, జగదీష్, ఎంపీటీసీ కెంచిరాముడు, నాయకులు శివ, పెద్దన్న పాల్గొన్నారు.

గుత్తిరూరల్‌లో...: మండలంలోని బేతాపల్లి, ఊటకల్లు, వన్నేదొడ్డి గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ జలజాక్షి ఆధ్వర్యంలో పక్కా గృహాల మంజూరు కోసం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన వారిని గుర్తించి పక్కాల గృహాలు మంజూరు చేస్తామన్నారు. అదే విధంగా గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారు మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేశ్, హౌసింగ్ ఏఈ రామాంజినేయులు, టెక్నికల్, ఫీల్డ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ధర్నా

విడపనకల్లు: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దండోరా నాయకులు దుర్గన్న, ఎర్రిస్వామి తహసీల్దారు శంకరయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్, అధ్యక్షుడు శంకరయ్య, నాయకులు అంజినయ్య, తిప్పయ్య, శివశంకర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యాసంస్థల బంద్

వజ్రకరూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సమస్యల పరిష్కారం కోసం గురువారం తలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహా కార్యదర్శి మంగళవారం ఒక ప్రకనటలో పిలుపునిచ్చారు. అన్ని విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు తక్షణమే కల్పించాలని, ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థల అధిక ఫీజును అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల మూసివేతను ఆపాలని, మెస్ చార్జీలను పెంచాలన్న డిమాండ్లతో ఈ బంద్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

గుంతకల్లుటౌన్ : స్థానిక ఎస్‌కేపీ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీ జాన్సన్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల, సంక్షేమ హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మురళికృష్ణ, రాజశేఖర్‌యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సీ రమేష్, డివిజన్ అధ్యక్షుడు పరమేష్, నాయకులు తిక్కస్వామి, కైలాష్ పాల్గొన్నారు.

తల్లిపాలతో ఆరోగ్యం : సీడీపీఓ


కూడేరులో మాట్లాడుతున్న సీడీపీఓ

కూడేరు : తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరమని సీడీపీఓ శ్యామలమ్మ సూచించారు. కూడేరు ప్రాజెక్ట్ కార్యాలయంలో తల్లిపాలు వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అనురాధ, నాగమణి, భారతి, విజయకుమారి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీడీపీఓ మాట్లాడుతూ.... ప్రభుత్వ నిభందనల మేరకు పిల్లలకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని, ఇందులో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పిల్లల బరువులు, ఎత్తుల వేసే పరికరాలను అంగన్‌వాడీ వర్కర్లకు అందజేశారు.

ఉరవకొండ: మండల కేంద్రంలోని తల్లిపాల వారోత్సవాలపై ఐసీడీఎస్ కార్యాలయం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎర్రిస్వామి రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో సీడీపీఓ అరుంధతి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రేపు టీటీసీ పరీక్షలు

533 మంది అభ్యర్థులు..

రెండు కేంద్రాలు

ఏసీ గోవిందు నాయక్

అనంతపురం అర్బన్: టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు(టీటీసీ)పరీక్షలు ఈ నెల 10న నిర్వహించనున్నట్లు పరీక్షల పర్యవేక్షణాధికారి గోవిందు నాయక్ తెలిపా రు. పరీక్షల నిర్వహణపై మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో చీఫ్స్, డీఓలతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 533 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. రాయలసీమలోని నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి అభ్యర్థులు హాజరవుతారన్నారు. వారి కోసం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. వేసవి సెలవుల్లో 41 రోజుల పాటు శిక్షణ పొందిన అభ్యర్థులు మాత్రమే ఈ పరీక్షలు రాయడానికి అర్హులన్నారు. పరీక్షలు ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకూ (మూడు పేపర్లు) జరుగుతాయన్నారు. నిబంధనల మేరకు పరీక్షలు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. హాల్‌టికెట్లు పరీక్ష కేంద్రాల్లోనే పొందవచ్చునన్నారు. పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

ఎంఈఓల

కౌన్సెలింగ్ వాయిదా

అనంతపురం అర్బన్: జిల్లాలో ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల(ఎంఈఓ) పోస్టుల భర్తీ కోసం నిర్వహించతలపెట్టిన కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు డీఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. జిల్లాలో ఖాళీగా ఉన్న నాలుగు మండలాలకు రెగ్యులర్ ఎంఈఓలను నియమించడం కోసం బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించాలని కడప ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు సీనియా రిటీ జాబితాలో ఉన్న హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులను కడపకు రావాల్సిందిగా ఆహ్వానించారు. అయితే రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు జిల్లా విద్యాశాఖకు ఆర్జేడీ సమాచారం పంపారు. ఈ విషయం డీఈఓ లక్ష్మీనారాయణ మంగళవారం అధికారికంగా తెలియజేశారు. తదుపరి తేదీని మళ్లీ తెలియజేస్తారని, ఈ వాయిదాను హెచ్‌ఎంలు గమనించాలని కోరారు.

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: దర్శకుడు
గౌరి	: ఫిదా
గాయత్రి	: దండుపాళ్యం-2
గౌతమి	: వశం
త్రివేణి	: నక్షత్రం
తరంగిణి	: మాయామాల్
తేజస్విని	: నిన్ను కోరి
శాంతి	: జబ్ హర్రి మీట్ సీజల్
సుధ	: గౌతమ్‌నంద
స్వప్న	: టక్కర్ ఫంచ్
శ్రీవెంకటేశ్వర	: గౌతమ్‌నంద
నీలిమా	: బహుబలి-2

నేరాలకు అడ్డుకట్ట వేద్దాం

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ సేవలు వినియోగించుకోండి

ప్రజలకు ఎస్పీ అశోక్‌కుమార్ పిలుపు

9989819191 వాట్సప్ నెంబర్‌కు సమాచారమివ్వండి

ఆంధ్రజ్యోతి, అనంతపురం: నేరాలకు అడ్డుకట్ట వేద్దామని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు జరగకుండా నిరోధించేందుకు రాష్ట్ర పోలీస్ శాఖ అమలు చేస్తున్న లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణ, ప్రజల సొ మ్ముకు భద్రత కల్పించాలనే సదుద్దేశంతో ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నామన్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరా రు. కాగా, ఈ విధానం అమలైన నాటి నుంచి ఇప్పటివరకు 17,173మంది రిజిస్టర్ చేసుకున్నారన్నారు. ఇందులో రిక్వెస్ట్ పోలీస్ వాచ్ ద్వారా 2277మంది ఇళ్లకు తాళం వేసి ఊళ్లకు వెళ్లిన సందర్భంలో పోలీసుల సేవలు వినియోగించుకున్నారన్నారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ ద్వారా జిల్లాలోని అన్నిసబ్ డివిజన్ కేంద్రాల్లో నిఘా ఉంచేందుకు అవసరమైన ఐపీ బేస్డ్ కెమెరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతపురంలో 25, కళ్యాణదుర్గంలో 8, గుంతకల్లు, ధర్మవరం, తాడిపత్రి, కదిరి, పుట్టపర్తి, హిందూపురం పట్టణాల్లో ఏడు చొప్పున కెమెరాలను సిద్ధంగా ఉంచామన్నారు. లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌లో రిజిస్టర్ కావడం, రిక్వెస్ట్ పోలీస్ వాచ్ పంపడం తదితర విషయాల్లో అనుమానాల నివృత్తి, పోలీసుల సత్వర సేవల కోసం 9989819191 నెంబర్‌కు ఫోన్ లేదా వాట్సప్ ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

యాప్ డౌన్‌లోడ్ ఇలా...

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ అనేది ఒక యాప్. ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్లలో ప్లే స్టోర్‌లోకి వెళ్లి లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇన్‌స్టాల్ అయ్యాక అందులో ఎవరికి వారు వారి వారి పేరు, వివరాలను పొందు పరిచి లాగిన్ కావాలి. ఆ సమయంలో వన్ టైమ్ పాస్‌వర్డ్(ఓటీపీ నెంబర్)వస్తుంది. దాన్ని ఎంటర్ చేస్తే యూనిక్ ఐడీ నెంబర్ వస్తుంది. అప్పుడు లాక్డ్‌హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌లో నమోదైనట్లే. ఎప్పుడైనా ఇళ్లకు తాళం వేసి ఊళ్ల కు వెళ్లే సమయంలో ఈ యాప్ సేవలు ఉపయోగించుకోవచ్చు. అలాంటి సందర్భాల్లో లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌లోకి వెళ్లి రిక్వెస్ట్ పోలీస్ వాచ్‌ను ఎంపిక చేసుకోవాలి. ఏరోజు, ఏసమయంలో ఇంటి నుంచి ఊరికి వెళ్లనున్నారు?, ఏరోజు ఏసమయంలో ఇంటికి తిరిగి రానున్నారో వివరాలు అందులో పూరించి సందేశం పంపాలి.

కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ...

లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్‌లో రిక్వెస్ట్ పోలీస్ వాచ్ ఎంపిక చేసుకున్న వెం టనే.. ఆ సమాచారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నడిచే కమాండ్ కంట్రోల్‌కు అందుతుంది. అక్కడి నుంచి సంబంధిత పోలీసులకు సమాచారం చేరవేస్తారు. ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ బేస్డ్(ఐపీ) వైఫై కెమెరాను సంబంధిత పోలీసులు ఉచితంగా ఆ ఇంటికి అమరుస్తారు. రిక్వెస్ట్ పోలీస్ వాచ్‌లో పేర్కొన్న నిర్దేశిత సమయంలో ఆ ఇంట్లో ఎలాంటి కదలికలు ఉన్నా వెంటనే వైఫై కెమెరా ద్వారా కమాండ్‌కంట్రోల్‌లో సైరన్ మోగుతుంది. తద్వారా పోలీసులు ఆ ఇంటికి చేరుకుని దొంగలను పట్టుకునే వీలుంది. దీనిమూలంగా నేరాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు ప్రజల సొమ్ముకు భద్రత చేకూరుతుంది.

ఆదర్శ పాఠశాలలకు హంగులు

ఒకే రంగుతో కొత్త శోభ

జిల్లాలో 414 పాఠశాలల సుందరీకరణ

అనంతపురం అర్బన్: కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులను తీర్చిదిద్దడానికి తెలుగుదేశం ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాపరంగా అనేక సంస్కరణలు తీసుకు వస్తోంది. తాజాగా ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగా వాటి సుందరీకరణకు శ్రీకారం చుట్టారు. ఒకే రంగు, డిజైన్‌తో కొత్త శోభ తీసుకు వస్తున్నారు. ఒక్కొక్క ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు లక్ష రూపాయలు చొప్పున ఖర్చుపెట్టి రంగులు వేయిస్తున్నారు. పాఠశాలను చూ డగానే ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే అనేక మండలాల్లోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలకు రంగులు వేయిస్తున్నారు. రాష్ట్రస్థాయిలో ఇందుకు కాంట్రాక్టు ఇచ్చినట్లు తెలుస్తోంది. జిల్లాలో ఇలా 414 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను కొత్తరంగులతో సుందరీకరణ చేస్తున్నారు. ఇందుకు రూ. 4 కోట్లకు పైగా నే ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పాఠశాలలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతుండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



బీకేఎస్‌లో ఆదర్శ ప్రాథమిక పాఠశాలను కొత్త రంగులతో తీర్చిదిద్దిన దృశ్యం

కరువు నివారణ చర్యలు చేపట్టాలి

సీమపై ప్రభుత్వం వివక్ష విడనాడాలి

ఎడారి పరిస్థితులు నెలకొన్నా స్పందించరా?

రాయలసీమ సబ్‌కమిటీ కన్వీనర్ ఓబులు

అనంతపురం టౌన్: జిల్లాను కరువు తీవ్రతనుంచి కాపాడడానికి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని రాయలసీమ సబ్‌కమిటీ కన్వీనర్ ఓబులు పేర్కొన్నారు. స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్‌తో కలిసి ఆయన మాట్లాడారు. రాయలసీమ పట్ల ప్రభుత్వం వివక్ష విడనాడాలన్నారు. సీమ జిల్లాల్లో ఎడారి పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వం స్పందించకపోతే ఎలా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 42.6లక్షల హెక్టార్లలో ఖరీఫ్ సాగు కావాల్సి ఉండగా ఆగస్టు మొదటివారం నాటికి 17.4 లక్షల హెక్టార్లలో మాత్రమే సాగయిందన్నారు. ఒక్క సీమ జిల్లాల్లోనే సాగుకావాల్సిన భూమి 77.55శాతం ఉందన్నారు. ఆగస్టు నాటికి రాష్ట్రంలో సగటు వర్షపాతం 5.6శాతం ఎక్కువ పడగా.. జిల్లాలో 34శాతం లోటుందన్నారు. జిల్లాలో 6.04లక్షల హెక్టార్లకు గాను ఇప్పటివరకు కేవలం 1.59 లక్షల హెక్టార్లలో మాత్రమే ఖరీఫ్ పంట లు సాగయ్యాయన్నారు. జిల్లాలో 44, కడపలో 26, కర్నూలులో 31, చిత్తూరులో 25 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. హంద్రీనీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో అనంతపురం నగరంలో సీపీఎం రాష్ట్రస్థాయి సమావేశాలు నిర్వహించ నున్నామన్నారు. అలాగే 10న మున్సిపల్ కార్యాలయం ఎదుట భారీ బహిరంగసభ నిర్వహించనున్నామన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పదాలు కనుక్కోండి

S	U	N	F	Z	H	P	A	S
V	A	C	A	T	I	O	N	W
S	W	O	M	F	H	O	T	I
U	T	F	I	A	Q	L	L	M
M	J	U	L	J	U	N	E	M
M	U	N	Y	A	R	H	S	I
E	L	A	U	G	U	S	T	N
R	Y	M	B	E	A	C	H	G

family
summer
vacation

sun
hot
fun

beac
pool
swim

June
July
August

నవ్వుల్ నవ్వుల్



టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!



బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.



అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.


ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒకరోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్ట్రాన్, మారె ది డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.



సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.



ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి

ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

కియ అనుబంధ పరిశ్రమల కోసం

భూపరిశీలన

కలెక్టర్, కియ ప్రతినిధులు



కియ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

పెనుకొండ రూరల్: మండల పరిధిలోని అమ్మవారిపల్లి సమీపంలో కియ కార్లపరిశ్రమకు సంబంధించి అనుబంధ పరిశ్రమల ఏర్పాటు కోసం కొరియా ప్రతినిధులు వాంగ్‌వీ యుమ్, సైమక్ కలెక్టర్ వీరపాండ్యన్‌తో కలిసి మంగళవారం ఎర్రమంచి భూములను పరిశీలించారు. కార్లపరిశ్రమ ఏర్పాటు పనులను కూడా పర్యవేక్షించారు. అనుబంధ సంస్థల కోసం విద్యుత్, నీరు, తదితర మౌలిక వసతుల గురించి పరిశీలించారు. అనంతరం గొల్లపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వీరపాండ్యన్ విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారిపల్లి సమీపంలో కియ మోటార్స్‌కు సంబంధించి 535ఎకరాలకు గాను 85ఎకరాల్లో ఇప్పటికే భూమి చదును పనులు పూర్తయ్యాయన్నారు. ఐదు దశలుగా జరుగుతున్న పనుల్లో ఫేస్-1, ఫేస్-2 పనులు పూర్తయ్యాయన్నారు. ఫేస్-3లో రాళ్లు, గుట్టలు ఉన్నందువల్ల ఆలస్యమవుతోందన్నారు. పరిశ్రమకు అవసరమైన నీటిని రిజర్వాయర్ నుంచి తెచ్చేందుకు 21కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. అలాగే ఈ ప్రాంతంలో అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు మరో 700ఎకరాల భూసేకరణ చేశామన్నారు. ఏది ఏమైనా ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు కానుండడంతో పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు లభించనున్నాయన్నారు. ఆయన వెంట ఆర్డీఓ రామ్మూర్తి, ఏపీఐఐసీ జడ్‌ఎం రఘునాథ్, పరిశ్రమల జీఎం సంగమేశ్వర్, డీజీఎం హరినాథ్, తహసీల్దార్ హసీనా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం: జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో తేలిక పాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురిసే అవకాశముందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గడిచన ఐదు రోజు ల్లో జిల్లాలోని పలు మండలాల్లో తేలిక పాటి నుంచి ఒక మాదిరి వర్షాలు కురిసినట్లు తెలిపారు. రానున్న ఐదు రోజుల్లో పలు ప్రాంతాల్లో 2.5 నుంచి 35.5 మి.మీ వర్షాలు పడే అవకాశముందన్నారు. వీటితో పగటి ఉష్ణోగ్రతలు 33-35 డిగ్రీల సెల్సియస్‌గా, రాత్రి ఉష్ణోగ్రతలు 23-24 డిగ్రీల సెల్సియస్‌గా నమోదు కావచ్చునని తెలిపారు. గాలులు గంటకు 09-12 కి.మీవేగంతో వీచే అవకాశముందన్నారు. గాలిలో తేమ 73-78 శాతం, మధ్యాహ్నం పూట 50-53 శాతం ఉండే అవకాశముందన్నారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

8-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1614.53	1612.75
సామర్థ్యం (టీఎంసీలు)	44. 682	40. 787
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	16, 890	19, 490
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	0	7, 351







మాట్లాడుతున్న డీఈఓ లక్ష్మీనారాయణ, తరగతి గదిలో ఏర్పాటు చేసిన అభ్యసన సామగ్రిని పరిశీలిస్తున్న డీఈఓ, పీఓ

ఆడుతూపాడుతూ చదువుకోవడమే 'ఆనంద లహరి'

పిల్లల సామర్థ్యాల పెంపునకు ప్రభుత్వం ఆలోచన

ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో అమలు చేయాలి

డీఈఓ, పీఓ సూచన

అట్టహాసంగా కార్యక్రమం ప్రారంభం

అనంతపురం అర్బన్: పిల్లలు విసుగుచెందకుండా ఆడుతూపాడుతూ చదువుకోవడం కోసమే 'ఆనందలహరి' కార్యక్రమం అమలు చేయనున్నట్లు డీఈఓ లక్ష్మీనారాయణ, ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని సుఖదేవనగర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అట్టహాసంగా 'ఆనందలహరి' కార్యక్రమం ప్రారంభమయింది. దీనికి డీఈఓ, పీఓ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఆనందలహరిలో భాగంగా వైవిధ్యమైన విద్యాబోధన అందజేయనున్నట్లు చెప్పారు. ఎం దరో నిపుణులు, మేధావులు పిల్లల బోధనాంశాలపై ప్రణాళికలు తయారు చేశారన్నారు. ప్రత్యేక పరిశీలనలో పిల్లలకు ఎలా బోధించాలో ఇందులో పొందుపరచాలన్నారు. బడికి వచ్చే పిల్లలు రోజూ ఒకేచోట కూర్చోవడం, ఒకే విధానంలో పాఠాలు వినడం వల్ల ఆసక్తి చూపలేకపోతున్నారన్నారు. వారిలో చదువు పట్ల ఆసక్తి పెంపొందించడం కోసం ప్రత్యేక అభ్యసన సామగ్రి ద్వారా ప్రాక్టికల్‌గా ఆడుతూ...పాడుతూ చదువు నేర్పించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రుషివ్యాలీ బోధనకు దక్షిణభారత దేశంలోనే ప్రత్యేక ప్రాముఖ్యముందన్నారు. పోటీ ప్రపంచంలో ఉన్నందున పిల్లలకు నాణ్యమైన చదువు అందించాలని ముఖ్యమంత్రి, మంత్రి, విద్యాశాఖ డైరెక్టర్ ఆలోచించి ఈ విధానం అమలుకు శ్రీకారం చుట్టారన్నారు. దేశంలోని 40 రాష్ట్రాలతో పాటు మలేషియా, సింగపూర్, శ్రీలంక వంటి దేశాల్లో కూడా ఏ విధంగా విద్యారంగం నడుస్తోందో రాష్ట్ర అధికారుల బృందం అధ్యయనం చేసిందన్నారు. నిపుణుల సహకారంతోనే రుషివ్యాలీ విధానంలో బోధన ప్రణాళిక రూపొందించారన్నారు. అభ్యసన సామగ్రి, టెక్నాలజీని ఉపయోగించుకుని బోధన అందించేలా చూడాలన్నారు. మండలానికి రెండు పాఠశాలలు చొప్పున జిల్లాలో 126 పాఠశాలల్లో 'ఆనంద లహరి' అమలు చేస్తున్నట్లు వివరించారు. ఎస్ఎస్ఏ పీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రుషివ్యాలీ విద్యాబోధన ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిందన్నారు. ఐక్యరాజ్యసమితి మన్ననలు పొందిందన్నారు. స్థానిక పరిస్థితులను బట్టి పిల్లలకు ఈ బోధన ఉంటుందన్నారు. ఒత్తిడి, భారంలేని చదువు అందించడమే దీని లక్ష్యమన్నారు. పిల్లల స్థాయిని బట్టి బోధన చేయాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు టీఎల్ఎం తయారు చేసుకుని వాటితో పిల్లలకు ఆడుతూ.. పాడుతూ చదువు నేర్పించనున్నారన్నారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి మాట్లాడు తూ..విద్యారంగానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారన్నారు. పేద వర్గాల పి ల్లలకు ఉన్నత విద్యతో పాటు విదేశీ విద్యనందించడానికి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. వాటిని పేదపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సమావేశంలో ఏఎంఓ చెన్నక్రిష్ణారెడ్డి, ఎంఈఓ వెంకటస్వామి, రుషివ్యాలీ జిల్లా కో-ఆర్డినేటర్లు సైదాబి, కళావతి, టెక్నికల్ పర్సన్ పూజ, అసిస్టెంట్ సెక్టోరల్స్ అమర్, క్రిష్టప్ప, ఆరీఫ్, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాలు సిద్ధం చేయండి

అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయండి

మంత్రి కాలవ శ్రీనివాసులు



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కాలవ శ్రీనివాసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లాలో ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖాధికారులను సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదేశించారు. స్థానిక రోడ్లు, భవనాల అతిథి గృహంలో వ్యవసాయ,గృహ నిర్మాణ శాఖల అధికారులతో మంగళవారం ఆయన వేర్వేరుగా సమీక్షించారు. ముందుగా వ్యవసాయ అధికారులతో మాట్లాడుతూ... జిల్లాలో 20 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా... ఇప్పటి వరకు 6.35 లక్షల ఎకరాల్లో మత్రమే పంటలు సాగు చేశారన్నారు. మిగిలిన 13.69 లక్షల ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు విత్తనాలు సిద్ధం చేయాలన్నారు. రైతులు ఏ విత్తనం కావాలంటే ఆ విత్తనం సరఫరా చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. గత ఏడాది రాయదుర్గం నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ పంటల సాగులో ఉలవ, మొక్కజొన్న, జొన్న పంటలు సాగుచేసేలా ప్రోత్సహించామన్నారు. దీని మూలంగా మంచి ఫలితాలు వచ్చాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లా అంతటా వాటిని సాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాయచూరు నుంచి తెల్లజొన్న విత్తనాలు తెప్పించి సరఫరా చేయాలన్నారు. వర్షాలు పడగానే రైతులు విత్తనాలు వేస్తారని, ఆలోపు వాటిని సిద్ధం చేసుకొని పంపిణీ చేయాలన్నారు. ఇందుకుగాను ఖరీఫ్ ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వాటిని వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి ఆమోదంతో ముందుకు వెళదామన్నారు. జిల్లాను ఒక ప్రయోగశాలగా మార్చాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని రైతులకు మేలు చేసే విధంగా ప్లాటెక్స్, రెయిన్‌గన్స్ తదితర ప్రయోగాలు జిల్లాలోనే సీఎం చేపడుతున్నారన్నారు. కరువు జిల్లాలో అవి విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలనేది సీఎం ఆలోచనన్నారు. కాగా, ఇదే సందర్భంలో ఖరీఫ్ ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రణాళిక నివేదికను వ్యవసాయ శాఖ జేడీ శ్రీరామమూర్తి మంత్రికి అందజేశారు. 5,250 క్వింటాళ్ల కందులు, 50వేల క్వింటాళ్ల ఉలవలు, 11,040 క్వింటాళ్ల పెసలు, 18,990 క్వింటాళ్ల అలసందలు, 25,127 క్వింటాళ్ల కొర్రలు, 4,550 క్వింటాళ్ల రాయచూరు జొన్నలు, 3,500 క్వింటాళ్ల హైబ్రిడ్ జొన్నలు, 2,350 క్వింటాళ్ల సజ్జలు, 563 క్వింటాళ్ల అనుములు, 12,500 క్వింటాళ్ల మొక్కజొన్న, 1250 క్వింటాళ్ల ప్రొద్దుతిరుగుడు విత్తనాలు మొత్తం 11.25 లక్షల క్వింటాళ్ల విత్తనాలకు సంబంధించి ప్రణాళికలో రూపొందించినట్లు మంత్రికి వివరించారు.ఈ కార్యక్రమంలో జేసీ-2 ఖాజామొహిద్దీన్, జేడీఏ శ్రీరామమూర్తి, ఏపీసీడ్స్ మేనేజర్ రెడ్డెప్పరెడ్డి, ఏడీ మోహన్ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల పూర్తికి రూ.500 కోట్లు మంజూరు

జిల్లాలో 2014వ సంవత్సరానికి ముందు మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాల పూర్తికి రాష్ట్రవ్యాప్తంగా రూ.500 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. 2014కు ముందు యూనిట్ ధర రూ.70వేలు ఉండేదన్నారు. అది సరిపోకపోవడంతో లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకోలేకపోయారన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడంతోపాటు అదనంగా యూనిట్‌కు రూ.25వేలు చొప్పున మంజూరు చేయాలని కోరామన్నారు. దీనికి ముఖ్యమంత్రి స్పందించి.. పెండింగ్‌లోని ఇళ్ల నిర్మాణాలకు అదనంగా రూ.25వేలు చొప్పున మంజూరు చేశారన్నారు. ఇలాంటి ఇళ్లు రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల వరకు ఉన్నాయన్నారు. ఈ ఉత్తర్వుల మూలంగా జిల్లాలో 27,197 ఇళ్లకు అదనంగా రూ.70 కోట్లు మంజూరు అయిందన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద రూ.1.50 లక్షల యూనిట్ ధరతో మంజూరైన ఇళ్లకు 400 చదరపు అడుగుల వరకే ఇళ్లు నిర్మించుకోవాలని ఉత్తర్వులు ఇచ్చామన్నారు. అయితే జీవితంలో ఒకేసారి ఇళ్లు నిర్మించుకోగలం కాబట్టి పెంచాలని ప్రజల నుంచి విజ్ఞప్తులందిన నేపథ్యంలో ముఖ్యమంత్రి 500 చదరపు అడుగుల వరకు పెంచుకునేందుకు వీలుగా వెసులుబాటు కల్పించారన్నారు. ఆ మేరకు గృహ నిర్మాణ శాఖాధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. పేదవాడి సొంతింటి కల సాకారం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.పెండింగ్‌లోని ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ ప్రసాద్‌ను ఆదేశించారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింపజేయాలి'

అనంతపురం సప్తగిరిసర్కిల్: ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కే మధు మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మధు మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్ అన్వర్ హుస్సేన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతు, కదిరప్ప, అరవింద్ రమేష్ పాల్గొన్నారు.

'పార్టీ అధినేతను కించపరిస్తే ఊరుకోం'

అనంతపురం కార్పొరేషన్ : అమాయకులను మోసం చేసిందేకాకుండా, తమ పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌ను కించపరిచేలా పోస్టర్లు చించిన ఉమామహేశ్వర్ జాగ్రత్తగా ఉండాలని, కించపరిచేలా వ్యవహరిస్తే సహించబోమని టీడీపీ నాయకులు హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ అతిథి గృహంలో టీడీపీ బీసీ, తెలుగుయువత, నగర కమిటీ నాయకులు మధుసూదన్, మారుతీకుమార్‌గౌడ్, మార్కెట్ ఖాజా, లింగారెడ్డి, కార్పొరేటర్ విజయశ్రీ, రాయల్‌కొండయ్య, రామచంద్ర విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...టీడీపీ బీ ఫామ్‌పై గెలిచిన ఆయన కొందరు పార్టీ వ్యతిరేక శక్తులు, వైసీపీ నేతలతో జతకట్టడం సబబుకాదన్నారు. పార్టీలో ఉంటూ నేడు సీఎం చంద్రబాబునాయుడు పోస్టర్‌ను చించడం తగదన్నారు. గుడిసెలు, ఇళ్లు అధికారులు తొలగిస్తే....ఎమ్మెల్యేపై, పార్టీ అధ్యక్షుడిపై బురద చల్లడం మంచిది కాదని హితవు పలికారు.

గణితశాస్త్రంలో పరిశోధనలకు ప్రసాద్‌కు డాక్టరేట్



ఎస్కేయూ: రాయలసీమ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగంలో పరిశోధనకుగానూ ప్రసాద్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆయన డాక్టర్ పీ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో 'ఎఫెక్ట్ ఆఫ్ హాల్ కరెంట్ ఆన్‌ది కనెక్టివ్ హీట్ ట్రాన్స్‌ఫర్ ఇన్ చానల్స్ విత్ హీట్ సోర్సెస్ అండ్ రేడియేషన్ ఎఫెక్ట్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగానూ డాక్టరేట్ ప్రదానం చేశారు.

'అణు విస్ఫోటనంతో అనేక అనర్థాలు'

అనంతపురం అర్బన్: అణు విస్ఫోటనంతో అనేక అనర్థాలు సంభవిస్తాయని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ ఆర్ట్స్ కళాశాలలో మంగళవారం అణువ్యతిరేక దినోత్సవంపై సదస్సు నిర్వహించారు. చరిత్ర శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1945 ఆగస్టు 6న తొలుత అణుబాంబు ప్రయోగించారన్నారు. అణు విస్ఫోటనంతో అనేక అనర్థాలు సంభవిస్తాయని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, విశ్రాంత ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపకులు అనంతరెడ్డి, నారాయణస్వామి, గణపతి నాయక్, జేవీవీ సభ్యుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.

తపాల విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త

అనంతపురం సెంట్రల్: తపాలా విశ్రాంత ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు ప్రకటించింది. జూలై 1 నుంచి మెడికల్ అలవెన్స్ రూ. 500 పెంచింది. జూలై నెలలో వేతనంలో జమ చేసే వెసులుబాటు లేకపోవడంతో ఆగస్టు 9వ తేదీ నుంచి తపాలా శాఖ ప్రధాన కార్యాలయంలో తీసుకోవచ్చునని పెన్షనర్స్ అసోసియేషన్ ఆర్‌ఎంఎస్ డివిజనల్ సెక్రటరీ తిమ్మయ్య తెలిపారు.

ఘనంగా రామకృష్ణమఠం 14వ వార్షికోత్సవం

అనంతపురం టౌన్ : హెచ్చెల్సీ కాలనీలోని రామకృష్ణ మఠం 14వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కడప రామకృష్ణ మఠానికి చెందిన పార్థశకానంద స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం సుప్రభాతసేవ నిర్వహించి రామకృష్ణుడికి మంగళహారతి సమర్పించారు. సాయంత్రం శ్రీనృత్యకళానిలయం చిన్నారులచే సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమలో రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి శ్రీధరమూర్తి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్థశకానందస్వామి

భక్తిశ్రద్ధలతో మంగళగౌరీ వ్రతం





విశేషాలంకరణలో కనకదుర్గమ్మ, మంగళగౌరీ వ్రతాలను ఆచరిస్తున్న భక్తులు

అనంతపురం టౌన్ : శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకుని ఐదో రోడ్డులోని కనకదుర్గ భవాని దేవాలయంలో మంగళగౌరీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం కనకదుర్గమ్మ మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, అర్చనలు, వివిధరకాల పుష్పాలంకరణలు గావించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో గణపతి హోమం నిర్వహించారు. మంగళగౌరీమాతను కలశంపై ఆశీనులు గావించి విశేషంగా అలంకరించారు. పెద్దఎత్తున హాజరైన మహిళలు సామూహికంగా మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించారు. ఈసందర్భంగా మాతాభవాని హైమావతి వ్రత కథను చదవడంతోపాటు వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో మహిళలు లలితాసహస్రపారాయణాలు చేయడంతోపాటు జ్యోతులు వెలిగించి అమ్మవారికి హారతులు పట్టారు.

కనుల పండువగా పూర్వారాధన

అనంతపురం టౌన్ : మంత్రాలయ రాఘవేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం మొదటి రోడ్డులోని రాఘవేంద్రస్వామి మఠంలో పూర్వారాధన పూజలను కనులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం రాఘవేంద్రస్వామి బృందావనానికి నిర్మాల్యవిసర్జన గావించి, అష్టోత్తర పారాయణ సహిత క్షీరాభిషేకం, పంచామృతాభిషేకాలు చేశారు. అనంతరం పాదపూజ, కనకాభిషేకాలు గావించారు. వివిధరకాల పుష్పాలతో అలంకరించి అర్చనలు, హస్తోదకం, మహామంగళహారతి సమర్పణ చేశారు. సాయంత్రం స్వామిని రజతరథంలో ఆశీనులు గావించి ఆలయ ప్రాకారోత్సవం చేశారు. రాత్రి ఆలయ ఆవరణలో భజనలు చేశారు.



పూజలందుకుంటున్న రాఘవేంద్రస్వామి

మద్యం సేవించి వాహనం నడిపిన ఆరుగురిపై కేసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిపై ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో రోడ్డు భద్రతలో భాగంగా ట్రాఫిక్ ఎస్‌ఐలు లక్ష్మీనారాయణ, కొండయ్య, ఏఎస్‌ఐలు అజయ్, చంద్రమౌళి, ప్రాంతీయ రవాణ శాఖాధికారులు రమేష్, తిమ్మర్సురాజు, సంయుక్తంగా సోమవారం రాత్రి బళ్లారి, కళ్యాణదుర్గం కూడళ్లలో బ్రీత్ ఎనలైజర్లతో వాహనాల తనిఖీ చేపట్టారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఆరుగురిని గుర్తించి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. మంగళవారం వీరిని కోర్టుకు హాజరు పరిచారు. ఒక్కొక్కరికి రూ.1500 జరిమానా విధిస్తూ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కృష్ణమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

జగన్ నోరు అదుపులో పెట్టుకో : మేయర్

అనంతపురం కార్పొరేషన్ : రాష్ట్రానికి తండ్రిలాంటి వ్యక్తి అయిన సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మేయర్ స్వరూప, మహిళా కార్పొరేటర్లు హెచ్చరించారు. నోటికొచ్చినట్లు మాట్లాడే జగన్‌కు రాష్ట్ర ప్రజలు మరోసారి బుద్ధి చెప్పడం ఖాయమని, ఇందుకు నంద్యాల ఎన్నికలే నాంది కానున్నాయని వారు తెలిపారు. మంగళవారం మేయర్ స్వరూప ఆధ్వర్యంలో ఆమె చాంబర్లలో మహిళా కార్పొరేటర్లతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, కార్పొరేటర్లు మాట్లాడారు. వైఎస్ జగన్ ప్రవర్తన ఉన్మాదిలా ఉందన్నారు. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉన్నా రైతు రుణమాఫీ, పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ...ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకురాలు రోజా అఖిలప్రియ ధరించే డ్రస్సులపై ఇష్టానుసారం మాట్లాడటం చూస్తుంటే...ఆమె సినిమా బుద్ధి పోనిచ్చుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు రహమత్‌బీ, లక్ష్మిరంగమ్మ, రాధాదేవి, వరలక్ష్మి, నసీమా, పద్మావతి, బంగారక్క, పెద్దక్క, టీడీపీ మహిళా నగర అధ్యక్షురాలు దేవి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మేయర్ స్వరూప, కార్పొరేటర్లు

బైక్‌ను ఢీ కొన్న కారు
మహిళకు తీవ్ర గాయాలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలోని శ్రీకంఠం సర్కిల్‌లో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. కారు ద్విచక్రవాహనాన్ని ఢీ కొనడంతో ప్రమాదం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ ఎస్‌ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల మేరకు... చంద్రబాబు కొట్టాలకు చెందిన శకుంతల మంగళవారం రాత్రి భర్తతో కలిసి ద్విచక్రవాహనంలో నగరంలోకి వచ్చారు. తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో శ్రీకంఠం సర్కిల్‌లో ఓ కారు ఢీ కొంది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా సదరు కారు డ్రైవర్ మద్యం తాగి వాహనం నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు ఆ కోణంలోనూ విచారిస్తున్నారు. ఆ మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువత నూతన ఆలోచనలకు కార్యరూపం

ఎస్కేయూ: యువత నూతన ఆలోచనలను కార్యరూపం దాల్చడానికి ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ నూతన అవకాశం కల్పిస్తున్నట్లు ఎస్కేయూ స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య నాగభూషణం రాజు పేర్కొన్నారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నేతృత్వంలో నూతన ఆలోచనలు, పోకడలు వాతావరణం కల్పించడానికి, వారి ఐడియాలను కార్యరూపం దాల్చడానికి యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ (అమెరికా)తిరుపతిలో ఎక్స్‌ఎల్ 68 కంపెనీ స్థాపించిందన్నారు. విద్యార్థులకు వచ్చే నూతన ఆలోచనలు, ఐడియాలు ఉన్న వారికి మూడ్రోజుల పాటు ఇక్కడ శిక్షణ ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లా నుంచి ముగ్గురిని ఎంపిక చేయనున్నారు. అందులో భాగంగా ఆగస్టు 21న ఎస్కేయూ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో జిల్లా నుంచి 15 మందిని ఎంపిక చేయనున్నారు. చివరగా వారికి యుఎస్‌ఏ టెక్సాస్ ఆన్‌లైన్ పోర్టర్ ద్వారా ఆన్‌లైన్ టెస్టు నిర్వహించి అందులో ప్రతిభ చూపిన వారిని ముగ్గురిని ఎంపిక చేయనున్నారు. చివరగా ఎంపికైన వారికి తిరుపతిలో శిక్షణ ఇవ్వనున్నారు.

పాలిమర్ సైన్స్‌తో ఉద్యోగాలు అపారం
- వీసీ ఆచార్య రాజగోపాల్

ఎస్కేయూ: పాలిమర్ సైన్స్‌తో ఉద్యోగాలు అవకాశాలు అపారమని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. పాలిమర్ సైన్స్ విభాగం నందు 2015-17లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వీసీ ఆచార్య రాజగోపాల్ అభినందించారు. వివిధ పాలిమర్ కంపెనీలలో ఆరు నెలల ప్రాజెక్ట్ పూర్తి చేసిన 13 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పాలిమర్ సైన్స్ విభాగంలో కోర్సు పూర్తయిన వెంటనే అందరికీ ఉద్యోగాలు రావడం అభినందనీయమన్నారు. ఈ ఏడాది ఈ విభాగంలోని సీట్లన్నీ భర్తీ అయినట్లు పేర్కొన్నారు. నూతనంగా చేరిన 18 మంది విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ పుస్తకాలు అందించిన ఆచార్య చౌడోజీరావును వీసీ అభినందించారు. విభాగ అభివృద్ధికి తన వంతు సహాయసహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య సుబ్బారావు, ఆచార్య చౌడోజీరావు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు అందిస్తున్న వీసీ రాజగోపాల్

'జగన్‌ను జనమే తరిమికొడతారు'

అనంతపురం అర్బన్: నేరచరిత్ర కలిగిన ప్రతిపక్ష నేత జగన్‌ను జనమే తరిమికొడతారని అనంతపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ, డిప్యూటీ మేయర్ గంపన్న హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు నాయుడును కాల్చి చంపాలని జగన్ మాట్లాడటం తగదన్నారు. నేరచరిత్రతో జైలు జీవితం అనుభవించినా బుద్ధి లేకుండా మాట్లాడటం ఆయన నైజం ఎలాంటిదో ప్రజలకు అర్థమైపోయిందన్నారు. సమావేశంలో నగర పార్టీ నాయకులు రాయల్‌కొండయ్య, మారుతీకుమార్ గౌడ్ పాల్గొన్నారు.

జంగాలపల్లి గోడౌన్‌ను పునఃప్రారంభించాలి

కేంద్ర ప్రభుత్వమే నిర్వహించాలి : పరిశీలించిన సీపీఐ నేతలు

అనంతపురం సప్తగిరిసర్కిల్: దక్షిణ భారతదేశంలో అతిపెద్ద నిల్వకేంద్రమైన జంగాపల్లి ఎప్‌సీఐ గోడౌన్‌ను పునఃప్రారంభించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో ఉన్న జంగాలపల్లి ఎఫ్‌సీఐ గోడౌన్‌ను సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్, పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో ప్రత్యక్షంగా 500 మందికి, పరోక్షంగా 5 వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గోడౌన్‌ను గత 8 నెలలుగా మూత వేయడం దారుణమన్నారు. గోడౌన్ మూతపడడంతో అనేక మంది కూలీలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లారన్నారు. 1984లో రైతులు భూములు ఇచ్చి ఉపాధి కల్పిస్తుందని భావించి నిర్మించిన గోడౌన్‌ను మూసివేయడం సరికాదన్నారు. 1.75 లక్షల టన్నుల నిల్వ చేసే అతిపెద్ద గోడౌన్ ఏర్పాటు చేశారన్నారు. జిల్లా మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారన్నారు. తద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రధాని మంత్రి దృష్టికి తీసుకెళ్లి గోడౌన్‌ను పునఃప్రారంభించేలా ఒత్తిడి తీసుకురావాన్నారన్నారు. జిల్లాను దత్తత తీసుకుని ఆదకుంటామని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఇలా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం ఉన్న పరిశ్రమలను మూసివేసి ఉన్న ఉద్యోగులను కూడా ఊడగొట్టటడం దారుణమన్నారు. ఇప్పటికైనా స్పందించి గోడౌన్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించకుండా కేంద్రమే నిర్వహణ చేపట్టాలన్నారు. జిల్లా కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ... నరేంద్రమోడీ ప్రధాని కాకముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పలికారన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని ఉద్యాగులను తొలగించడం బాధాకరమన్నారు. కొత్త ఉద్యోగాలు ఎలాగో ఇవ్వడంలేదు. ఉపాధి పొందుతున్న వారి పొట్టకొట్టారని హితవుపలికారు. ప్రత్యక్షంగా, పరోక్షంగావేలాది మందికి ఉపాధికల్పిస్తున్న గోడౌన్‌ను పునఃప్రారంబించాలని డిమాండ్ చేశారు. ఆహారభద్రత కల్పిస్తామన్న పాలకులు ఆహార పదార్థాలు నిల్వఉండే గోడౌన్‌లు మూసివేస్తే ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు జాఫర్, నారాయణస్వామి, మల్లికార్జున, కాటమయ్య, రాప్తాడు, శింగనమల, అనంతపురం రూరల్ మండలం నియోజకవర్గం కార్యదర్శులు రా మకృష్ణ, గోపాల్, రమేష్, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మావతి, రైతు సంఘం నాయకులు శ్రీకాంత్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గోడౌన్‌ను పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, జిల్లాకార్యదర్శి జగదీష్ తదితరులు

శాశ్వత ప్రాతిపదికన పనులు చేయండి

వ్యర్థాల తొలగింపు పక్కాగా జరగాలి : కమిషనర్ మూర్తి



కాలువలను పరిశీలిస్తున్న కమిషనర్ మూర్తి, ఎంహెచ్‌ఓ

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు, ఇతర అభివృద్ధి పనులు శాశ్వత ప్రాతిపదికన చేయాలని కమిషనర్ మూర్తి అధికారులను ఆదేశించారు. చేసిన పనులు మళ్లీ మళ్లీ చేసేలా కాకుండా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఉండాలన్నారు. మంగళవారం ఆయన నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. 5, 15వ డివిజన్లలో ప్రధాన రహదారుల్లో కాలువల్లోని మురుగు స్తంభించిపోవడం చూసి అసహనం వ్యక్తం చేశారు. వెంటనే స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా 22 డివిజన్‌లో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ సరోజమ్మ డివిజన్‌లోని సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానికంగా పైప్‌లైన్, వీధిదీపాల సమస్య, మరువ వంక మురుగు స్తంభించడంపై ఆమె కమిషనర్‌కు వివరించారు. దీనికి కమిషనర్ స్పందిస్తూ....వాటిని వెంటనే పరిష్కరించాలని ఏఈ మహదేవప్రసాద్‌ను ఆదేశించారు. అదేవిధంగా మరువ వంక వద్ద కల్వర్టు కింద మురుగు ముందుకెళ్లేలా ఎక్స్‌కవేటర్‌తో వ్యర్థాలు తొలగించాలని డీఈ సురేంద్రనాథ్‌ను ఆదేశించారు. అనంతరం ఆయన ఇంజనీరింగ్ అధికారులతో తన చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. నగరంలో మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు పనులను పక్కాగా చేయాలని సూచించారు. ప్రతి పనికీ డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. వ్యర్థాల తొలగింపు పనులపై మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, ఇతర పాలకవర్గ సభ్యులకు కూడా సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఈఈలు రామ్మోహన్‌రెడ్డి, నారాయణ, డీఈలు షఖూర్, లక్ష్మీనరసింహులు, సుధారాణి, లక్ష్మి కాంతరావు, ఏఈలు మహదేవ ప్రసాద్, హేమచంద్ర పాల్గొన్నారు.

అలరించిన పాన్పుసీను

అనంతపురం టౌన్ : ఏపీ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో శ్రీ కృష్ణదేవరాయ నాటక కళాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పౌరాణిక నాటకోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం కూడేరు మండలంలోని అరవకూరు గ్రామంలో నిర్వహించిన శ్రీకృష్ణరాయభారం నాటకంలోని పాన్పుసీను ఘట్టం వీక్షకులన విశేషంగా అలరించింది. నాటకంలో శ్రీకృష్ణుడుగా గోపాలరెడ్డి, అర్జునుడుగా శ్రీరాములు, దుర్యోధనుడుగా నరేష్ తమదైన నటనతో వీక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు నరసింహులు, మలరాయుడు, మలోబులన్న, శ్రీ కృష్ణదేవరాయ నాటక కళాసమితి ప్రధానకార్యదర్శి మస్తాన్‌వలి పాల్గొన్నారు.



పాన్పుసీనులోని ఓ ఘట్టం

దేవుడి దయ వుంటే అన్నీ వున్నట్లే : ఎమ్మెల్సీ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శమంతకమణి

అనంతపురం టౌన్ : దేవుడి దయ వున్నపుడు మనకు అన్నీ వున్నట్లేనని ఎమ్మెల్సీ శమంతకమణి అన్నారు. బైబిల్ మిషన్ నిర్వాహకుడు రెవరెండ్ శామ్యూల్‌కిరణ్ సహకారంతో జిల్లాకేంద్రంలో టీవీ టవర్ సమీపంలో గల బైబిల్‌మిషన్ స్వస్థతశాలనందు మంగళవారం మిషన్ రాయలసీమ డైరెక్టర్ రెవరెండ్ బండెలరాజు అధ్యక్షతన తైలాభిషేక పండుగను నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ శమంతకమణితోపాటు మిషన్ రాష్ట్ర కార్యదర్శి శాంతరాజు, శిలువయమ్మ దంపతులు, పాస్టర్లసంఘం జిల్లా అధ్యక్షుడు మోజస్ అనిల్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ శమంతకమణి మాట్లాడుతూ... మారుతున్న కాలానుగుణంగా టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా ప్రతిఒక్కరిలోనూ దేవునిపట్ల విశ్వాసం, భక్తిభావాలుండాలన్నారు. అపుడే చేసే ప్రతి పనిలోనూ విజయాన్ని చేరుకోగలమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా రాజకీయంలో తాను ఈ స్థాయిలో రాణించడానికి, తన కూతురు యామినీబాల ఎమ్మెల్యే, విప్‌గా కొనసాగడానికి కారణం దేవునిదయేనన్నారు. అనంతరం మరో ముఖ్య అతిథి శాంతరాజు దైవసందేశాన్నిచ్చారు. అనంతరం పలువురు పాస్టర్లకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో రాయలసీమ నాలుగు జిల్లాల నుంచి హాజరైన పాస్టర్లు ప్రభాకర్, దేవరాజు, సుధాకర్, లూకాబాబు, ప్రేమ్ పాల్, మేరియమ్మ పాల్గొన్నారు.

లాడ్జ్‌లు, బస్టాండ్‌లో తనిఖీ

అనంతపురం, ఆంధ్రజ్యోతి: నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోగల లాడ్జ్‌లను త్రీ-టౌన్ పోలీసులు మంగళవారం రాత్రి ఆకస్మి తనిఖీ చేశారు. సీఐ మురళీకృష్ణ, ఎస్‌ఐ జయపాల్‌రెడ్డిలు సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. బస్టాండ్‌లో దుకాణాలకు సీసీ కెమరాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అదే విధంగా లాడ్జ్‌లు తనిఖీచేసి రికార్డులను పరిశీలించారు. లాడ్జ్‌లకు వచ్చే కస్టమర్ల వివరాలను తప్పని సరిగా నమోదు చేయాలని సూచించారు. అపరిచితులు ఎవరైనా వస్తే పిర్యాదుచేయాలని ఆదేశించారు.

వాహనాలు తనిఖీ..

నగరంలో పలు ప్రాంతల్లో త్రీ-టౌన్ పోలీసులు వాహనాలు తనిఖీ చేపట్టారు. సీఐ మురళీకృష్ణ, ఎస్‌ఐ జయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి ఆధార పత్రాలు లేని 16 వాహనాలపై రూ. 2100 జరిమాన వసూలు చేశారు.

రాఘవేంద్రస్వామికి కనక మహాపూజ

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీలోగల రాఘవేంద్రస్వామి దేవాలయంలో 346వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం స్వామి వారికి కనకమహాపూజ, పాదపూజను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేంద్రుడ్ని వివిధ పూలతో భక్తులు అర్చకులు అలంకరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిర్మాల్యవిసర్జన, అష్టోత్తర పారాయణ, సహితక్షారాభిషేకం, పంచామృతాభిషేకం, తులసిఅర్చన, స్వస్తివాచనం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సుజాత, జయకుమార్‌లచే సంగీత కార్యక్రమం, శృతి, శ్రావ్యలచే కర్నాటక శాస్త్రీయ సంగీతం, శరిధి, వారధి, నృత్యప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. అనంతరం పల్లకిసేవలో స్వామివారిని ఊరేగించారు. అనంతరం అన్నదాన కార్యక్రం చేపట్టారు.

మంచి ఉత్తీర్ణత సాధించండి
డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

ధర్మవరంఅర్బన్: గత ఏడాది కంటే ఈ ఏడాది మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్ విద్యార్థులకు సూచించారు. స్థానిక తారకరామాపురంలోని కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం సీనియర్ విద్యార్థులు ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ అనంతరం విద్యార్థులు నిర్వహించినడ్యాన్స్‌లు, నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ చాంద్‌బాషా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు క్రిష్ణయ్య, శివప్రసాద్, రఘురామమూర్తి, అధ్యాపకులు విశ్వనాథరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శశాంకమౌళి, పుష్పావతమ్మ, ఆదినారాయణ, శ్రీరాం, జీవన్‌కుమార్, షామీర్‌బాషా, కిరణ్, ఖాదర్‌వలి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

ముదిగుబ్బ: ఎస్సీ వర్గీకరణను వెంటనే చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. పదిరోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టి అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి ఏబీసీడీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటప్ప, రంగప్ప, ఓబిలేశు, కుళ్లాయప్ప, ఆదినారాయణ, నాగమ్మ, ఉత్తన్న, ఓబిలేశు తదితరులు పాల్గొన్నారు.

పొలిమేరలో రాళ్ల తరలింపు

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లి పొలిమేరల్లో ఉన్న కరువురాళ్లను మాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రాక్టర్లను ఏర్పాటు చేసి వాటిని తరలించారు. పక్కగ్రామాల రైతులు, ప్రజలు వర్షలు రాకపోవడంతో కరువురాళ్లను ఊరి బయటకు తెచ్చి వేస్తారు. వాటిని మాజీ ఎంపీపీ జక్కంపూటి ఆధ్వర్యంలో బత్తలపల్లి పొలిమేరల నుంచి వేరొక గ్రామ పొలిమేరలో వేశారు. ఈ కార్యక్రమంలో సోము, నారాయణస్వామి, దొర, నాగరాజు, ఓబులేశు, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై సర్వే

ముదిగుబ్బ: మండలంలోని గ్రామాల్లో యుద్ధ ప్రాతిపదికన వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించడానికి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఒక్కో మండలస్థాయి అధికారికి రెండు పంచాయతీలను కేటాయించడంతో ఆయా గ్రామాలకు వెళ్లి అర్హులను గుర్తించి వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాధవరెడ్డి, ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్‌డీ బోయేజ్‌బాబు, ఎంఈఓ సుధాకర్‌నాయక్, ఏపీఓలు కిరణ్, యర్రమ్మ, ఏపీఎం రవి తదితరులు తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లి వీటిపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం స్వచ్ఛభారత్‌లో భాగంగా వీటిని నిర్మిస్తోందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

గ్రామాభివృద్ధిపై అధికారుల సమీక్ష

ముదిగుబ్బ: గ్రామాభివృద్ధి పనులపై అధికారులు మంగళవారం సమీక్ష నిర్వహించారు. ముదిగుబ్బ పాతవూరిలో ఎన్టీఆర్ సుజల స్రవంతి, మోడల్ పాఠశాల, సీసీ.రోడ్లు తదితర వాటిపై చర్చించారు. వీటిని ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణకు నివేదిక అందజేస్తామని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.నారాయణస్వామి, తుమ్మల సూరి, కోట్ల సునిల్, చికెన్ తిరుపాలు, దండు శ్యాము, వెంకటపతి, శీనా, కేశవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరువు మండలాల్లో సీఎం పర్యటించాలి
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

బత్తలపల్లి: రాష్ట్రంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే కరువుజిల్లా అనంతలో కరువు తాండవం చేస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా కరువు మండలాల్లో సీఎం చంద్రబాబు పర్యటించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రమైన బత్తలపల్లి సమీపంలోని వేరుశనగ పొలాలను రామకృష్ణ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కరువు తాండవం చేస్తోందని, అనంతజిల్లాలో మరీ దారుణంగా ఉందన్నారు. కావున కరువు మండలాల్లో పర్యటించాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు, నంద్యాలపై దృష్టి పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న 267 కరువు మండలాల్లో తీవ్ర వర్షాభావం ఏర్పడిందన్నారు. కావున వెంటనే సీఎం పర్యటించి సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎప్పుడూ లేనంత భయానకరమైన కరువు రైతులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆల్మట్టిడ్యాం ఎత్తు పెంచినా నీరు రాదని, నాగార్జునసాగర్‌లో నీరు లేదు, తుంగభద్ర నుంచి నీరు వచ్చే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. కరువుతో అనంత రైతులు వలసలు వెళ్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ రైతుసంఘం నాయకులు నారాయణస్వామి, కాటమయ్య, చలపతి, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.


వేరుశనగను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోండి : టీఎన్‌ఎస్‌ఎఫ్

బత్తలపల్లి: మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఉన్న అన్ని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల నుంచి వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించకుండా, మౌలిక వసతులు కల్పించకుండా పాఠశాలలను నడుపుతున్నారని తెలిపారు. అలాంటి ప్రైవేటు పాఠశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు వెంటనే విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో తెలుగుయువత హరికుమార్, టీఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కప్పల జగదీశ్, ఎస్కేయూ టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు తారక్, శశికుమార్, మహేశ్, శివ, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు : ఎక్సైజ్ సీఐ


మద్యం నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ

ధర్మవరంఅర్బన్: పట్టణ, మండల పరిధిలో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ధర్మవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ నరసానాయుడు హెచ్చరించారు. ఈసందర్భంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న 24 మందిని ఎక్సైజ్ కార్యాలయానికి పిలిపించి సీఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని తహసీల్దార్ వద్ద హాజరుపరిచారు. 110 సీఆర్‌పీసీ సెక్షన్ కింద బైండోవర్ చేశారు. ఇంకొకసారి మద్యం అమ్ముతూ లేదా సరఫరా చేస్తూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

ధర్మవరంఅర్బన్: అంతర్జాతీయ కరాటే పోటీల్లో ధర్మవరంలోని బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి మెడల్స్ సాధించారని కరస్పాండెంట్ సీవీ శేషు, కరాటే మాస్టర్ పాల్తూరి హరిక్రిష్ణ తెలిపారు. మంగళవారం బ్రిలియంట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 5,6 తేదీలలో కర్ణాటకలోని కొప్పల్ జిల్లాలో జరిగిన 1వ ఇండో శ్రీలంక ఓపెన్ కరాటేఛాంపియన్ షిప్ 2017 పోటీల్లో పాఠశాల విద్యార్థులు కరాటేలో ప్రతిభ చూపి మెడల్స్ సాధించారన్నారు. కటాస్‌లో ఓంప్రకాశ్ ప్రతిభ చూపి గోల్డ్‌మెడల్ సాధించగా, గౌతమ్‌కుమార్‌రెడ్డి కమిటిలో 2వస్థానంలో, విజయ్‌కుమార్‌రెడ్డి తృతియ స్థానంలో నిలిచారన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను కరస్పాండెంట్, కరాటే మాస్టర్‌తోపాటు తల్లిదండ్రులు అభినందించారు.

కాకతీయ విద్యానికేతన్ విద్యార్థుల సత్తా

అంతర్జాతీయ కరాటేపోటీల్లో కాకతీయ విద్యానికేతన్ విద్యార్థిని లాస్య ప్రతిభ కనబరచినట్టు పాఠశాల ఫౌండర్ శెట్టిపి రామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కాకతీయ విద్యానికేతన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్నాటకలోని కొప్పల్‌జిల్లాలో ఈనెల 5,6 తేదీల్లో అంతర్జాతీయ 1వ ఇండో శ్రీలంక ఓపెన్ కరాటే ఛాంపియన్ షిఫ్‌లో ప్రతిభ కనబరచి రజితం మెడల్స్ సాధించిందన్నారు. కరాటే పోటీల్లో పాఠశాలలో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయస్థాయిలో రాణించిన లాస్యను ఫౌండర్‌తోపాటు కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలా జయచంద్రారెడ్డి, డైరెక్టర్ శెట్టిపి సూర్యప్రకాశ్‌రెడ్డి, శెట్టిపి పద్మ, ఉపాధ్యాయులు అభినందించారు.




ప్రతిభ కనబరచిన బ్రిలియంట్, కాకతీయ పాఠశాలల విద్యార్థులతో ఉపాధ్యాయులు

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బుధవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్నారు. స్థానికంగా పలు శుభకార్యాల్లో పాల్గొంటారు. అనంతరం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఉంటూ ప్రజాసమస్యలు స్వీకరిస్తారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 60, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్దార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** రాధా, **లక్ష్మీచక్రవర్తి:** వైశాఖ, **వరలక్ష్మి:** డీజే, **విజయలక్ష్మి:** బాహుబలి-2, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద దండుపాళ్యం-2, నక్షత్రం

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

నేత్రదానంతో మరొకరికి చూపు

ధర్మవరంఅర్బన్: మరణానంతరం ఎందుకూ పనికిరాని నేత్రాలను దానం చేసిమరో ఇద్దరికి వెలుగులు నింపాడు పట్టణంలోని శ్రీదేవి థియోటర్ సమీపంలో ఉన్న జూజూరు వెంకటరమణ (63). ఈయన మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న యువర్స్ ఫౌండేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వైకేశ్రీనివాసులు, బండ్లపల్లి రంగానాథం, సభ్యులు మృతుడు కుటుంబసభ్యులు లక్ష్మీ, విజయ, జ్యోతిలకు నేత్రదానంపై అవగాహన కల్పించారు. వారి అంగీకారంతో అనంతపురం బాలాజీ ఐకేర్ ఆస్పత్రి వైద్యులు సికిందర్, స్థానిక సుబ్బారావులుశస్త్రచికిత్సలు నిర్వహించిన నేత్రాలను భద్రపరిచారు. నేత్రదానం చేయాలనుకున్నవారు 9441184004, 9440683100 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు పోలా ప్రభాకర్, చాంద్‌బాషా, కోటేశ్వరరావు, వాసుదేవుడు పాల్గొన్నారు.

రాంనగర్ సబ్‌స్టేషన్‌లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

ధర్మవరంఅర్బన్: విద్యుత్ వినియోగదారుల కోసం రాంనగర్ సబ్‌స్టేషన్‌లో బిల్లులు చెల్లించడానికి ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్టు ట్రాన్స్‌కోఏడీ వెంకట రమేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఈ కౌంటర్‌లో బిల్లులు చెల్లించాలన్నారు.

చేనేతలను విస్మరిస్తున్న ప్రభుత్వాలు : కేతిరెడ్డి

ధర్మవరంఅర్బన్: ఎన్నికలలో చేనేతలకు అనేక హామీల్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేడు చేనేతలను విస్మరిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. చేనేత కార్మికులకు పెండింగ్‌లో శిల్క్‌రాయితీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సిరికల్చర్ కార్యాలయం ఎదుట మంగళవారం వామపక్షాల నాయకులు, చేనేత కార్మికులు, వైసీపీ కార్యకర్తలతో కలిసి భారీ ఎత్తున మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చేనేతలకు ఇచ్చిన హామీలను అమలుచేయకపోగా చేనేత పరిశ్రమపై జీఎస్టీని విధించి మరింత కుంగదీస్తున్నారని ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు చందమూరి నారాయణరెడ్డి, కుళ్లాయప్ప, బీరే ఎర్రిస్వామి, గుర్రంశీన, బాలాజి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటేశ్, సాయికుమార్, బాషా, పెద్దన్న, దేవరకొండ రమేశ్, చౌడప్ప, ఈశ్వర్‌రెడ్డి, సాధిక్, అస్లాం, అక్బర్‌ఖాన్, వామపక్షాల నాయకులు బైముతక రమణ, జంగాలపల్లిపెద్దన్న, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు బ్రెడ్ల పంపిణీ

ధర్మవరంఅర్బన్: పట్టణంలోని దుర్గానగర్‌కు చెందిన బాబు, లక్ష్మీదంపతుల కుమార్తెత గ్రీష్మ 7వ జన్మదిన సందర్భంగా మండలంలోని గొట్లూరు అనాధాశ్రమంలోని వృద్ధులకు బ్రెడ్లు, 150కేజీల బియ్యంను అందించారు. అదే విధంగా ఆశ్రమానికి 150 కేజీల బియ్యం అందించారు.



వృద్ధులకు బ్రెడ్లను అందజేస్తున్న చిన్నారులు

చేనేతలను మభ్యపెట్టేందుకే వైసీపీ ధర్నా : టీడీపీ

ధర్మవరంఅర్బన్: చేనేతలను మభ్యపెట్టేందుకు వైసీపీ మహాధర్నా చేపట్టారని మార్కెట్‌యార్డ్‌చైర్మన్ కమతం కాటమయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చిప్పల మల్లి కార్జునలు విమర్శించారు. స్థానిక గాంధీనగర్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శిల్క్‌రాయితీ బిల్లుల కోసం వైసీపీ చేపట్టిన మహాధర్నా హాస్యాస్పదంగా ఉందన్నారు. చేనేతలకు అన్యాయం జరిగిందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్నారు. రాష్ట్రంలోనే చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాలని చేనేతకార్మికులకు శిల్క్‌రాయితీని పెంచాలని ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, ఎంపీ నిమ్మల కిష్టప్పలు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సీఎం స్పందించి రూ.600 నుంచి రూ.1000లకు పెంచారన్నారు. చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 25వేల చేనేత పింఛన్‌లను మంజూరు చేయడం జరిగిందని, అందులో ధర్మవరం పట్టణానికి 2,600 చేనేత ఫించన్‌లు ఇవ్వడానికి ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కృషి చేస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే శిల్క్‌రాయితీ, పింఛన్‌లు క్రమం తప్పకుండా ఇవ్వడం జరుగుతోందన్నారు. జిల్లాలోని తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు, ఉరవకొండ తదితర ప్రాంతాలలో శిల్క్‌రాయితీకి సంబంధించిన కొత్త పాసుపుస్తకాల విచారణలో భాగంగా చేనేత శిల్క్‌రాయితీ ఇవ్వడంలో కాస్తా ఆలస్యం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇనయ్‌తుల్లా, కెహెచ్‌ప్రకాశ్, శీలామూర్తి, బండారు రామాంజినేయులు, చింతా పురుషోత్తం, తలారి చంద్రమోహన్‌బాబు, బత్తల గంగాదర్, బత్తని నగేశ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు



పోస్టర్లను విడుదల చేస్తున్న డీఎస్పీ, సీఐలు

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

ఇన్‌చార్జ్ డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి

ధర్మవరంఅర్బన్: ఎవరైనా కళాశాలలో రోడ్లపై కానీ విద్యార్థినిపట్ల ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి హెచ్చరించారు.స్థానిక అర్బన్‌పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం 'ర్యాగింగ్ రాక్షసత్యం, టీజింగ్ శాడిజం-పాల్పడితే.. జీవితం అంధకారం' అనే పోస్టర్లను ఆయన సీఐలు హరినాథ్, శివరాముడులతో కలిసి విడుదల చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ...ముఖ్యంగా కళాశాలలు, పాఠశాలలు, ఆర్టీసీ బస్టాండ్, దేవాలయాల వద్ద, రోడ్లపై అమ్మాయిలను ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అంతేకాకుండా ర్యాగింగ్ చేసేవారికి ప్రోత్సహించే వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పోస్టర్లను కళాశాలలో, ప్రధాన కూడలిలో ఏర్పాటు చేస్తామన్నారు. కావున ఎవరైన ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడితే వెంటేనే 100 ఫోన్‌చేయాలన్నారు. అంతేకాకుండా 9989819191 నెంబర్‌కు వాట్సాప్ మెసేజ్ చేయాలన్నారు. అదే విధంగా పట్టణ సీఐ హరినాథ్ నెంబర్ 9440796831కు ఫోన్‌చేయాలన్నారు.

మీసేవ కేంద్రాల్లో ఇకపై

15 నిమిషాల్లోనే టైటిల్ డీడ్

ధర్మవరంఅర్బన్: రైతుల భూముల వివరాలకు సంబంధించిన టైటిల్ డీడ్‌లు, పట్టాదారుపాసు పుస్తకాలను ఇక నుంచి మీ సేవా కేంద్రాల ద్వారా అందుబాటులోకివచ్చాయి. ప్రభుత్వం రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టు తిరగకూడదన్న ప్రదాన ఉద్దేశ్యంతో మీ సేవా కేంద్రాల్లోనే 1బీ, అడంగల్‌తో పాటు పట్టాదారు పాసు పుస్తకాలు కూడా లభ్యమయ్యేలా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఆర్టీసీ బస్టాండ్ వెళ్లే రహదారిలో ఉన్న ఈశ్వర్ మీ సేవా కేంద్రంలో మంగళవారం రైతులకు టైటిల్‌డీడ్‌లను అందజేశారు. మీ సేవా కేంద్రాల ద్వారా 15నిమిషాల్లోనే రైతులకు టైటిల్‌డీడ్ అందజేస్తున్నారు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మీ సేవా కేంద్రాల ద్వారా టైటిల్‌లీడ్‌లు ఇవ్వడం సంతోషకరమని నిర్వాహకులు ఈశ్వర్ తెలిపారు.

ఒకే వ్యాక్సిన్‌తో రెండు వ్యాధులు దూరం : వైద్యాధికారి

ధర్మవరంఅర్బన్: మీజిల్స్-రుబెల్లా టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్ పేర్కొన్నారు. పట్టణంలోని దుర్గానగర్, కొత్తపేట,సుందరయ్యనగర్ పాఠశాలలో విద్యార్థులకు ఆయన ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..9నెలల నుండి 15ఏళ్లలోపు పిల్లలందరూ తప్పని సరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. అంతే కాకుండా బాలబాలికలు రోగాల బారిన పడకుండా వారికి రోగనిరోధకశక్తి పెరిగి సీజనల్ వ్యాధులు రావన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమామహేశ్వరి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ముదిగుబ్బ: ఒక్క టీకాతో రెండువ్యాధులు దూరం అనే నినాదంతో గ్రామాల్లో ప్రజలకు ఎంఆర్ టీకాపై అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ కృష్ణయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జమీల్‌అహ్మద్, ఎంపీహెచ్‌ఈఓలు సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు, వేణు, సూపర్ వైజర్లు జగదీశ్, చిన్నబాల, ప్రేమలత, ఓబుళ మ్మ, ఏఎన్‌ఎంలు శ్రీలక్ష్మి, గౌరమ్మ, ప్రభావతి పాల్గొన్నారు.



వ్యాక్సిన్ వివరాలు తెలుసుకుంటున్న అధికారి

గణితశాస్త్ర విభాగంలో పరిశోధనలకు పస్రాద్‌కు డాక్టరేట్

ఎస్కేయూ: రాయలసీమ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగంలో పరిశోధనకుగానూ ప్రసాద్‌కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆయన డా. పి. రవీంద్రనాథ్ పర్యవేక్షణలో ఎఫెక్ట్ ఆఫ్ హాల్ కరెంట్ ఆన్‌ది కనెక్టివ్ హీట్ ట్రాన్స్‌ఫర్ ఇన్ చానల్స్ విత్ హీట్ సోర్సెస్ అండ్ రేడియేషన్ ఎఫెక్ట్ అనే అంశంపై పరిశోధనలకుగానూ ప్రసాద్‌కు డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. ఈయన రచించిన పలు జర్నల్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచురించబడ్డాయి.

ఎస్సీలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

ధర్మవరంఅర్బన్: ఎస్సీవర్గీకరణ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బూదెప్ప ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు అధికారం చేపట్టాక ఎస్సీ వర్గీకరణ చేస్తాననిహామీ ఇచ్చి ఆ హామీని మరచిపోయారన్నారు. 24 ఏళ్లగా ఎస్సీవర్గీకరణ కోసం పోరాటాలు సాగిస్తున్నా పాలకులు పట్టించుకోలేదన్నారు. అనంతరం తహసీల్దార్ మహబూబ్‌బాషాకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామాంజినేయులు, నరసింహ, నాగరాజు, వీరయ్య, బయన్న, యాదగిరి, దాము తదితరులు పాల్గొన్నారు.

రాయలపాలనే భేష్



రాయల విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

ధర్మవరంఅర్బన్: శ్రీకృష్ణదేవరాయల పాలనలో ప్రజలు సుభీక్షంగా ఉండేవారని, అలాంటి పాలన రావాలని యువసేన నాయకుడు ఇటికింటి మహేశ్ పేర్కొన్నారు. యువసేన ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల పట్టాభిషేక దినోత్సవం సందర్భంగా యువసేన నాయకులు మంగళవారం సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం రాయలపాలన గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా కార్యదర్శులు సాయినాథ్, ఇనయ్‌తుల్లా, ఏపీఎస్‌ఎప్ జిల్లా కార్యదర్శి మహేశ్, ఎస్‌ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, సాయి, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు నరసింహమూర్తి, ఏపీఎస్‌ఎఫ్ డివిజన్‌కార్యదర్శి గుర్రప్ప, శ్రీనివాసగౌడ్, ఆకుల మనోహర్, అశోక్, బద్రి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సలహాలు పాటిస్తే అధిక దిగుబడులు: ఏఈఓ

హిందూపురం టౌన్: వ్యవసాయాధికారులు సూచనలు పాటిస్తే పంటలు అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. మంగళవారం మణేసముద్రం వద్ద పొలం పిలుస్తుందిరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ శంకర్‌ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయాధికారులు సూచించే విధంగా పంటలు సాగుచేయాలన్నారు.సేంద్రియ పద్ధతిలో పంట సాగుచేస్తే అధిక దిగుబడులు సాధించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు

కూర్చునేందుకు చోటులేదు..

ఇదీ ఈఎస్‌ఐ వైద్యశాల తీరు.. దశాబ్దాలు గడుస్తున్నా అద్దె గదిలోనే.. ఒకే గతిలో రెండు డిస్పెన్సరీలు..

హిందూపురం: పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, ప్రైవేటు సంస్థలలో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల కుటుంబీకుల వైద్యం కోసం ఏర్పాటు చేసిన ఈఎస్‌ఐ (ప్రభుత్వ కార్మికుల బీమా వైద్యశాల) అసౌకర్యాల మధ్య కొనసాగించాల్సి వస్తుంది. హిందూపురం ప్రాంతంలో పారిశ్రామికవాడతో పాటు కార్మికులు అధికంగా ఉండడంతో 35ఏళ్ల కిందటే హిందూపురం, కొట్నూరులో ప్రభుత్వ కార్మికుల బీమా వైద్యశాలలను ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రికి పక్కా భవనం లేకపోవడంతో హిందూపురంలోని ఆజాద్‌నగర్‌లో ఓ అద్దె భవనంలో నేటికి నిర్వహిస్తున్నారు. ఇటీవల హిందూపురం ప్రాంతానికి పారిశ్రమలు భారీగా రాకతో 3-4 ఏళ్ల నుంచి ఆసుపత్రికి కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలు వైద్యం కోసం ప్రతి రోజు వందల సంఖ్యలో వస్తున్నారు. వారంలో ప్రతి రోజు వందకు పైగా రోగులు వస్తుండగా సోమ, శనివారాలు 150 మందికి పైగా వైద్యం కోసం వస్తుంటారు. ఒకే భవనంలో రెండు సెంటర్లు నిర్వహించడమే కాక ఒకే గదిలో ఇద్దరు వైద్యులు చికిత్సలు అందిస్తుంటారు. ఆసుపత్రులు ప్రారంభమై ఏళ్లకుపైగా గుడిస్తున్న అద్దె భవనంలోనే ఆసుపత్రులు నిర్వహిస్తుండడంతో అసౌకర్యాల మధ్య రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించాల్సి వస్తుంది. ఇటీవల పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ఆసుపత్రి అభివృద్ధి, ఖాళీలు భర్తీ జరుగకపోవడంతో ప్రైవేటు సెక్టార్‌లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు నాణ్యమైన అందలేకపోతోందన్న విమర్శలున్నాయి. ఇటీవల ప్రైవేటు సెక్టార్‌లో ఈఎస్‌ఐ బీమా కింద 25వేల మంది కార్మికులు నమోదు చేసుకున్న మరి కొంత మంది ముందుకు వస్తున్నారు. ఇందులో పదివేల మందికిపైగా కార్మికులు, ఉద్యోగులు కుటుంబాలు ప్రభుత్వ కార్మికుల బీమా ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్నట్లు గణంకాలు చెబుతున్నాయి.



ఈఎస్‌ఐ ఆసుపత్రి, రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు

ఒకే భవనంలో రెండు డిస్పెన్సరీలు

హిందూపురం ప్రాంతంలో వేల మంది కార్మికులు ఉండడం, వారితో పాటు వారి కుటుంబ సభ్యులను కలిపితే లక్షలకు చేరుకుంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రెండు కార్మిక బీమా వైద్య కేంద్రాలను మంజూరు చేయగా ప్రస్తుతం రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంది. ఇక్కడ పక్కా భవనం లేకపోవడంతో అద్దె భవనంలోనే ఈఎస్‌ఐ ఆసుపత్రులు కొనసాగిస్తున్నారు. దీంతో పాటు ఒకే అద్దె భవనంలోనే హిందూపురం, కొట్నూరు డిస్పెన్సరీలను నిర్వహిస్తున్నారు. హిందూపురం డిస్పెన్సరీ కింద ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక కాంట్రాక్ట్ వైద్యుడు పనిచేస్తున్నారు. అలాగే ఎంఎన్ఓ, స్వీపర్, నైట్‌వాచ్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కొట్నూరు డిస్పెన్సరీ కింద స్వీపర్, ఫార్మసిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒకే భవనంలో నిర్వహించడం వల్ల ల్యాబ్, మందు దుకాణం, స్టాక్ పాయింట్‌తో పాటు ఒకే గదిలో బెంచీకి అటు వైపు ఒక డిస్పెన్సరీ, ఇటు వైపు ఒక డిస్పెన్సరీ లాగా వైద్యులు రోగులకు వైద్యచికిత్సలు అందిస్తున్నారు. భవనం చిన్నది కావడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు కూర్చుకునేందుకు చిన్న గది కావడంతో క్యూలైన్‌లో నిలబడే వైద్య సేవలు చేయించుకోవాలి. ఆధునాతమైన ల్యాబ్ సౌకర్యం లేకపోవడంతో కొన్ని వ్యాధి నిర్ధారణకు బయట చేయించుకోవాల్సి వస్తోంది. భవనం చాలా ఏళ్ల కిందట నిర్మాణం కావడంతో ఇటీవలే పైకప్పుమరమ్మతులు చేశారు. ఇరుకు కాలనీలో ఆసుపత్రి నిర్వహణ వల్ల వైద్యం కోసం వచ్చే కార్మికుల, ఉద్యోగుల కుటుంబాలు ఆసుపత్రిని వెతుకోవాల్సివస్తోంది.

స్థలం కోసం వెతుకులాట

హిందూపురం, కోట్నూరు ఈఎస్‌ఐ ఆసుపత్రులకు స్థాయిని పెంచుతూ 30పడకల ఆసుపత్రి పక్కా భవనం నిర్మాణంకు కేంద్ర కార్మిక శాఖ నెల కిందట జారీ చేసింది. ఈ ఆసుపత్రి నిర్మాణంకు భూమి కావాలని ఆ శాఖ కోరగా ఆటోనగర్‌లో 12 సెంట్లు ఇచ్చేందుకు ఏపీఐఐసీ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఆసుపత్రి స్థాయి పెరిగే అవకాశాలు ఉన్నాయి కనీసం రెండు ఎకరాలు కావాలని ఆ శాఖ కోరుతుంది. హిందూపురం పట్టణ సమీపంలో అవసరమైన భూములు అందుబాటులో లేకపోవడంతో పలుచోట్ల పరిశీలంచాల్సి వస్తోంది. భూమి కేటాయించకపోతే ఈ ఆసుపత్రి పక్కకు తరలిపోయే అవకాశాలు ఉన్నాయంటూ కార్మికులు అంటున్నారు.




లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.260.00, (బైవోల్టిన్) 320.00,గరిష్ఠం(సీబీ)365.00,(బైవోల్టిన్) 471.00, సగటు (సీబీ) 328.00, (బైవోల్టిన్) 406.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నక్షత్రం -2, **విష్ణు** - ఫిదా, **గురునాథ్**- గౌతమ్‌నంద, **అమృత్** - జబ్ హరీ మీట్ సెజల్
లక్ష్మి - దువ్వాడ జగన్నాథం, **బాలాజీ** - స్పైడర్‌మెన్

కారు బోల్తా: తప్పిన ప్రమాదం

చిలమత్తూరు : బళ్లారి నుంచి బెంగళూరుకు వెళ్తున్న ఇన్నోవా కారు మండలంలోని కంబాలపల్లి క్రాస్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం అర్థరాత్రి అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ఎయిర్‌బ్యాగ్స్ ఓపెన్ కావడంతో ప్రమాదం తప్పింది. ఒక వ్యక్తి స్వల్పంగా గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనలో కారు పాక్షికంగా దెబ్బతింది.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

లేపాక్షి : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని విద్యార్థులకు మంగళవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగరాజునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొని దేశ భవిష్యత్తుపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

కస్తూర్బా పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి

లేపాక్షి : స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సర్పంచ్ జయప్ప స్పందించి ప్రతి రోజూ రెండు ట్యాంకర్ల నీటిని అందజేసేందుకు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ నిండిపోయి పైపుల ద్వారా దుర్వాసన వెదజల్లుతుండటంతో విద్యార్థినులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లతో మాట్లాడి రూ.7500కు శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకున్నారు. అంతేకాక సంపుల్లోని నీరు ట్యాంక్‌లో చేరేందుకు మోటారు ఏర్పాటు చేశారు. విద్యార్థినులు, సిబ్బంది సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై గ్రామసభ

పరిగి : వ్యవక్తిగత మరుగుదొడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఇటీవల కొడిగెనహళ్లి గ్రామానికి వ్యక్తిగత మరుగుదొడ్లను మంజూరు చేసింది. అయితే వాటి నిర్మాణం ఆలస్యం అవుతుండటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్మాణాలు వేగవంతం చేసేందుకు అధికారులు కొడిగెనహళ్లి గ్రామంలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1365 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయగా అందులో 584 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. వాటిలో కేవలం 116 జియో ట్యాగింగ్ పూర్తికాగా మరో 104 జియో ట్యాగింగ్ చేయాల్సి ఉంది. అయితే మరో 800కుపైగా దరఖాస్తులకు సంబంధిం చి సరైన సమాచారం లేకపోవడంవల్ల వాటిని ఆమోదించలేక పోయినట్లు అధికారులు తెలిపారు. వాటికి సంబంధించిన దరఖాస్తుదారులు వెంటనే ఆధార్‌కార్డు, రేషన్‌కార్డులను సంబంధిత అధికారులకు వెంటనే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ బాలమునయ్య, సర్పంచ్ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతులు


బహుమతులతో పాడి రైతులు

లేపాక్షి: హెరిటేజ్ డెయిరీ ఆధ్వర్యంలో కంచిసముద్రం, మైదుగోళం గ్రామ పాడిరైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. హెరిటేజ్ సిబ్బంది మాట్లాడుతూ రైతు సంక్షేమ నిధి ద్వారా రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని అలాగే పాడి రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తామన్నారు. నాణ్యమైన దాణాను మా సంస్థ ద్వారా అందజేస్తామని తెలిపారు. బ్యాంకర్లు పాడి రైతులకు రుణాలు అందించేందుకు ముందుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్, ఐఓబీ బ్యాంక్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆర్డీటీ గృహాల పరిశీలన

లేపాక్షి : ఆర్డీటీవారు నిర్మించిన గృహాలను మంగళవారం స్పెయిన్ దేశస్థుల బృందం పరిశీలించింది. మండల పరిధిలోని నాయనపల్లిలో 27గృహాలను నిర్మించింది. వీటిని స్పెయిన్ దేశస్థులు పరిశీలించారు.

సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించాలని వినతి

హిందూపురం టౌన్: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో మౌళిక సదుపాయాలు కల్పించే విధంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యను కోరారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో వీరయ్యతో విద్యార్థి సంఘాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా అభిసేక్, రవి, మాట్లాడుతూ వసతిగృహాల్లో సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించి విద్యార్థినుల సమస్య పరిష్కరించాలన్నారు. 2005 విద్యాహక్కు చట్టాన్ని అమలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏఎన్ఎం కళాశాలలో ఫ్రెషర్స్‌డే

పరిగి : కొడిగెనహళ్లి గ్రామంలోని ఏఎన్ఎం లింగణ్ణ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో మంగళవారం ఫ్రెషర్స్‌డేను కార్యక్రమాన్ని హుషారుగా జరుపుకున్నారు. కళాశాల సమావేశ భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు తిప్పేస్వామి, కరస్పాండెంట్ కేటీ శ్రీధర్, తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ బాలమునయ్య, కవి జయచంద్ర, రాజగోపాల్‌రావు, డీవీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

వారు మాట్లాడుతూ కళాశాలలో ఫ్రెషర్స్‌డే నిర్వహించుకోవడం విద్యార్థులమధ్య అవినాభావ సంబంధం ఏర్పడుతుందని ఒకరికొకరు పరిచయం చేసుకుని విద్యాభివృద్ధిలో తోడ్పడేందుకు సహాయపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ చాంద్‌బాషా, ఫణీంద్రబాబు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో వనం-మనం

సేవామందిరంలోని ఏఎం లింగణ్ణ జూనియర్ కళాశాలలో మంగళవారం వనం మనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో 300కుపైగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి, ఎంపీడీఓ బాలమునయ్య, తహసీల్దార్ సుబ్బారెడ్డి, కేటీ శ్రీధర్, ఎంఈఓ లక్ష్మీదేవమ్మ, సర్పంచ్ కిష్టప్ప, డీవీ రమణ, రాజగోపాల్‌రావు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో వన చైతన్యం రావాలన్నారు. విద్యార్థులు స్పందించి ప్రతి గ్రామంలోనూ మొక్కలు పెంచేందుకు చైతన్యపరచాల్సిన బాధ్యత ఉందన్నారు.

దరఖాస్తు గడువు పొడిగింపు

హిందూపురం టౌన్: డా.బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో డిగ్రీ, పీసీ కోర్సులకు దరఖాస్తు చేసుకునేవారికి గడువు పొడిగించినట్లు కోఆర్డినేటర్ బోజప్ప తెలిపారు.

డిగ్రీ, పీజీ కోర్సులకు దరఖాస్తు చేసుకునేవారికి ఈనెల 24వరకు అవకాశం కల్పించారు. ఈ విద్యా సంవత్సరం నుంచి యూజీసీ గైడ్‌లెన్స్ ప్రకారం సీబీసీఎస్ అమలు పరచడం జరుగుతుందన్నారు. ఈ విధానంవల్ల విద్యార్థులు మంచి అవగాహన పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు.

కబ్జాలు.. అక్రమ నిర్మాణాలు..

పురంలో రోజురోజుకీ పెరిగిపోతున్నా పట్టించుకోని అధికారులు

హిందూపురం అర్బన్: పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది. ఇక్కడ పారిశ్రామికవాడ ఉండడం, పక్కనే కర్ణాటక రాష్ట్రం ఉండడంతో ఎంతో మంది ఇక్కడ స్థిరనివాసం, వ్యాపారాలు చేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలో అద్దె ఇళ్లకు, వ్యాపారాలకు సముదాయాలు అవసరం ఉండడంతో అడ్డు అదుపు లేకుండా అక్రమ కట్టడాలు, భవనాల నిర్మాణాలు వేగంగా పుంజుకుంటున్నాయి. భవన నిర్మాణం చేపట్టాలంటే ముందుగా నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ అప్రూవల్, మున్సిపల్ శాఖ అనుమతులు తప్పనిసరి. అయితే ఇవేమి తమకు అవసరం లేదన్నట్లు కొంతమంది ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా భవనాల నిర్మాణాలకు అనుమతులను ఇచ్చే ఏర్పాటును ప్రవేశపెట్టింది. దీంతో ఆన్‌లైన్‌లో చూపించే స్థల పరిధి ఒక రకంగా, నిర్మాణం చేపట్టే స్థల పరిధి మరోరకంగా ఉంటున్నాయి. అధికారులు పర్యవేక్షణకు వెళ్లినప్పుడు తమకు అనుమతులు ఉన్నాయని కాగితాలు చూపుతున్నారు. అయితే కాగితాల్లో చూపించిన కొలతల ప్రకారం కాకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎవరైనా మునిసిపల్ శాఖకు ఫిర్యాదులు చేస్తే తప్ప ఆశాఖ అధికారులు పూర్తి విచారణ చేయడంలో విఫలమవుతున్నారు. ఈ నేపథ్యంలో హిందూపురం ప్రాంతంలో పలుచోట్ల ఇ లాంటి భవనాలు నిర్మాణాలు చేపడడమే కాకుండా ప్ర భుత్వ స్థలాలను ఆక్రమించుకుని తమ సొంతమైనట్లు కంచెలు కూడా ఏర్పాటు చేసుకుంటున్నారు. అధికారులకు అక్రమ కట్టడాలపై ఫిర్యాదులు అందినా వాటిని తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ఆ శాఖలోని కొంతమంది సిబ్బందే బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

అక్రమ కట్టడాలపై నోటీసులు ఇస్తున్నాం
- విశ్వనాథ్, మునిసిపల్ కమిషనర్

అక్రమ కట్టడాలు జరుగుతున్నట్లు తమకు సమాచారం అందిన వెంటనే నోటీసులు ఇస్తున్నాం. వరుసగా మూడు నోటీసులు పంపిస్తాం ఆ తరువాత కూడా స్పందించకపోతే తొలగించే ఏర్పాట్లు చేస్తున్నాం. టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో టీపీఓతో పాటు ఆరుమంది సిబ్బంది ఉండాలి. టీపీఓ జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుంది. దీంతో కాస్త ఆలస్యం జరుగుతున్న విషయం వాస్తవమే. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నట్లు తమకు అందిన ఫిర్యాదుల్లో కొన్నింటిని వెంటనే స్వాధీనం చేసుకోవడమే కాకుండా ఆక్రమణలు చేస్తున్న వ్యక్తులపై కేసులు కూడా నమోదు చేయిస్తామన్నారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను ఎప్పటికైనా ముప్పు తప్పదు. మునిసిపల్ అధికారులతో పాటు అహుడా అధికారులు రంగంలోకి దిగారు. నిబంధనలు పక్కాగా ఉంచుకోకపోతే నిర్మాణదారులకే తీవ్ర నష్టం ఉంటుంది.



ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని కంచె వేసుకున్న దృశ్యం

పేదలందరికీ పక్కా ఇళ్లు: ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

చిలమత్తూరు: పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడమే తెలుగుదేశం లక్ష్యమని ఎంపీపీ నౌజియాబాను పేర్కొన్నారు. ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకంలో భాగంగా లబ్దిదారుల ఎంపిక నిమిత్తం మండలంలోని చిలమత్తూరు, సోమఘట్ట, మరుసలపల్లి గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. చిలమత్తూరు బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సర్పంచ్ శ్రీకళ, ఎంపీడీఓ శివానందనాయక్, టీడీపీ నాయకులు అన్సార్‌అహ్మద్, నందీశ్, అశ్వర్థప్ప, సోమశేఖర్, మన్సూర్‌అహ్మద్, ముద్దన్న తదితరులు పాల్గొన్నారు.

సెజ్ పరిహారం ఇప్పించండి

చిలమత్తూరు: మండలంలోని టేకులోడు వద్ద ఎస్సీజెడ్‌కు సేకరించిన భూమి పరిహారం చెల్లించడంలో తనకు అన్యాయం జరిగిందని గోరంట్ల మండలం రెడ్డిచెరువుపల్లి గ్రామానికి చెందిన అంజినప్ప ఆవేదన వ్యక్తం చేశారు. చిలమత్తూరు మండలంలోని టేకులోడు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 1/10లో 1/16లో మొత్తం 4.69ఎకరాలు తన తండ్రి, పినతండ్రి ఉమ్మడి ఆస్తిగా గతంలో డి పట్టా ఇచ్చిందన్నారు. తన పినతండ్రి చనిపోవడంతో పినతల్లి మంగమ్మ తనను మోసం చేసి ఉమ్మడి ఆస్తిపై పట్టా పాసుపుస్తకం తనపేరుపై చేయించుకుందన్నారు. దీంతో సెజ్ భూసేకరణలో భాగంగా మొత్తం పరిహారంను ఏపీఐఐసీ వారు తనపినతల్లి మంగమ్మపేరుపై మంజూరుచేశారన్నారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆయన మంగళవారం తహసీల్దార్ ఇబ్రహీంసాబ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఘనంగా వృద్ధుల దినోత్సవం

హిందూపురం టౌన్: ప్రపంచ వృద్ధ దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం సేవామందిరం వృద్ధాశ్రమంలో అక్షరా పాఠశాల విద్యార్థుల నడుమ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కిరణ్ వృద్ధుల ప్రాముఖ్యతపై వివరించారు. ప్రతి వ్యక్తికి వృద్ధాప్యం వస్తుందని, వృద్ధులను మనం చిన్న చూపు చూడరాదన్నారు. అంతేకాక తల్లిదండ్రులను గౌరవించి వృద్ధాప్యంలో వారిని బాగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వృద్ధులు, చిన్నారుల మధ్య ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

హిందూపురం టౌన్: పేదలు అనారోగ్యంబారిన పడి ఆర్థికంగా చికితిపోతున్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఎనిమిది మందికి రూ.6.20 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యం బారినపడి ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా చితికిపోకుండా ఆదుకోవడానికే సీఎం సహాయనిధి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ కిష్టప్ప, మాజీ కౌన్సిలర్ డీఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా నిలిస్తే అరెస్ట్ చేస్తారా..: సీఐటీయూ

హిందూపురం అర్బన్: బాధితులకు అండగా నిలిచి న్యాయంగా మాట్లాడితే అరెస్టు చేస్తారా అని సీఐటీయూ నాయకులు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన లక్ష్మీదేవి భర్త, బంధువులతో కలిసి మాట్లాడారు. పరిగి మండలం పుట్టగూర్లపల్లికి చెందిన లక్ష్మీదేవి సోమవారం అర్ధరాత్రి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో నే చనిపోయిందని ఈ విషయంపై బాధితుల తరపున నిలిచినందుకు రూరల్ ఎస్ఐ ఆంజనేయులు విచక్షణారహితంగా వ్యవహరించారని ఆవేదన చెందారు. ఈ మధ్యన ఎర్రజెండాలు ఎక్కువైనాయని దుర్భాషలాడటం సరికాదన్నారు. ఈ విషయంపై ఎస్పీని కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల పరిశ్రమలకు వెళ్తున్న మహిళలను ఆపి అవమానకరంగా మాట్లాడారని ఇలాంటి పద్దతులు మార్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, ప్రవీన్, రాము, నరసింహప్ప, నారాయణస్వా మి, రాజప్ప, నారాయణ, బాబు రామాంజి, ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిన లక్ష్మీదేవి భర్త భాస్కర్, పుట్టగూర్లపల్లి గ్రామస్థులు హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ నాయకులు, బాధితులు, గ్రామస్థులు

తుమ్మలకుంటపల్లిలో వైద్యశిబిరం

చిలమత్తూరు : మండలంలోని కోడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని దిగువ తుమ్మలకుంటపల్లిలో విషజ్వరాలు ప్రబలి పలువురు అస్వస్థతకు గురైన నేపథ్యంలో డాక్టర్ శ్రీకాంతి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మంగళవారం ఆ గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి రోగుల వివరాలు సేకరించి చికిత్సలు నిర్వహించారు. రోగుల రక్త నమూనా సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు.

రోగుల్లో డెంగీ లక్షణాలు..?

తుమ్మలకుంటపల్లిలో జ్వరాలబారిన పడిన కొంత మంది రోగుల్లో డెంగీ లక్షణాలు క నిపిస్తున్నాయి. రోగుల రక్తంలో ప్లేట్లేట్ కనిష్టస్థాయికి పడిపోతున్నాయి. కాగా అది డెంగీ ఎంతమాత్రం కాదని రోగుల రక్తంలో ప్లేట్లేట్లు తగ్గిపోవడానికి పలు కారణాలు ఉన్నాయని వైద్య ఆరోగ్య సిబ్బంది పేర్కొనడం విశేషం. మలేరియా నివారణ ఔషధాలు యాంటిబైటిక్ మాత్రలను ఎక్కువగా వాడటంవల్ల రోగుల రక్తంలో ప్లేట్లెట్లు క్షీణిస్తాయన్నారు.



వైద్యశిబిరం నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

చింత చెట్ల నరికివేత

పరిగి: బీచిగానిపల్లి పంచాయతీ పాత్రగానిపల్లి గ్రామంలోని రైతు అశ్వత్థప్ప పొలంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చింతచెట్లను నరికివేసినట్లు బాధితుడు తెలిపారు. సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు వాపోయాడు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నాడు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వెళ్లారు. తనకు న్యాయం చేయాలని బాధితుడు కోరాడు.

తల్లిపాలే శ్రేయస్కరం: సీడీపీఓ

చిలమత్తూరు: చంటి బిడ్డలకు తల్లిపాలే శ్రే యస్కరమని డబ్బాపాలు ఇవ్వడంవల్ల శారీరక ఎదుగుదల క్షీణిస్తుందని సీడీపీఓ నాగమల్లీశ్వరీ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిలమత్తూరులో మంగళవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ నౌజియా, డా.శ్రీకాంతి, తహసీల్దార్ ఇబ్రహీంసాబ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పద్మజ, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

వ్యక్తిగత మరుగుదొడ్లను సత్వరం పూర్తిచేయండి

చిలమత్తూరు: వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు సత్వరం పూర్తిచేయాలని తహసీల్దార్ ఇబ్రహీంసాబ్ పేర్కొన్నారు. నిర్మాణం పనుల్లో జాప్యం చేస్తే వాటి కాంట్రాక్ట్‌ను గ్రామైఖ్య సంఘాలకు అప్పగిస్తామని హెచ్చరించారు. మండలంలోని మరుసలపల్లి, కొడికొండ గ్రామాల్లో మంగళవారం ఐఎస్ఎల్ నిర్మాణంపై లబ్దిదారులు అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రామలక్ష్మమ్మ, వీఆర్ఓ పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని ముక్కడిపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం మున్సిపల్ వైస్‌చైర్మన్ జేపీకే రాము విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్ను లు, అట్టలు వితరణగా అందించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఇష్టపడి చదివితే జీవితంలో రాణించగలరని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయండి..: ఎంపీడీఓ

తనకల్లు: మండలంలోని కొక్కంటి, డీ.చెక్కవారిపల్లి, కొర్తికోట గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఎంపీడీఓ రమేష్‌బాబు, ఈఓఆర్‌డీ ఆదినారాయణ తదితరులు పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వెంటనే వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయాలని కోరారు. గ్రామంలో సమావేశాలను నిర్వహించారు. ఈ నెల 10 వ తేదీ లోగా మరుగుదొడ్లు అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులను గ్రామస్థులు మరుగుదొడ్ల నిర్మాణంలో శ్రద్ధ కనపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చేందుకు కసరత్తు

పార్నపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన కమిషనర్, కౌన్సిలర్లు.. పైప్‌లైన్ల మరమ్మతులకు చర్యలు

కదిరిటౌన్: మున్సిపాలిటీలో వారం రోజులుగా తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ సురయాభాను దృష్టికి కౌన్సిలర్లు తేవడంతో ఆమె వెంటనే స్పందించారు. మంగళవారం కడప జిల్లాలో ఉన్న పార్నపల్లి రిజర్వాయర్‌ను కమిషనర్ భవానీప్రసాద్, టీడీపీ, వైసీపీ కౌన్సిలర్లు సందర్శించారు. అక్కడ బోరు మోటర్లు, పైపులైన్‌లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్నపల్లి రిజర్వాయర్‌లో నీరు అడుగంటి పోవడంతో పాటు పైపులలో ఇసుక పేరుకుపోయి నీరు సరఫరా కావడం లేదు. దీని పై మున్సిపల్ కమిషనర్ రెండు రోజుల నుంచి జేసీబీల ద్వారా పైపులలో పేరుకుపోయిన ఇసుకను తొలగించారు. గతంలో కంటే 20 అడుగులు లోతుగా పైపులు ఏర్పాటు చేశామన్నారు. అక్కడ స్లైడర్, సాఫ్ట్, పంపు సరిగా పనిచేయక పోవడం వల్ల కూడా నీరు సరఫరా కావడం లేదన్నారు.


పార్నపల్లి రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న అధికారులు, కౌన్సిలర్లు

ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సురయాభాను రిజర్వాయర్ మధ్యలో సిస్టమ్స్ రూ. 3 లక్షలతో ఏర్పాటు చేసి అక్కడ నుంచి పైపుల ద్వారా నీరు సరఫరా అయ్యేలా చేస్తామన్నారు. ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ వెంకటరమణ, కౌన్సిలర్లు రాజశేఖర్ ఆచారీ, కిన్నెర కళ్యాణ్‌కుమార్, ఖాదర్‌బాషా, కళ్యాణ్‌కుమార్, జగన్‌యాదవ్, గంగాధర్, టీడీపీ నాయకులు బాబ్‌జాన్, శ్రీనివాసులు, అయాబ్‌ఖాన్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.35, టమోటా 50, బెండ 40, బీరకాయ 30, కాకరకాయ 50, క్యారెట్ 60, బీట్‌రూట్ 40, బీన్స్ 80, ముల్లంగి 40, పచ్చిమిర్చి 40, ఉర్లగడ్డ 25, కోసుగడ్డ 30, మునగ 60, క్యాప్సికమ్ 60

కదిరి సినిమాలు

సంగం - గౌతమ్‌నంద, **రాధిక** - నక్షత్రం
వేమల - పిడా, **మౌనిక** - డీజే దువ్వాడ జగన్నాథం

ఎమ్మెల్యే డైరీ

బుధవారం ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు. నియోజకవర్గ ప్రజలు గమనించాలి.

రేపు అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశం

కదిరిఅర్బన్: అగ్రిగోల్డ్ యాజమాన్యం చెప్పిన మయమాటలు విని తాము మోసపోయామని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదని, ఈ విషయంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు గురువారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పలువురు ఏజెంట్లు తెలిపారు. స్థానిక కాలేజ్ రోడ్డులోని దాదా ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న ఈ సదస్సుకు అగ్రిగోల్డ్ బాధితులందరూ తమ ఆధార్‌కార్డు, బ్యాంకు బుక్కు, అగ్రిగోల్డ్ డిపాజిట్ పత్రాల జిరాక్స్ కాపీలను తీసుకురావాలని ఏజెంట్ల సంఘం ప్రతినిధులు దైవ ప్రసాద్, ఉత్తన్న, మహబూబ్‌బాషా, జయరాం నాయక్ కోరారు.

19 నుంచి రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు

కదిరిఅర్బన్: రాష్ట్రస్థాయిటెన్నికాయిట్ పోటీలను ఈ నెల 19 నుంచి 21 వరకు స్థానిక బ్లూమూన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆ స్కూల్ చైర్‌పర్సన్ ఎం. శివశంకర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13 జిల్లాల నుంచి 130 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలకు హాజరవుతారని, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనపరచిన వారు కేరళలో సెప్టెంబర్ మాసంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు అర్హులవుతారని వారు తెలిపారు.

15 రోజుల్లోగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలి: తహసీల్దార్

నల్లచెరువు: స్వచ్ఛభారత్ పథకం కింద మండలంలో మొదటి విడతగా ఎంపికైన ఐదు గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని 15రోజుల్లోగా పూర్తి చేయాలని తహసీల్దార్ కళావతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జోగన్నపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జోగన్నపేట, చిన్న యల్లంపల్లి, బొమ్మిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆమె ఇంటింటా పర్యటించారు. లబ్దిదారులతో మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి అయిన వెంటనే లబ్దిదారుల ఖాతాలో డబ్బు జమ అవుతాయని ఆమె స్పష్టం చేశారు.

నంబులపూలకుంట: ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు మరుగుదొడ్ల నిర్మాణాలు లబ్దిదారులు పూర్తి చేయాలని ఎంపీడీఓ యోగానందరెడ్డి, తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. మండలంలోని పెడబల్లి, మరికొమ్మదిన్నె గ్రామాల్లో ఐహెచ్‌హెచ్‌ఎల్‌పై మంగళవారం సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డు ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.

ఇప్పటి వరకు నిర్మాణ దశలో నిలిచిపోయిన మరుగుదొడ్లను సకాలంలో పూర్తి చేయాలని గ్రామసభల్లో లబ్దిదారులకు వివరించారు. మండల వ్యాప్తంగా పెడబల్లి పంచాయతీలో ఎంపీడీఓ, మరికొమ్మదిన్నె తహసీల్దార్, ఎదురుదొన పీ ఆర్‌జేఈ, పీ కొత్తపల్లి ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ , వంకమద్ది ఏపీఎం, వెలిచెలమల ఈఓపీఆర్‌డీ , పడమరనడింపల్లి ఏపీఓలు గ్రామసభల్లో పాల్గొని అయా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూ ర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ గ్రామసభల్లో కా ర్యదర్శులు, వీఆర్‌ఓలు, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా..

ఎస్‌టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డివిజన్‌స్థాయి యువజనోత్సవాలు


జానపద నృత్యం చేస్తున్న యువకులు

కదిరిఅర్బన్: ఆంధ్రప్రదేశ్ జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్టీటీ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన డివిజన్ స్థా యి యువజనోత్సవాలలో విద్యార్థులు, యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కా ర్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసుల నాయుడు అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి ఆర్డీఓ విశ్వనాథం పాల్గొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యు వత చదువుతో పాటు సామాజిక, క్రీడా , కళారంగాలలో తమ ప్రతిభను చాటాలన్నారు. స్వా మివివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం యువజనోత్సవ కార్యక్రమాలు చేపడుతోందన్నారు. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని కష్టపడే తత్వం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా యువ తీ, యువకులు, విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, గీతాలు, డ్యాన్స్‌లు ఆకట్టుకున్నాయి. గ్రూప్‌సాంగ్‌లో బాలసుబ్రహ్మణ్యం బృందం, గ్రూప్ డ్యాన్స్‌లో నారాయణస్వామి బృందం, తబలాలో సోమశేఖర్, కర్ణాటక సంగీతంలో పుష్పలత, వక్తృత్వంలో ఆంగ్లంలో అరుణ్‌నాయక్, హిందీలో మమబూబ్‌బాష ప్రథమ బహుమతులు గెలుపొందారు. వీరు సెప్టెంబర్ 1 న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి యు వజనోత్సవాలకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రతిభా పురస్కారాలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ రమణ, డిప్యూటీ తహసీల్దార్ కాటంబాబు, జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారులు ధనుంజయ, వెంకటనారాయణ, అధ్యాపకులు సుందర్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజ్ మహమ్మద్, మోహన్‌బాబు, శ్రీదేవీతో పాటు న్యాయనిర్ణేతలుగా నరసింహులు, రామమోహన్, రామవేంద్రరావులు పాల్గొన్నారు.

'పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి'

తనకల్లు: మండల పరిధిలోని కొక్కంటి తుమ్మలవారిపల్లి గ్రామాలలో మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థులు అందరికి వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విజయమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఎంపీహెచ్ఈఓ రమణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

తలుపులలో.. మండలంలోని వేపమానిపేట, పెద్దన్నవారిపల్లి, సంకటవారిపల్లి, వేమలగొంది ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. ఎంపీహెచ్ఈఓ జోసఫ్ ఎంఆర్ వ్యాక్సిన్ పైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.


వ్యాక్సిన్ వేస్తున్న వైద్యసిబ్బంది

సామూహిక సీమంతాలు

తనకల్లు: మండల కేంద్రమైన తనకల్లులోని ఐదవ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా తల్లులను, పిల్లలను, గర్భిణీలతో అంగన్‌వాడీ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రమాదేవీ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్‌పై సమీక్షించిన ఎంపీడీఓ

తలుపుల: మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో జరుగుతున్న అవెన్యూ ప్లాంటేషన్, హార్టికల్చర్‌పై మంగళవారం ఎంపీడీఓ కే పోలప్ప సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎం రమణప్ప, హార్టికల్చర్ ఏపీఎం జయంతి నుంచి అవెన్యూ ప్లాంటేషన్ జరుగుతున్న తీరుపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపీఓ పీవీ మోహన్, టీఏలు చంద్రారెడ్డి, రాజేంద్ర, రాజశేఖర్, సీనీలు జయరాములు, శ్రీనివాసరావు, రెడ్డిశేఖర్, రఘునాథరెడ్డి, మీటినాయక్ తదితరులు పాల్గొన్నారు

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఏర్పాటు

తనకల్లు: డివిజన్ ఉపాధ్యక్షుడు మంజునాథ్ అధ్యక్షతన తనకల్లులోని శ్రీ గోవింద నరసింహారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ కమిటీ ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా రామాంజి, కార్యదర్శిగా నవీన్‌కుమార్, కమిటీ సభ్యులుగా నాగరాజు, బాబా, గణేష్, పవన్, మస్తాన్‌సాబ్ తదితరులను కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కుమార్‌నాయుడు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కమిటీ విద్యార్థుల సమస్యల కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కదిరి కార్యదర్శి బాబావల్లీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం

తలుపుల: మండలంలోని గుండువారిపల్లికి పూలవేణుగోపాల్‌రెడ్డి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఆరుగురు ఉపాధ్యాయులు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం వై రామచంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. సాధారణ బదిలీల సందర్భంగా హెచ్ఎం వేమనారాయణ నల్లమాడ ఎంఈఓగా బదిలీపై వెళ్ళారు. ఉపాధ్యాయులు ఎం అశ్వర్థనారాయణ, వీ రఘునాథరెడ్డి, సీ ఉమాప్రసన్న, బీజే లక్ష్మిదేవీ, టీ సాయికిరణ్ ఇతర పాఠశాలలకు బదిలీ అయ్యారు.

పాఠశాల ఆవరణలో సర్పంచు రామమోహన్ అధ్యక్షతన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేసిన సేవలను వారు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులకు దుశ్శాలువలు, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గిరిజన సభ

తనకల్లు: మండల కేంద్రమైన తనకల్లులో బుధవారం గిరిజన సభను నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు ప్రసాద్‌నాయక్ , శ్రీరాములనాయక్, రవీంద్రనాయక్ తెలిపారు. ప్రపంచ గిరిజన ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ భూక్యా లక్ష్మీబాయి హాజరవుతున్నట్లు వివరించారు.

19న చెక్కభజన పోటీలు

నల్లచెరువు: మండలంలోని పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయం వద్ద 19న చెక్కభజన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ భజన పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.7 వేలు, రెండో బహుమతి రూ.5 వేలు, మూడో బహుమతి రూ. 3 వేలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల కళాకారులు ఈ నెల 15 లోగా రూ. 200లు చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్దుల్‌ఖాదర్, బీసీ నాయకులు సంపంగి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభను అడ్డుకున్న గిరిజనులు

తనకల్లు: మండల పరిధిలోని గేమేనాయక్‌తండా గ్రామ పంచాయతీలో మంగళవారం గృహనిర్మాణ శాఖ ఏఈ శేఖర్ ప్రయత్నించగా.. గ్రామస్థులు అడ్డుతగిలారు. గ్రామసభను నిర్వహించరాదంటూ వాదనకు దిగారు. ఇళ్లు లేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారని, వారి పేర్లు ఏవీ జాబితాలో లేవని ఇప్పటికే పక్కా గృహాలు కల్గిన వారి పేర్లు తిరిగి ఎలా వచ్చాయంటూ అధికారులను నిలదీశారు. ఎంపీడీఓ, ఈఓఆర్డీ వచ్చే వరకు గ్రామసభను అడ్డుకుంటామని తగేసి చెప్పారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయనప్పుడు గ్రామసభలు ఎవరికోసం నిర్వహిస్తున్నారంటూ ప్రశ్నించారు. దీంతో విధిలేక గ్రామసభను అధికారులు రద్దు చేసుకుని వెళ్ళి పోయారు.

తలుపుల: మండలంలోని వేపమానిపేట, నూతనకాలువ, బ ట్రేపల్లి గ్రామ సచివాలయాల్లో మంగళవారం లబ్ధిదారుల ఎం పిక కోసం గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. ఈ గ్రామసభలకు సర్పంచులు ఎం పురుషోత్తమరెడ్డి, జీ ప్రమీలమ్మ, రత్నమయ్య అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. గ్రామసభలలో ప్రజా సాధికారిక సర్వే ప్రకారం లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే పోలప్ప, తహసీల్దార్ శివయ్య, సూపర్‌వైజర్ పుష్పావతి, ఎంఈఓ వెంకట్రాముడు, హౌసింగ్ ఏఈ కులచంద్రారెడ్డి, గ్రామ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, నాయకులు పాల్గొన్నారు.

మంజూరు కాని పింఛన్లు

వృద్ధులకు తప్పని ఇక్కట్లు

నల్లచెరువు: రాజకీయ నాయకుల మధ్య ఏర్పడిన వర్గపోరు పండుటాకులు, వికలాంగులు, వితంతువుల పాలిట శాపంగా పరిణమించింది. 11 పంచాయతీలకు పింఛన్లు మంజూరు కాగా కేవలం ఒకే ఒక్క పంచాయతీకి మాత్రం మొండి చేయి చూపారు. ఇదేమని అడిగితే సమాధానం చెప్పేనాథుడే కరువయ్యారు. మండల కేంద్రమైన నల్లచెరువు గ్రామ పంచాయతీలో ఈ పరిస్థితి నెలకొంది. గత జనవరిలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో జన్మభూమి కమిటీలు ఎంపిక చేసిన వారికి ఈనెల నుండి పింఛన్‌ను చెల్లిస్తున్నారు. మండల పరిధిలో 12 పంచాయతీలు ఉండగా వాటి పరిధిలో మొత్తం 215పింఛన్ల మంజూరు కోసం అధికారులు ప్రతిపాదనలు పంపించారు. అయితే 11 పంచాయతీల్లో 145మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి మంజూరైన పింఛన్లు పంపిణీ చేశారు. అయితే నల్లచెరువు పంచాయతీకి రావాల్సిన 70 పింఛన్లను మంజూరు చేయలేదు. తమకు పింఛన్ ఎందుకు రాలేదో తెలుసుకోవడానికి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు మండలపరిషత్తు, పంచాయతీ, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే వీరిలో ఏ ఒక్కరూ స్పష్టంగా సమాధానం చెప్పకపోగా తమ బాధ్యతను తాము నెరవేర్చామని చెబుతున్నారు. వాస్తవానికి నల్లచెరువు పంచాయతీ కేంద్రంలో టీడీపీ, వైసీపీల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. మండలంలో రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదం పింఛన్ల నిలిపివేత కు దారి తీసి, తమకు శాపంగా చుట్టుకుందని వృద్ధులు వాపోతున్నారు. జిల్లా కలెక్టరైనా చొరవ తీసుకుని ఈ వివాదాన్ని పరిష్కరింపజేసి తమకు పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. వీటిపై ఎంపీడీఓ మక్బుల్‌బాషను వివరణ కోరగా మండల పరిధిలోని 12 పంచాయతీలకు సంబంధించి లబ్దిదారుల జాబితాను అప్‌లోడ్ చేశామని, ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పింఛన్లను ఈ నెల ప్రారంభంలో చెల్లించామన్నారు. నల్లచెరువు పంచాయతీకి సంబంధించిన పింఛన్లపై తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు.

తపాల విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త

అనంతపురం సెంట్రల్: తపాలా విశ్రాంత ఉద్యోగులకు కేం ద్ర ప్రభుత్వం తీపికబురు ప్రకటించింది. జూలై 1 నుంచి మెడికల్ అలవెన్స్ రూ. 500 పెంచింది. జూలై నెలలో వేతనంలో జమచేసే వెసులుబాటు లేకపోవడంతో ఆగస్టు 9వ తేదీ నుంచి త పాలా శాఖ ప్రధాన కార్యాలయంలో తీసుకోవచ్చునని పెన్షనర్స్ అసోసియేషన్ ఆర్‌ఎంఎస్ డివిజనల్ సెక్రటరీ తిమ్మయ్య తెలిపారు.

జిల్లాలో కరువు పరిస్థితులపై దృష్టి సారించండి..

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ



వేరుశనగ పంటను పరిశీలిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

తలుపుల: నంద్యాల ఉప ఎన్నికలపైన ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాపై లేదా అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామక్రిష్ణ ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలో ఎండిపోతున్న వేరుశనగ పంటలను ఆయన పరిశీలించి వారి నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ అప్పులు చేసి పంటలు సాగు చేశామని పూర్తిగా ఎండిపోతున్నాయని, రక్షకతడుల కోసం పైపులు అందించలేదని, ప్రైవేటు సంస్థకు బాధ్యతలు అప్పగించారని, వారు ఇక్కడకు రావడం లేదని ఆయన దృష్టికి తెచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వానికి నంద్యాల ఉప ఎన్నికల పైన ఉన్న శ్రద్ధ కరువు ప్రాంతంపై లేదని ముఖ్యమంత్రి, మంత్రులు అనంతపురం జిల్లాలో పర్యటించి కరువును అంచనా వేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులను చెల్లించాలని, వలస నివారణకు ఉపాధి పనులు కల్పించాలని, పాడి రైతులకు ఉచితంగా గడ్డి, దాణా సరఫరా చేసి ఆదుకోవాలన్నారు. జిల్లాలో రెయిన్‌గన్‌ల పేరిట కోట్లాది రూపాయలు ఖర్చు చేసినా ఫలితం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు నారాయణస్వామి, కాటమయ్య, సురేంద్ర, మండల నా యకులు ఎల్‌వీ రమణ, ఈశ్వరయ్య, హసన్, సిద్దయ్య, కొండయ్య, నరసింహులు, శ్రీనివాసులు, కదిరి డివిజన్‌లోని మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష: సీడీపీఓ

కదిరిటౌన్: పట్టణంలోని గాంధీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తలు తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఈ వారోత్సవాలు సూపర్‌వైజర్ లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ వారోత్సవాలకు ముఖ్య అతిధిగా సీడీపీఓ పర్జానా హాజరై మాట్లాడారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాపాలన్నారు. ముర్రుపాలు తాపిన పిల్లలకు వ్యాధినిరోధక శక్తి, మేధాశక్తి పెరుగుతుందన్నారు. పిల్లలకు ఎలాంటి జబ్బులు కూడా శోకవన్నారు. ఆరు నెలలు వరకు తల్లిపాలు తాపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కదిరిరూరల్: అమ్మపాలు చిన్నారుల పాలిట అమృతంతో సమానమని తల్లిపాలు తాగిన చిన్నారులలో రోగనిరోదక శక్తి ఎక్కువగా ఉండటంతో పాటు మానసికంగా ధృఢంగా ఉంటారని శాస్త్రీయంగా నిరూపించబడినదని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. మంగళవారం కదిరి రూరల్ మండలం కే బత్తలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ముత్యాలచెరువు సెక్టార్ పరిధిలోని కార్యకర్తలు అందరూ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భవతులు , కిశోర బాలికలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కే బత్తలపల్లి, బత్తలపల్లి తండా, కట్లతండా, కౌలేపల్లి, కౌలేపల్లి క్వార్టర్స్, మొటుకుపల్లి అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

గల్ఫ్ ఏజెంట్‌పై ఫిర్యాదు

నంబులపూలకుంట: మండల కేంద్రంలో నివాసం ఉన్న రామచంద్ర, భార్య లక్ష్మీదేవీలు గల్ఫ్ ఏజెంట్ మాటలు విని మోసపోయామని మంగళవారం ఆంధ్రజ్యోతితో వాపోయారు. కడప జిల్లా, గాలివీడుకు చెందిన శేఖర్ కువైట్‌కు ఉద్యోగం కోసం మీ భార్యను పంపితే డబ్బులు సంపాదించుకోవచ్చని మాయమాటలు చెప్పాడని, అతని మాటలు నమ్మి తన భార్య లక్ష్మీదేవిని కువైట్ పంపించాడు. వెళ్ళినప్పటి నుంచి కుటుంబ సభ్యులు కాని, తల్లిదండ్రులకు కాని ఫోన్ చేయక పోవడంతో ఏజెంట్‌పై ఒత్తిడి తీసుకురావడంతో లక్ష్మీదేవీతో ఫోన్‌లో మాట్లాడించారు. కువైట్‌కు అని చెప్పి సౌదీకు పంపించారని, ఇక్కడ జీతం ఇవ్వకుండా నెలకు ఒక ఇంటిలో పనిచేసేలా ఇబ్బందులు పెడుతున్నారని, అక్కడ ఉండలేక పోతున్నానని భార్య కన్నీళ్ల పర్యంతమైనట్లు రామచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా తన భార్యను స్వదేశానికి రప్పించాలని ఆయన ఏజెంట్ శేఖర్‌కు చెప్పాడు. రూ. 70 వేలు చెల్లిస్తే సౌది నుంచి స్వదేశానికి రప్పిస్తానని ఏజెం ట్ చెప్పడంతో ఇంటిని సైతం తాకట్టు పెట్టి రూ. 70 వేలు చెల్లించి నెల రోజులు అవుతున్నా.. తన భార్య స్వదేశానికి రాలేదని కన్నీళ్ళ పర్యంతమయ్యాడు. ఎలాగైనా తన భా ర్య ఇంటికి వచ్చేలా చూడాలని స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోండి

కదిరిటౌన్: ఓటు నమోదు కోసం 18 సంవత్సరాలు నిండిన వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పీవీ రమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు తప్పులు ఉంటే మార్పులు, చేర్పులు చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో రెండు సార్లు పేర్లు ఉన్నా కూడా వాటిలో ఒకదాన్ని తొలగించుకోవాలన్నారు.

'రూపే కార్డులను సద్వినియోగం చేసుకోండి'

నంబులపూలకుంట: సహకార పరపతి సంఘంలో రుణాలు పొందిన రైతులకు అందించే రూపే కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సహకార పరపతి సంఘం కార్యాలయంలో రైతులకు మంగళవారం రైతులకు రూపే కార్డులు పంపిణీ చేశారు. బ్యాంక్ పరిధిలో 1059 మంది రైతులు రుణాలు పొందారని, ప్రతి ఒక్కరు వారి ఖాతా ఆధారంగా కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఏటీఎం కేంద్రాల్లో డబ్బులు డ్రా చేసుకోవచ్చనన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు బాష, రాజారెడ్డి, మాజీ ఎంపీపీ పుల్లారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

గుప్త నిధుల కోసం జోరుగా తవ్వకాలు

కోట బురుజులు, ఆలయాలే టార్గెట్.. ద్విచక్రవాహనం వదిలి వెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు

తనకల్లు: మండలంలో ఇటీవల గుప్త నిధుల కోసం తవ్వకాలు రాత్రిపూట జరుగుతున్నట్లు మండల కేంద్రమైన తనకల్లులో పలువురు చర్చించుకుంటున్నారు. గుప్తనిధుల కోసం మండలంలోని మండ్లిపల్లి వద్దనున్న బురుజు సమీపంలోనూ, గుర్రంబైలువద్ద నున్న కోటలోనూ, బొంతలపల్లి వద్ద నున్న చెరువు సమీపంలోనూ, రెడ్డివారిపల్లి వద్ద కుంట వద్ద గత నెల రోజులుగా తవ్వకాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కొందరు గుప్త నిధుల కోసం తవ్వకాలు సాగించినట్లు ఆధారాలు కూడా లభ్యం అవుతున్నాయి. మండ్లిపల్లి సమీపంలో బురుజువద్ద ఏకంగా నాలుగు అడుగుల గొయ్యి తవ్వి బండరావడంతో బండను సైతం పగులకొట్టారు. గుప్త నిధుల కోసం పాడుపడ్డ ఆలయాలను సైతం పగులకొడుతున్నారు. ఆలయాల్లో సైతం గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపడుతున్నారు. ఇటీవల మండలంలో పేరుగాంచిన తవళం ఆంజనేయస్వామి ఆలయంలో ఉన్న నంది, విఘ్నేశ్వరుని విగ్రహాలను గుప్తనిధుల దొంగలు అపహరించుకుపోయారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు కూడా అందింది. మండలంలోని పలు చోట్ల రాత్రిపూట గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపడుతున్నట్లు ప్రచారాలు సాగుతున్నాయి. మండలంలోని మండ్లిపల్లి వద్ద పాడుపడిన డాబా వద్ద ఏపీ02 ఏహెచ్ 0293 యమహా ద్విచక్ర వాహనాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిపోయారు. విషయం తెలుసుకున్న తనకల్లు పోలీసులు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం పై కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా గుప్త నిధుల కోసం వచ్చిన వారే ద్విచక్ర వాహనాన్ని వదిలి వెళ్ళి పోయి ఉంటారన్న ఊహాగానాలు వ్యక్తం అవుతున్నాయి. పోలీసులు లోతుగా విచారణ చేస్తే గుప్త నిధుల కోసం ఎవరు వస్తున్నారో తెలుసుకునే అవకాశం ఉంది



తవ్వకాలు జరిపిన ప్రాంతం, గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లిన ద్విచక్రవాహనం

కస్తూర్బా పాఠశాలల్లో కాస్మోటిక్ చార్జీలను చెల్లించాలి : జీఎస్ఎస్

కంబదూరు: జిల్లావ్యాప్తంగా ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని గిరిజన సంక్షేమ సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు ఐపార్సపల్లి సూర్యానాయక్ మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ పాఠశాలలు ప్రారంభించి మూడు నెలలు గడుస్తున్నా నేటివరకు ఒక విద్యాలయంలో కూడా నోటు పుస్తకాలు కూడా పంపిణీ చేయలేదన్నారు. అదేవిధంగా 2015-16 విద్యాసంవత్సరానికి సంబంధించి చెల్లించాల్సిన కాస్మోటిక్ చార్జీలను ఇంతవరకు చెల్లించకపోవడం దారుణమన్నారు. వెంటనే బకాయిలను చెల్లించాలన్నారు.



ఆశలు ఆవిరి

ఎన్నో ఆశలతో తమ అదృష్టాన్ని మరోమారు పరీక్షించుకోవాలనుకున్న రైతులకు ని రాశే మిగులుతోంది. జూన్, జూ లై నెలల్లో ఊరించే మేఘాలు, వర్షాలు ఆగష్టు నెల వచ్చే సమయానికి ముఖం చాటేస్తుండడంతో రైతన్నల ఆశలు ఆవిరి అవుతూ కష్టాల సేద్యం.. నష్టాల మయంగా మారుతోంది.

జాడ లేని వాన... ఎండుతున్న పంటలు

వరుణదేవుని కరుణ కోసం భజనలు, ప్రార్థనలు



వాడుతున్న వేరుశనగ పంట

కళ్యాణదుర్గం టౌన్: వరుస కరువులతో పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి అందకుండా పోయినా ఆత్మాభిమానం, ఆత్మవిశ్వాసం ముందు నష్టాలను భరిస్తూ ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. కళ్యాణదుర్గం వ్యవసాయ డివిజన్‌లో దాదాపు లక్ష హెక్టార్లలో వివిధ పంటలు సాగవ్వాల్సి ఉండగా, క్రమేపీ తగ్గుముఖం పడుతోంది. అయినా ఆశ చావని వేలాదిమంది రైతులు అప్పులు, ఆభరణాలను తాకట్టు పెట్టి పంటలను సాగుచేస్తే చివరికి పశుగ్రాసం కూడా దక్కలేని పరిస్థితులు నెలకొంటుండడంతో రైతుల్లో కలవరం మొదలవుతోంది. ఇప్పటివరకు కళ్యాణదుర్గం వ్యవసాయ డివిజన్‌లో 25వేల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగుచేసినట్లు వ్యవసాయాధికారుల నివేదికలు బహిర్గతం చేస్తున్నాయి. జూన్ నుండి నేటి వరకు కళ్యాణదుర్గం మండలంలో 131.04మి.మీ నమోదు కావాల్సి ఉండగా, 129 మి.మీ., శెట్టూరులో 93.01మి.మీ నమోదు కావాల్సి ఉండగా 33.02, కంబదూరులో 97.07నమోదు కావాల్సి ఉండగా 74.06, కుందుర్పిలో 108.01నమోదు కావాల్సి ఉండగా 89.03, బ్రహ్మసముద్రం 127.02మి.మీ. నమోదు కావాల్సి ఉండగా 56.06మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇక వేరుశనగ సాగుచేయరాదని, ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నా వాటి సాగు కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది. అదేవిధంగా బోరుబావుల్లో కూడా భూజగర్భ జలాలు అడుగంటిపోవడంతో సాగుచేసిన పండ్ల తోటలు నిలువునా ఎండుతున్నాయి. ఏదిఏమైనా ఆశల సేద్యం, రైతన్నల నిరాశ నిస్పృహలకు గురిచేస్తోంది.

వేరుశనగ పంట ఎండుతోంది



జూన్, జూలై నెలల్లోవర్షాలు అశలు రేకెత్తించడంతో వేరుశనగ పంటను సాగుచేశారు. అయితే ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సాగుచేసిన వేరుశనగ పంట ఎండు దశకు చేరుకుంటోంది. పూత దశలో బెట్ట పరిస్థితులు నెలకొనడంతో దిగుబడిపై ఆశలు లేవని, పదిరోజుల్లోపు వర్షం వస్తే కొంత మేరకు ఉపయోగం ఉంటుంది.

- నరసింహులు, రైతు, కొత్తూరు.

ఇబ్బందులు తప్పేలా లేవు



జూలై 15నుంచి ఇప్పటివరకు వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో సాగుచేసిన పంటలు వాడుతున్నాయి. రక్షకతడులతో కాపాడేందుకు తమ ప్రయత్నాలు ఫలించేలా కనబడడం లేదు. బోరు బావుల్లో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పేలా కనిపించడం లేదు.

- రవిశంకర్, ఏడీఏ, కళ్యాణదుర్గం

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

నీడను ఇవ్వాలనుకున్న వ్యక్తినే చంపేశారు!

కళ్యాణదుర్గం టౌన్: జులాయిగా మారిన కన్న కొడుకును గాడిలో పెట్టాలంటూ తల్లిదండ్రులు ప్రాధేయపడడంతో మందలించడం, మార్పు రాకపోవడంతో తోబుట్టువులకు న్యాయం చేసి రాష్ట్ర వాల్మీకీ ఫెడరేషన్ డైరెక్టర్ బాదన్న ప్రాణాలు పోగొట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే కన్న కొడుకు అద్దె ఇంటిలో జీవనం సాగిస్తున్నాడని, తమకు పక్కా గృహం మంజూరుచేస్తే తామున్న ఇంటిని అతనికి అప్పగించి ప్రభుత్వం మంజూరుచేసే ఇంటిలో తాము ఉంటామని కోరడంతో పక్కా ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అయితే 15రోజుల క్రితం ఎన్టీఆర్ గృహకల్ప కింద లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన జాబితాను మండల పరిషత్, హౌసింగ్ అధికారులకు మృతుడు బాదన్న అందజేశారు. అయితే సోమవారం ఆయా శాఖల అధికారులు ఎంపికచేసిన లబ్ధిదారుల జాబితాలో ప్రధాన నిందితుడు బోయ సోమశేఖర్ తల్లి గంగమ్మ వైఫ్ఆఫ్ నరసింహప్ప పేరుతో ఇల్లు మంజూరుకావడంతో గ్రామస్తులు, అధికారులు, టీడీపీ నాయకులు అవాక్కవుతున్నారు. సాయం చేయాలనుకున్న కుటుంబంలోని వ్యక్తే మంచి వ్యక్తిత్వం గల నాయకుడిని పొట్టన పెట్టుకోవడం బాధాకరమని పలువురు వాపోతున్నారు.

రేపు విద్యాసంస్థల బంద్ : ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్

కళ్యాణదుర్గం రూరల్: విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 10వ తేదీన విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ డివిజనల్ కార్యదర్శి హనుమంతు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టల్‌లు, సంక్షేమ వసతిగృహాల మూసివేత తగదన్నారు. మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని, జీఓ నెంబర్ 14ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, వంశీ, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్లను నివారిస్తే అధిక దిగుబడులు

కంబదూరు: తెగుళ్ల నివారిస్తేనే వేరుశనగ పంటలో మంచి దిగుబడులు వస్తాయని ఏఈఓ శివకుమార్‌తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నూతిమడుగు, రాంపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వేరుశనగ పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పచ్చపురగు నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓలు అనిత, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి సాంకేతికత అవసరం

కళ్యాణదుర్గం టౌన్: ప్రస్తుత తరణంలో వ్యవసా యానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తప్పనిసరి అని ఏడీఏ రవిశంకర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆత్మా సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆత్మ చైర్మన్ గోవిందప్ప అధ్యక్షత వహించగా, ఏడీఏతో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం చేపడుతున్న కార్యక్రమాలు, శిక్షణా తరగతులు, బడ్జెట్ కేటాయింపు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశంలో అధికారులు మహేష్, ధనుంజయ, జగదీష్, సరస్వతి, బీటీఎంలు రమ్యకృష్ణ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ రవిశంకర్



తక్షణ సాయం ఇస్తున్న వెలుగు సిబ్బంది

చంద్రన్న బీమా మంజూరు

శెట్టూరు: మండల పరిధిలోని కైరేవు గ్రామంలో ఈనెల 4న భీమన్న అనే వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన భార్యకు చంద్రన్న బీమా తక్షణ సాయం కింద మంగళవారం వెలుగు సిబ్బంది రూ.5వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రన్న బీమా పేదలకు వరం లాంటిదని, ఈ భీమా సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెలుగు సీసీ రామగోవిందు, బీమా మిత్రలు, గ్రామస్తులు గంగాధర, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరులో పారిశుధ్యం తొలగింపు

కంబదూరు: స్థానిక ఆర్టీసీ బస్టాండు నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు రూ.కోటి 10లక్షలతో సీసీరోడ్డును వేశారు. ఈ సీసీరోడ్డును వేసి సుమారు రెండు నెలలు కావస్తున్నా దుమ్ము, మట్టి పేరుకుపోవడంతో గాలులు వీచినప్పుడు పాదచారులు, వాహనదారుల కళ్లల్లో పడి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఎట్టకేలకు టీడీపీ నాయకులు స్పందించి ప్రధాన రహదారిలోని మట్టిని కూలీలతో ఊడ్చివేయించారు. మాజీ ఎంపీపీ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షించారు.

బాదన్న కుటుంబానికి పరిటాల శ్రీరామ్ పరామర్శ

కళ్యాణదుర్గం రూరల్: ఇటీవల హత్యకు గురైన గోళ్ల బాదన్న కుటుంబాన్ని పరిటాల శ్రీరామ్ మంగళవారం రాత్రి పరామర్శించారు. ఆయనతో పాటు జడ్పీటీసీ రామమోహన్‌చౌదరి, తెలుగుయువత నాయకులు ఉన్నం మారుతి చౌదరి, మాజీ ఎంపీపీ లక్ష్మినారాయణ, తదితరులు ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి అండగా ఉంటూ బీసీల నాయకుడిగా చలామణి అవుతూ బాదన్న పార్టీకి చేసిన సేవలు ఎనలేనివన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని, అధైర్యపడవద్దని పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చారు. నాయకుడిగా బాదన్న ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. శ్రీరామ్ వెంట ఆయనతో పాటు వైస్ ఎంపీపీ గోళ్ల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



బాదన్నకుటుంబీకులతో మాట్లాడుతున్నశ్రీరామ్

నిబంధనల మేరకు పక్కా గృహాలు : తహసీల్దార్

కళ్యాణదుర్గం రూరల్: ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు పక్కా గృహాలు మంజూరుచేయడం జరుగుతుందని తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని ముద్దినాయనపల్లిలో ఎన్టీఆర్ గృహ గ్రామీణ పథకం కింద లబ్ధిదారుల ఎంపికపై తహసీల్దార్ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసాధికారిక సర్వే జాబితాలో ఉన్న లబ్ధిదారులకు ఇళ్లు మంజూరుచేస్తామని, ఇదివరకే 451మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. ఆధార్ అనుసంధానం మేరకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి గృహాలను మంజూరుచేస్తామన్నారు. ఈ గ్రామసభలో గ్రామపెద్దలు రాజగోపాల్, అక్కులప్ప, వీఆర్ఓలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

శెట్టూరు: నిరుపేదలైన వారికి పక్కా ఇళ్లు నిర్మించేందుకు లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించినట్లు హౌసింగ్ ఏఈ రామమోహన్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పెరుగుపాళ్యం, ములకలేడు, అనుంపల్లి గ్రామాల్లో అధికారులు మూడు బృం దాలుగా ఏర్పడి ఆయా గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామసభలకు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనాథ్‌రెడ్డి, ఎంఈఓ శ్రీధర్, హౌసింగ్ ఏఈ రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారాను విక్రయిస్తే కఠిన చర్యలు : ఎక్సైజ్ ఎస్ఐ

కుందుర్పి: మండలంలో ఎక్కడైనా నాటుసారాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ ఇంతియాజ్ పేర్కొన్నారు. మండలంలో సోమవారం, మంగళవారం రెండు రోజుల పాటు పలు గ్రామాల్లో పర్యటించి నాటుసారా విక్రయం, బెల్టుషాపుల ద్వారా మద్యం అమ్మకాలు చేపడితే దాడులు చేసి అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. నిజవెల్లిలోని బెల్టుషాపుపై దాడులు చేసి వారి వద్దనుంచి ఎనిమిది బాటిళ్లు, కుందుర్పిలోని బెల్టుషాపుపై సిబ్బందితో కలిసి దాడులు చేసి 18 కేసుల మద్యంను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

అధికారం కోసమే జగన్ పగటి కలలు

ప్రతిపక్ష నేతగా ఆయన అనర్హుడు : వైసీపీ అధినేతపై టీడీపీ నాయకులు ఆగ్రహం

కళ్యాణదుర్గం టౌన్: తండ్రి శవం పావురాల గుట్టలో ఉన్నప్పుడే పదవి కోసం పాకులాడిన ఘన చరిత్ర జగన్‌దని, ప్రస్తుతం ఆయన పగటి కలలు కంటున్నాడని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు ఉన్నం మారుతి చౌదరి, చౌళం మల్లికార్జున తదితరులు విలేకరులతో మాట్లాడారు. 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడ అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, పదేళ్ల ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఎవరు ఎన్ని మాటలు అన్నా రాజకీయ విమర్శలు చేశారే తప్పా వ్యక్తిగత విమర్శలు చేయలేదన్నారు. తెలుగువారు గర్వించదగ్గ నేత, అంతర్జాతీయ దిగ్గజాలను రాష్ట్రానికి రప్పించి అభి


విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

వృద్ధిని ఆకాంక్షించే ప్రజానాయకుడిని కాల్చి చంపమనడం నీలో దాగిఉన్న నేరసంస్కృతికి అద్దం పడుతోందన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని బడుగు, బలహీన వర్గాలకు చెందిన సొమ్మును కాజేసి 11సీబీఐ కేసుల్లో ఏ-1 ముద్దాయిగా ఉన్న జగన్, నంద్యాలలో ఓటమి భయం పట్టుకుని ఉన్మాదపు చర్యలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం తగదన్నారు. ప్రజలకు అభివృద్ధి చేసే నాయకుడు ఎవరో అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకుని దాచుకునే నాయకుడు ఎవరన్నది ప్రజలకు తెలుసునన్నారు. అసలు ఆయన ప్రతిపక్ష హోదా నాయకుడిగా అనర్హుడన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఆర్‌జీ శివశంకర్, వైపీ రమేష్, కొల్లప్ప, బీకే గోవిందప్ప, రాజశేఖర్‌గౌడ్, తిప్పారెడ్డి, వైస్ ఎంపీపీ గోళ్ల వెంకటేశులు, నాయకులు చిత్తప్ప, నగేష్, రామమోహన్ యాదవ్, గొంచిరెడ్డిపల్లి వన్నూరుస్వామి, సత్తి తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం సమాచారం

మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

గుమ్మఘట్ట : గ్రామాల్లో మరుగుదొడ్లను వేగవంతంగా పూర్తి చేయాలని డిప్యూటీ తహసీల్దార్ గురురాజ ప్రసాద్ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణానికి మంగళవారం మారెంపల్లి, బేలోడు, గోనబావి పూలకుంట గ్రామాల్లో అధికారులు లబ్ధిదారుల ఎంపికకు శ్రీకారం చుట్టారు. గత రెండేళ్లగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా, పారిశుధ్యం లేని గ్రామంగా చేయాలనే లక్ష్యంతో మరుగుదొడ్లను మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగానే గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి మరుగుదొడ్లను వేగవంతంగా నిర్మించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. గోనబావి, పూలకుంట గ్రామాల్లో పంచాయతీ విస్తరణాధికారి కొండయ్య, బేలోడు గ్రామంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటస్వామి, మారెంపల్లిలో వీఆర్వో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి కొల్లప్ప, డిప్యూటీ తహసీల్దార్ తదితరులు పాల్గొని లబ్ధిదారులను ఎంపిక చేశారు.

మూడు గ్రామాల్లో గ్రామసభలు

బొమ్మనహాళ్ : ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపునకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని, అర్హులందరికీ ఎన్టీఆర్ ఇళ్లు కేటాయిస్తామని తహసీల్దార్ శివయ్య, ఎంపీడీవో గంగన్న, ఎంఈవో భీమప్ప తెలిపారు. మంగళవారం బండూరు, హరేసముద్రం, దర్గాహొన్నూరు, ఉప్పరహాళ్‌లో గ్రామసభలు నిర్వహించారు. ప్రజాసాధికారిక సర్వే ప్రకారం అర్హులైన లబ్ధిదారుల జాబితా తయారు చేసి గుర్తిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ఎంఏం వీరేష్, సర్పంచ్‌లు కేశప్ప, భాగ్యమ్మ, నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు రాఘవేంద్ర, మహబూబ్ బాషా, నాగరాజు, వీఆర్వోలు గోపాల్, పెన్నోబులేసు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నూతన హౌసింగ్ ఏఈ బాధ్యతల స్వీకరణ

కణేకల్లు : మండలానికి నూతన హౌసింగ్ ఏఈగా నియామకమైన వసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రెహానాబేగంకు జాయినింగ్ రిపోర్ట్ అందజేసి విధుల్లో చేరారు. గతంలో హౌసింగ్ ఏఈగా ఉన్న ప్రతాప్ పదవీ విరమణ పొందిన అనంతరం బొమ్మనహాళ్ హౌసింగ్ ఏఈ వెంకటేశులుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. మంగళవారం ఔట్‌సోర్సింగ్ కింద నియామకమైన వాసంతి ఏఈగా బాధ్యతలు స్వీకరించారు.

బెల్టుషాపు సీజ్

కణేకల్లు : మండలంలోని పూలచెర్ల గ్రామంలో మద్యం అక్రమంగా విక్రయిస్తున్న బెల్టుషాపును సీజ్ చేసినట్లు ఎస్ఐ యువరాజు తెలిపారు. గ్రామానికి చెందిన గంగప్ప దొంగచాటుగా మద్యం విక్రయిస్తుండగా సిబ్బంది దాడి చేశారు. 19 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మండలంలో ఎవరైనా బెల్టుషాపుల ద్వారా మద్యం విక్రయించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి

రాయదుర్గం రూరల్ : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉంటారని కేటీఎస్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటస్వామి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. విద్యార్థులు కళాశాల ఆవరణలోని చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ రామలింగప్ప, అధ్యాపకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నాగ ప్రతిమలకు పూజలు


పూజలందుకున్న నాగదేవతలు

బొమ్మనహాళ్ : శ్రావణ మంగళవారం సందర్భంగా మహిళలు నాగ ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి కుటుంబ సభ్యులతో దేవర బావి వద్ద నాగప్రతిమలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. నూలు వస్త్రులు, పాలు, సమర్పించి ప్రదక్షిణలు చేశారు. అనంతరం పుట్టలకు నూలు దారం సమర్పించి పాలు పోశారు. పిండి వంటలు, తీపి పదార్థాలను కుటుంబీకులు, పిల్లలకు పంచిపెట్టారు. ఇదిలా ఉండగా మండలంలోని పలు గ్రామాల్లో రక్షాబంధన్ సందర్భంగా పిల్లలు రాఖీలతో వేడుకలు నిర్వహించుకున్నారు. అన్నా చెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరి : తహసీల్దార్

కంబదూరు: ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకుని స్వచ్ఛభారత్ ఆశయాన్ని నెరవేర్చాలని తహసీల్దార్ రఫీక్ అహమ్మద్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మాపురం, రాళ్ల అనంతపురం గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఎన్టీఆర్ పక్కా గృహాల నిర్మాణంపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. పథకాలు క్షేత్రస్థాయిలో అమలు అయితేనే వంద శాతం ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

శెట్టూరు: గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మల విసర్జన మానుకుని ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సుబ్బరాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెర్లోపల్లి, అయ్యగార్లపల్లి, తిప్పనపల్లి, తదితర గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ గ్రామసభలో ఆర్ డబ్ల్యూఎస్ జేఈతో పాటు ఎంఈఓ శ్రీధర్, ఈఓఆర్డీ పద్మలు పాల్గొన్నారు.

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం : ప్రత్యేకాధికారి

శెట్టూరు: ఒకే టీకాతో రెండు వ్యాధులు నయమవుతాయని ప్రత్యేక అధికారి గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాకొడికి, చెర్లోపల్లి, లక్ష్మంపల్లి, కైరేవు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. లక్ష్మంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో ఎంపీపీ తిమ్మక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాలోపు పిల్లలకు టీకాను తప్పనిసరిగా వేయించాలన్నారు. దీని ద్వారా తట్టు, పొంగు వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చన్నారు. కావున ప్రతి విద్యార్థికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తిప్పారెడ్డి పాల్గొన్నారు.

బదిలీ అయిన అసిస్టెంట్ మేనేజర్‌కు ఘన సన్మానం

కంబదూరు: మండలంలోని నూతిమడుగు అనంత ప్రగతి గ్రామీణ బ్యాంకులో గత మూడు సంవత్సరాలుగా అసిస్టెంట్ మేనేజర్‌గా విధులు నిర్వహించిన వెంకటేశులు తిమ్మాపురం ఏపీజీబీ బ్యాంకుకు బదిలీ కావడంతో ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగళవారం నూతిమడుగు ఏపీజీబీ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ వెంకటేశులు బ్యాంకు అభివృద్ధికి కృషిచేయడమే కాకుండా ఖాతాదారులకు ఎన్నో సేవలను అందించారని కొనియాడారు. అనంతరం ఖాతాదారులు అసిస్టెంట్ మేనేజర్‌ను పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఆంజినేయులు, మాజీ సర్పంచ్ రామమోహన్, టీడీపీ మండల కన్వీనర్ జీకె నరసింహులు, మాజీ ఎంపీటీసీ ముత్యాలప్ప, సత్యనారాయణ చౌదరి, ఖాతాదారులు పాల్గొన్నారు.


అసిస్టెంట్ మేనేజర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

ఉపాధ్యాయులకు సన్మానం

శెట్టూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కృష్ణ, రాధలు బదిలీపై వెళ్లారు. వారిని ప్రధానోపాధ్యాయులు నరసింహులు, ఉపాధ్యాయులు శ్వేత, రూపేష్‌లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ నిబద్ధతతో విధులు నిర్వహించినప్పుడే ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఎంఎస్ హనుమంతరాయుడు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

బ్రహ్మసముద్రం: మండలంలోని మామిడూరు గ్రామంలో వాహనదారులకు ఎస్ఐ రెహమాన్ మంగళవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు తప్పక పాటించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

కుందుర్పి: మండల పరిధిలోని బసాపురం గ్రామంలో మంగళవారం సీజనల్ వ్యాధులపై గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు వైద్యాధికారి ప్రవీణ పేర్కొన్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు ప్రబలుతుండడంతో ముందుజాగ్రత్త చర్యగా బసాపురం గ్రామంలో గ్రామస్తులకు అవగాహన సదస్సును ఏర్పాటుచేశామన్నారు. వైద్యాధికారిణితో పాటు ఏఎన్ఎంలు సుధాలక్ష్మి, గోవిందరాజులు, శ్రీనివాసులు, సీహెచ్ఓ వెంకటేశ్వరరాజు, మలేరియా సబ్ యూనిట్ అధికారి అబ్దుల్ మునాఫ్‌లు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం రచ్చకట్ట వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి రోగులకు వైద్య చికిత్సలు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై గ్రామసభ

బ్రహ్మసముద్రం: మండలంలోని భైరవానితిప్ప గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను తహసీల్దార్ వెంకటేశమ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం గ్రామసభను ఏర్పాటుచేసి రైతుల సమస్యలపై చర్చించారు. రైతులకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాని వారు సంబంధిత ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని, 1-బి, అడంగల్‌లో కూడా తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగే ప్రభుత్వం ప్రజాసాధికారిక సర్వే నిర్వహించి ప్రజల వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజయ్‌కుమార్, వీఆర్ఓ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యా సంస్థల బంద్‌కు సహకరించండి

మడకశిర అర్బన్: ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, వైఎస్ఆర్ఎస్‌యూ, డీ వైఎఫ్ఐ నాయకులు ఉమేష్‌నాయక్,శంకర్, మంజునాథ్, ఈరేష్,నాగరాజు తదితరులు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన ఈ బంద్ కు అన్ని పాఠశాలలు, కళాశా లల హెచ్ఎంలు, ప్రిన్సి పాళ్లు, ప్రైవేట్ యాజమాన్యాలు సహకరించి జయప్రదం చేయాలని కోరారు.

అనుబంధానికి ప్రతీక రాఖీ


ఎమ్మెల్యేకు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి

అమరాపురం:అనుబంధానికి, ఆప్యాయతకు ప్రతీక రాకీపండుగ అని ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న పేర్కొన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే స్వగృహంలో బ్రహ్మ కుమారి ఈశ్వరవిశ్వవి ద్యాలయం బ్రహ్మకుమారిలు ఎమ్మెల్యే ఈరన్నకు రాకీ కట్టి సోదరబావాన్ని చాటుకున్నారు.

వసతిగృహం ఆకస్మిక తనిఖీ

అమరాపురం: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహాన్ని ఏఎస్‌డబ్ల్యూఓ ఆంజ నేయులు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరుశాతం, వసతి సౌకర్యాలపై ఆరాతీశారు. హాస్టల్లో తాగునీరు, మరుగు దొడ్లు, గదులు, విద్యుత్ సౌకర్యం తదితర వాటిపై అడిగి తెలుసుకున్నారు. కనీససౌక ర్యాలు కల్పించేందుకు టెండర్లు కూడా పిలవడం జరిగిందని, త్వరలో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

రూ.51.70 కోట్లు ఖాతాల్లో జమ

: వ్యవసాయశాఖ ఏడీ మల్లికార్జున

మడకశిర: వేరుశనగ పంట దెబ్బతిని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రూ.73 కోట్ల ఇన్‌పుట్‌సబ్సిడీ మంజూరుచేసిందని, అం దులో రూ.51.70 కోట్ల దాకా రైతుల ఖాతాల్లోకి జమచేసినట్లు వ్యవసాయశాఖ ఏడీ మల్లికార్జున తెలిపారు. మంగళవారం ఏడీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మడ కశిర మండలంలో 9200 మంది రైతులకు రూ.11.31 కోట్లు, అమరాపురం మండ లంలో 7358 మది రైతులకు రూ.9.31 కోట్లు, గుడిబండ మం డ లంలో 9814 మంది రైతులకు రూ.13.90 కోట్లు, రొళ్ల మండలంలో 6519 మంది రైతులకు రూ.8.70 కోట్లు, అగళి మండలంలో 6710 మంది రైతులకు రూ.7.47 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేశా మన్నారు. 55వేల మంది రైతులకు గాను రూ.73 కోట్లు మంజూ రైందని 39560 మంది రైతులకు గాను రూ.51.70 కోట్లు జమ అయ్యిందన్నారు. మిగతా రైతులకు త్వరలో వారి ఖాతాల్లోకి జమ చేయనున్నట్లు తెలిపారు.

జూదరుల అరెస్ట్

గుడిబండ: మండలంలోని తాళికెర గ్రామంలో జూదమాడుతున్న నలుగురిని అరెస్ట్‌చేసి వారి వద్ద నుంచి రూ.1250ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్ మంగళవారం తెలిపారు. కేసు నమోదుచేసినట్లు తెలిపారు.

పావగడ బంద్ విజయవంతం

పావగడ: ఎగువభద్ర నీరుపావగడకు తరలించాలని నిరసిస్తూ రైతుసంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, వర్తకులు చేపట్టిన బంద్ మంగళవారం పావగడలో విజయ వంతమైంది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకుపట్టణంలోని దుకాణాలు, థియేటర్లు, విద్యసంస్థలు, హోటళ్లు పూర్తిగా మూసివేసి బంద్ పాటించారు.

కాడెద్దులు కరువై..

- తల్లీ కొడుకుల సాయంతో గుంటకవేసి కలుపుతీసిన రైతన్న



తీవ్ర వర్షాభావం, పశుగ్రాసం కొరతతో ఉన్న పశు వులను అమ్ముకోవాల్సి వచ్చింది. కాడెద్దులు లేక తల్లీకొడు కులను కాడెదులుగా మార్చి పొలం పనుల్లో నిమగ్నమయ్యారు. రొళ్ల మండలం కొడగార్లగుట్ట గ్రామంలో చోటు చేసుకున్న ఈ సంఘటన రైతుల దుస్థితికి అద్దం పట్టింది. అదే గ్రామానికి చెందిన రాజమ్మనింగప్ప రైతు దంపతులు తమ కున్న మూడెకరాల్లో అష్టకష్టాలు పడి వేరుశనగ పంట సాగుచేశారు. గుంట కలువేసి కలుపు తీయాల్సి ఉంది. అయితే గుంటకలు వేసేందుకు కాడెద్దులు లేకపోవడంతో ఆలోచించిన రాజమ్మనింగప్పలు 7వ తరగతి చదువుతున్న తమ కొడుకు మహేష్ సహాయంతో గుంటకలు వేశారు.

: రొళ్ల

జగన్ నోరు అదుపులో పెట్టుకో

అమరాపురం: వైఎస్ జగన్ నోరు అదుపులో పెట్టుకోవాలని, లేనిపోని అనుచిత వ్యాఖ్యాలుచేస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న హెచ్చరించారు. మంగళ వారం మండల కేంద్రంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష కోట్ల రూపాయలను అక్రమంగా సంపా దించి, 11 సీబీఐ కేసుల్లో ఏ1 ముద్దాయి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునా యు డుపై అనుచిత వ్యాఖ్యాలు చేయడం ఆకాశంపై ఉమేసినట్లు ఉందని ఎమ్మెల్యే

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న



మద్దనకుంట ఈరన్న అన్నారు. రాష్ట్రా భివృద్ధికి పాటుపడుతుంటే ఆరాచకంగా వ్యవ హరిస్తూ అడుగ డుగునా అటంకంగా మారుతున్నాడన్నారు. వ్యాఖ్యలను మానుకుని అభివృద్ధికి సహకరించాలని, లేనిపక్షంలో ప్రజాగ్రహానికి గురికాకతప్పదన్నారు.

పరిహారం కోసం రైతుల ఆందోళన


ఏడీతో వాగ్వాదానికి దిగిన రైతులు

మడకశిర టౌన్: ప్రభుత్వం పంటనష్టపరిహారం, ఇన్సూరెన్స్ ప్రకటించి నెలలు గడుస్తున్నా తమ ఖాతాల్లోకి ఇంత వరకు డబ్బు జమకాలేదని న్యాయం చేయాలంటూ మంగళ వారం పలు గ్రామాల రైతులు ఏడీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు.

50 శాతానికి పైగా పరిహారం అందని రైతు లున్నారని వారి పరిస్థితి ఏమిటం టూ అధికారులను ప్రశ్నిం చారు. పలు మార్లు బ్యాంక్ పాసుపుస్తకం, ఆధార్‌కార్డు వంటివి జిరాక్స్ కాపీలు అందించామన్నారు. కాగా పరిహారం అం దించేందుకు చర్యలు తీసుకుంటామని ఏడీ మల్లికార్జున తెలిపారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

మడకశిర రూరల్: గ్రామీణ ప్రజలకు మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లను త్వరితగతిన నిర్మించుకోవాలని తహసీల్దార్ హరిలాల్‌నా యక్ తెలిపారు.మంగళవారం గౌడ నహళ్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల ఉపయోగం, వాటి అవశ్యకత పై ప్రజ లకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచు పార్వతమ్మ, ఎంపీటీసీ సభ్యులు పద్మక్క, మండల కో ఆప్షన్ సభ్యుడు అశ్వత్తనారా యణ, మాజీ సర్పంచు మాధవ రాజు, ప్రజలు పాల్గొన్నారు.

రొళ్ల: మండలంలో జరుగుతున్న మరుగుదొడ్ల నిర్మాణం పనులను వేగవం తం చేయాలని ఎంపీడీఓ సరస్వతీ, తహసీల్దార్ లక్ష్మానాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని హొట్టేబెట్ట, హులీకుంట, దొడ్డేరి, బీజీహళ్లి, గుడ్డుగురికి, రొళ్ల పంచాయతీ కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణాలపై అవగాహనకల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ జీఎస్‌పాండురంగప్ప, ఆర్ఐలు శ్రీనివాసులు, చంద్రశేఖర్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులుపాల్గొన్నారు.

గుడిబండ: మండలానికి మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లను సకాలం లో పూర్తిచే యాలని ఎంపీడీఓ ఎం.శివయ్య, తహసీల్దార్ మోహన్‌దాస్ సంబధిత అధికారు లకు సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిద శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 18లోగా వ్యక్తిగత మరుగుదొడ్ల ని ర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తేవాలయన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ మంజునాథ్, ఈఓఆర్‌డీ సత్యబాబు, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో శ్రీరామిరెడ్డి తాగునీరు బంద్

గుడిబండ: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన శ్రీరామిరెడ్డి తాగునీరు వారం రోజులుగా బంద్ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండడంతో పాటు చుట్టు పక్కల ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారం నుంచి తాగునీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని సరఫరాచేయాలని వారుకోరారు.


నిరుపయోగంగా ఉన్న శ్రీరామిరెడ్డి తాగునీటి కొళాయిలు

సంఘాలకు నిధులు కేటాయించాలి

మడకశిర టౌన్: మడకశిరనియోజకవర్గంలోని వడ్డెర్ల సంఘాలకు నిధులు కేటాయించాలని రాష్ట్ర వడ్డెర్ల సంఘం ఫెడరేషన్ చైర్మన్ దేవరమురళీని కలిసి ఆ సంఘం నాయకులు అక్కంపల్లి బాబు, తాలూకా అధ్యక్షుడు రఘురాం, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు తదితరులు విన్నవించారు. మంగళవారం అనంతపురంలో ఆయన నివాసంలో కలిసి వడ్డెర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గంలో 60 సంఘాలు ఉన్నాయని, ఆ సంఘాలకు రుణ సౌకర్యం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి రాజప్ప ఉన్నారు.

ర్యాగింగ్‌కు దూరంగా ఉండండి : సీఐ

మడకశిర రూరల్: ర్యాగింగ్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని సీఐ శుభకుమార్,ఎస్ఐ లింగన్నలు తెలిపారు. మంగళవారం ఆచార్యఎన్‌జీరంగ అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్‌పై విద్యార్థులకు వారు అవగాహన కల్పించారు. తల్లి దండ్రుల ఆశయ సాధన కోసం పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం అసోసియేషన్ డీన్ రమణ వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రొజెక్టర్ ద్వారా అవగాహన :

ప్రమాదాల నివారణకు కల్లుమర్రి గ్రామంలో ప్రొజెక్టర్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినట్లు సీఐ శుభకుమార్, ఎస్ఐ లింగ న్నలు తెలిపారు. ప్రజలు ప్రమాదాల నివారణ కోసం తీసుకోవా ల్సిన జాగ్రత్తలు వాటి వల్ల కలిగే అనర్థాలపై మినీ ఫిలిం ద్వారా చూపించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

శాంతియుతంగా చవితి వేడుకలు జరగాలి


గ్రామస్థులతో చర్చిస్తున్న సీఐ శుభకుమార్

మడకశిర అర్బన్: వినాయక చవితి వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ శుభకుమార్ తెలిపారు. మంగళవారం పట్టణ ప్రముఖులు, గ్రామ పెద్దలు, యువకులతో స్థానిక సీఐ కార్యాలయంలో చవితి వేడుకలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఘర్షణలకు తావివ్వకూడ దన్నారు. ఎస్ఐ కేఎం లింగన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కరాటేలో సెయింటాన్స్ విద్యార్థుల ప్రతిభ

మడకశిర రూరల్: జిల్లా స్థాయిలో నిర్వహించిన కరాటే పోటీలలో సెయింటాన్స్ స్కూల్ 6వ తరగతి విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. మంగళవారం జిల్లా స్థాయిలో ధర్మవరంలో నిర్వహించిన కరాటే పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహు మతులను కైవసం చేసుకున్నారు. మొదటి బహుమతి కోవిద్, ద్వితీయ బహుమతి అభినవ్, తృతీయ బహుమతి డేవిడ్‌లు సాధించినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సిస్టర్ లిస్సియాన్, సిస్టర్ సిబియాన్, వైస్ ప్రిన్సిపాల్ కవిత, ఉపాధ్యాయులను అభినందించారు.

రుణాలు అందించకపోతే ఆందోళన

మడకశిర టౌన్: ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందిస్తున్న సబ్సిడీ రుణాలు అందించడంలో బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, కనీస మర్యాదను కూడా లబ్దిదారులకు ఇవ్వడం లేదని వారం రోజులలోపు మంజూరైన సబ్సిడీ రుణాలు ఇవ్వకపోతే బ్యాంకుల ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతా మని ఎంపీపీ బొజ్జప్ప పేర్కొన్నారు.

టీకాలు తప్పని సరి

అగళి: విద్యార్థులకు రుబెల్లా టీకాలను తప్పని సరిగా వేయించాలని టీడీపీ మండల కన్వీనర్ కుమారస్వామి, సర్పంచు త్రివేణి శివకుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని దొక్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేసే కార్యక్రమం చేపట్టారు.

ఆంధ్రజ్యోతి పెనుకొండ
బుధవారం, 09, ఆగస్టు 2017

పబ్లిక్ కొళాయిలు మాత్రమే ఉపయోగించాలి

రొద్దం : కంబాలపల్లి గ్రామంలో ఇళ్లకు వేసుకున్న కొళాయిలు ఉపయోగించకుండా పబ్లిక్ కొళాయిల లోనే నీరు పట్టుకోవాలని ఎస్ఐ మునీర్అహ్మద్ మంగళవారం గ్రామంలో ఆదేశించారు. గ్రామంలో ఉన్నత వర్గాలవారు కొళాయిలకు మోటార్లు ఏర్పాటు చేసుకుని నీరు ఉపయోగించుకోవడంతో ఎస్సీ కాలనీకి నీరు రావడం లేదు. దీంతో సోమవారం మోటార్లు వేయరాదని గ్రామస్థులకు ఎస్సీ కాలనీవాసులకు, మధ్య ఘర్షణ చలరేగింది. ఎస్సీ కాలనీవాసులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ మంగళవారం ఎస్ఐ గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. కొళాయిలకు మోటార్లు ఉపయోగిస్తే చర్యలు తప్పవన్నారు.

'కంది' పోకుండా

- ఎండిపోతున్న పంటకు ట్యాంకర్‌తో నీటి తడులు

సమయానికి వర్షాలు పడకపోవడంతో కందిపంట ఎండిపోతోంది. కొంతమంది ట్యాంకర్‌తో పంటకు నీరు పెడుతున్నారు. పాతర్లపల్లి గ్రామానికి చెందిన రామలింగప్ప అనే రైతు పది ఎకరాల్లో కందిపంట సాగుచే విత్తనం వేసిన ప్పటి నుంచి వర్షం రాక పోవడంతో నీటి తడులు అందించేందుకు సిద్ధమ య్యారు. కంది పంట ఎండిపోతోం దని తన సొంత ట్రాక్టర్‌తో ట్యాంకర్ సాయంతో పంటకు నీరు వదులు తున్నాడు. ప్రభుత్వం రక్షక తడుల స్థానంలో రెయిన్‌గన్‌లకు బదులుగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేందుకు ఆర్థిక సాయం అందించాలని రైతులు కోరుతున్నారు. : రొద్దం



పోరాటం ఆగదు

గోరంట్ల రూరల్ : ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం సాధించేవరకు ఆపబోమని పార్టీ నాయకులు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద గత 24తేదీ నుంచి చేపట్టిన రిలే దీక్షలు చివరిరోజు మంగళవారం వారు తహసీల్దార్ మసూద్‌వలికి వినతిపత్రం అందించారు. నాయకులు చిన్నవెంకటరాముడు, నారాయణ, సైకిల్ నర్సింహులు, వానవోలు నారాయణ, రామక్రిష్ణ, రామచంద్ర, రంగప్ప పాల్గొన్నారు.

సోమందేపల్లి(పెనుకొండ): ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే దీక్షలకు బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టే దీక్షలకు బీజేపీ నాయకులు నాగప్ప, అంజినప్ప, ఇబ్రహీం తదితరులు దీక్షా శిబిరంలో కూర్చొని వారికి సంఘీభావం తెలిపారు

రైతుసేవలో రెవెన్యూశాఖ

రొద్దం : చిన్నమంతూరు, బొక్సంపల్లి, కంబాలపల్లి గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించారు. పరిష్కారం కాని భూ సమస్యలపై వినతిపత్రాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ రామక్రిష్ణ, ఆర్ఐ నరేష్, వీఆర్‌ఓలు బషీర్, బూత్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తైలాభిషేక పండుగ

పెనుకొండ టౌన్ : నేడు పట్టణంలోని నాగలకట్ట వీధిలో ఉన్న బైబిల్ మిషన్‌చర్చ్‌లో తైలాభిషేక పండగను నిర్వహించనున్నట్లు పాస్టర్ సుధాకర్ తెలిపారు. బుధవారం జరిగే పండగలో పాల్గొనే క్రైస్తవ భక్తులకు ఒలివ తైలాన్ని తలపై పోసి ఆశీర్వదించడం జరుగుతుందన్నారు.

ఘనంగా రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

పెనుకొండ : పెనుకొండ పట్టణంలో వెలసిన మంత్రాలయ శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో స్వామివారి 346వ ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం పూర్వారాధనలో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణ అన్నసంతర్పణ చేపట్టారు. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బుధవారం హద్యారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పాలూరి క్రిష్ణమూర్తి, కల్లూరావు, శ్రీనివాసులు తెలిపారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

రొద్దం : పి.రొప్పాల గ్రామానికి ఏర్పాటు చేసిన సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌లో గుర్తు తెలియని వ్యక్తులు ప్రతి రోజూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. దీంతో గ్రామస్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వేళాపాళాలేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌కు ఏర్పాటుచేసిన ఫీజువైరు తొలగించడంతో పగటి వేళల్లో బ్యాంకు సేవలు నిలిచిపోతున్నారు. అంతే కాకుండా ఏర్పాటు చేసుకున్న జెరాక్స్ సెంటర్లలో పలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మీసేవా కేంద్రంలో సైతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో అంధకారంలో ఉండాల్సి వస్తోందని, దొంగతనాలు జరిగే అవకాశాలున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మహిళలు చైతన్య వంతులు కావాలి

ఎక్సైజ్ సీఐ రేవతి



ప్రజల చేత ప్రమాణం చేయిస్తున్న ఎక్సైజ్ పోలీసులు

పెనుకొండ : మద్యం బెల్ట్‌షాపుల నిర్మూలనకు మహిళలు చైతన్యం రావాలని ఎక్సైజ్ సీఐ రేవతి పేర్కొన్నారు. మంగళవారం ఎక్సైజ్ పరిధిలోని పెనుకొండ మండలం కొండంపల్లి, శెట్టిపల్లి తాండా, వీజీపాళ్యం, చోళేమర్రి, దొడగట్ట, చెరుకూరు, సోమందేపల్లి మండలం జూలకుంట, ఈదులబళాపురం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఎవరు నిర్వహించినా తమ దృష్టికి తీసుకురావాలని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ఎక్సైజ్ పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. సమావేశంలో ఎస్ఐలు శ్రీధర్, జబీవుల్లా, సిబ్బంది శెట్టిపల్లి వైస్ ఎంపీపీ సిద్దయ్య, సర్పంచ్ చలపతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముట్టడి

పెనుకొండ : రాబోవు పార్లమెంట్ సీతాకాల సమావేశంలో ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముట్టడి చేపట్టారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్దన్న, పోతు లయ్య, నారాయణ, తిప్పన్న, అంజి, రవి ఆధ్వర్యంలో కార్యకర్తలు జెండాలు పట్టుకుని ముఖ్యమంత్రికి వ్యతిరేక నినాదాలు చేపడుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం గేట్లను మూసివేసి బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ముఖ్యమంత్రి మీకోసం వస్తున్న పాద యాత్రలో మాదిగలలో పెద్ద మాదిగనవుతానంటూ వర్గీకరణకు పోరాడ తానంటూ గొప్పలు చెప్పడంతోపాటు చెప్పులు కుట్టారన్నారు. డప్పులు వాయించాడని, నల్లకండువాకూడా వేసుకున్నాడన్నారు. అధికారం వచ్చిన తరువాత వర్గీకరణ ఊసే ఎత్తకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఏఓ గోపాలక్రిష్ణకు వినతిపత్రం అందించారు.

వర్షం కోసం..

రొద్దం : మండలంలోని గౌరాజుపల్లి, గొబ్బరంపల్లి గ్రామాల్లో వర్షం కోసం గొడ్రాయికి ఆంజనేయస్వామికి మంగళవారం పూజలు నిర్వహించారు. గౌరాజుపల్లి గ్రామంలో బొడ్రాయికి బిందెలతో నీటిని పోసి ప్రత్యేక పూజలు చేశారు. గొబ్బరంపల్లి గ్రామంలో ఆంజనేయస్వామికి ప్రత్యేకంగా అలంకరించి ఆకుపూజ, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు అన్న దానం ఏర్పాటు చేశారు.



బొడ్రాయి వద్ద నీరు పోస్తున్న గౌరాజుపల్లి మహిళలు

డీఆర్ కొట్టాలలో విషజ్వరాలు



కాళ్ల నొప్పులు, జ్వరంతో మంచం పట్టిన వృద్ధుడు

రొద్దం : డీఆర్ కొట్టాల గ్రామంలో 15రోజులుగా విషజ్వరాల బారిన పడి దాదాపు 15మంది మంచానపడ్డారు. గ్రామంలో పలువురికి కాళ్ల చేతులు వాచిఉన్నాయి. లోకేశ్వర్‌నాయుడు అనే యువకుడికి డెంగీ లక్షణాలు కనిపించడంతో బత్తలపల్లికి తరలించినట్లు తల్లిదండ్రులు నాగరత్నమ్మ, వెం కటనారాయణలు తెలిపారు. వీరు సైతం జ్వరంతో బాధపడుతున్నారు. కేశవనాయుడు అనే వ్యక్తిని బెంగళూరుకు తరలించి చికిత్స చేయించినట్లు తెలిసింది. అంతేకాకుండా గ్రామంలో పలువురికి టైఫాయిడ్, విషజ్వరాలతో బాధపడుతున్నారు. కొండయ్య, వరలక్ష్మి, రామవయ్య, సరోజమ్మ, రోహిత్, తదితరులు జ్వరపీడితులుగా ఉన్నారు. ఇంతవరకు గ్రామానికి ఆరోగ్య సిబ్బంది జాడ కనబడలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

మరుగుదొడ్లు నిర్మించుకోండి

పెనుకొండ రూరల్ : మంజూరైన మరుగుదొడ్లు త్వరిత గతిన నిర్మించుకోవాలని తహసీల్దార్ హసీనా సుల్తానా తెలిపారు. మంగళవారం మండలంలోని మునిమడుగు, వెంకటగిరిపాళ్యం, గోనిపేట, నాగలూరు గ్రామాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభలు ఏర్పాటు చేశామన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు త్వరితగతిన పూర్తిచే యాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఓ రాజశేఖర్, సర్పంచ్ బైలాంజనేయులు, సరస్వతి, చంద్రారెడ్డి, ఏపీఓ రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : మండలంలో మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేయడానికి చర్యలు చేపడుతున్నట్లు ఎంపీడీఓ ఆజాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఓబులేసు తెలిపారు. గోరంట్ల మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గోరంట్ల మల్లాపల్లి, బూదిలి గ్రామాలకు 305 మ రు గుదొడ్లు మంజూరుకాగా 204పూర్తి కాగా మిగిలినవి పెండింగ్‌లో ఉన్నాయ న్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో మొదటి విడతగా గోనివారిపల్లికి 608కాగా 200పూర్తయ్యాయని పాలసముద్రంకు 500రాగా 250 మరుగుదొడ్లు పూర్త య్యాయన్నారు. ఆర్జీటీ ఆధ్వర్యంలో మలసముద్రానికి 570రాగా 180 పూర్త య్యాయి. మిగిలిన మరుగుదొడ్లు త్వరితగతిన నిర్మించేలా చూస్తామన్నారు. కాగా రెండో విడతగా ప్రభుత్వం వెలుగు ఆధ్వర్యంలో కొండా పురా నికి 314, వెంకటరమణపల్లికి 318 మరుగు దొడ్లు మంజూరయ్యాయి. ఆర్‌డ బ్ల్యుఎస్ ఆధ్వర్యంలో పులేరు గ్రామానికి 224మరుగుదొడ్లు మంజూరైనట్లు తెలిపారు.

పాపిరెడ్డిపల్లిలో పోలీసుల తనిఖీలు

సోమందేపల్లి(పెనుకొండ) : సోమందేపల్లి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో కార్డన్ సర్చ్‌లో భాగంగా పోలీసులు గ్రామంలోని ప్రతి ఇంటినీ ముమ్మరంగా సోదాలు చేపట్టారు. మంగళవారం పెనుకొండ ఎస్ఐ జనార్ధన్, సోమందేపల్లి ఎస్ఐ ప్రసాద్ వారి బృందం పాపిరెడ్డిపల్లి గ్రామంలో ప్రతి ఇంటిలో ముమ్మరంగా సోదాలు నిర్వహించారు. సమస్యాత్మక గ్రామాలలో ఎస్పీ ఆదేశాల మేరకు కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో ఎలాంటి మారణాయుధాలు లభించలేదన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడొద్దు

సోమందేపల్లి (పెనుకొండ) : ర్యాగింగ్ అనే భూతాన్ని పాఠశాల, కళాశాలలో తీవ్ర ఆటంకంగా మారాయని ఈ ర్యాగింగ్ భూతానికి విద్యార్థులు దూరంగా ఉండి చదువుపట్ల శ్రద్ధ వహించాలని ఎస్ఐ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ర్యాగింగ్ నిరోధంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నూతన విద్యార్థులను భయపెడుతూ వారిలో ఆత్మస్థైర్యం నశించే విధంగా చేయరాదన్నారు.ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్ఎం శేషగిరిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటోను ఢీకొన్న లారీ - ఒకరి మృతి

పెనుకొండ టౌన్ : మండలంలోని అమ్మవారిపల్లి వద్ద ఆటోను ఢీకొన్న గ్యాస్ లారీ సంఘటనలో మంగళవారం ఒకరు మృతి చెందారు. పెనుకొండ నుంచి గుట్టూరుకు వెళ్తున్న ఆటోలో అదే గ్రామానికి చెందిన అంగడి గోపాల్ చెన్నప్పరెడ్డిపల్లికి చెందిన డ్రైవర్ శ్రీనివాసులు వెళ్తున్నారు. అనంతపురం వైపు వెళ్తున్న గ్యాస్ ట్యాంకర్ వెనుక నుంచి ఢీకొనడంతో గోపాల్(50)అక్కడికక్కడే మృతి చెందాడు. డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. అంబులెన్స్‌లో పెనుకొండ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్ఐ జనార్దన్ సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు ఆరా తీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



ప్రమాదంలో మృతి చెందిన అంగడి గోపాల్

పుట్టపర్తిలో పర్యటించిన కియా ప్రతినిధులు

పుట్టపర్తి: కియా కార్ల కంపెనీ ప్రతినిధులు విస్తృత పర్యటన చేశారు. కలెక్టర్ వీరపాండ్యన్ ఆధ్వర్యంలో ఏపీ ఐపీ, కియా కంపెనీ ప్రతినిధులు కార్లలో మంగళ వారం పుట్టపర్తి పట్టణమంతా కలియతిరిగారు. కంపెనీ ప్రతి నిధులకు అవస రమైన క్వార్టర్స్ కోసం పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించినట్టు తెలుస్తోంది. గుట్టూరు వద్ద కియా కంపెనీని ఏర్పాటు చేస్తుండటం తెలిసిందే. అయి తే ఆ పరిసరాల్లో వీఐపీలకు అనువైన క్వార్టర్స్ లేకపో వడంతో పుట్టపర్తిలో పరిశీలించినట్టు తెలుస్తోంది.

ప్రయత్న లోపం



30 పడకల ఆసుపత్రికి తోడ్పాటు అందించని నాయకులు
స్థాయి పెంపుపై నివేదిక ఇవ్వాలంటున్న అధికారులు

కొత్తచెరువు: ప్రయత్న లోపంతోనే 30పడకల ఆస్పత్రి నిర్మాణం ఆలస్యమవుతుందని సర్వత్రా అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఆస్పత్రి ని ర్మాణానికి కావాల్సిన స్థలం కూడా చాలా ఉంది. ఈ నేపథ్యంలో మండల సర్వసభ్య సమావేశాల్లో తీర్మానాలు చేసి పం పారు. ప్రస్తుతం 30పడకల ఆస్పత్రి ఫైలు జిల్లా కేంద్రంలో చక్కర్లు కొడుతోంది. ఇదే సందర్భంలో కొత్తచెరువు, పెనుకొండ, చెన్నే కొత్తపల్లి, హిందూ పురం, ధర్మవరం, మడకశిర తదితర పీహెచ్‌సీల స్థాయిపెంపుపై నివేదికలను పంపాల్సిం దిగా అధికారులు కోరు తున్నారు. స్థానిక నాయకులు ఆస్పత్రి నిర్మాణానికి తమవంతు తోడ్పాటు అందిస్తే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీని వాస్ దాన్ని అమలు పరిచేం దుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.

ఎన్టీఆర్ వైద్యసేవలపై అవగాహన

బుక్కపట్నం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ వైద్యసేవ ఆోగ్యరక్షపై మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపాల్ శంకర్, డాక్టర్ రామయ్య ఎన్టీఆర్ వైద్యసేవల గురించి వివరించారు. 1044 రోగాలకు ఈ పథకాల ద్వారా వివిధ కార్పొరేట్ ఆస్పత్రుల్లో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించవచ్చన్నారు. ఈ పథకానికి తెలుపురేషన్‌కార్డు ఉన్న కుటుంబికులు అర్హులన్నారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర ఎల్లప్ప, పెద్దన్న, ఎన్ఎస్ఎస్ పీఓ ఓబిలేశు, అధ్యాపకులు ఓబయ్య, నాగభూషణ, రామన్న, జయప్ర కాశ్, రవీంద్ర, నాగరాజు వర్మ తదితరులు పాల్గొన్నారు.

వరుణుడి కటాక్షం కోసం పూజలు

కొత్తచెరువు: వరుణుడి కటాక్షం కోసం కే.లోచర్ల గ్రామస్థులు మంగళవారం పూజలు నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయి, లోకమ్మ, గంగమ్మ తదితర గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి వర్షాలు బాగా రావాలని ప్రార్థించారు. గ్రామంలోని ఇంటికొక బిందె చొప్పున బొడ్రాయికి జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామదేవ తలు లోకమ్మ, గంగమ్మలకు పూజలు చేశారు. సాయంత్రం లోచర్ల చెరువుకట్టపై గంగమ్మ గుడి వద్ద అన్నదానం చేపట్టారు. ఈ పూజాకార్యక్రమాల్లో గ్రామస్థులంతా పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



బోరుబండికి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి

పుట్టపర్తి: నగరపంచాయతీ పరిధిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి పేర్కొన్నారు. మంగళవారం గోవిం దపేటలో బోరు వేసేందుకు భూమి పూజ చేశారు. 20 వార్డుల్లో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఏ వార్డు నుంచి అయినా పిలుపు వస్తే వెంటనే వాటర్‌ట్యాంకర్ పంపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పుడా చైర్మన్ కడియాల సుధాకర్‌నాయుడు, నాయకులు చెన్నకేశవులు, రమణ, సత్యనారా యణ, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పక్కా గృహాలు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ పిట్టా ఓబుళరెడ్డి

ఓబుళదేవరచెరువు : అర్హత కల్గిన ప్రతి లబ్ధిదారులకు పక్కా గృహాలు ఇవ్వడమే లక్ష్యమని జడ్పీటీసీ పిట్టా ఓబుళరెడ్డి పేర్కొ న్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో గృహలబ్ధిదారుల ఎంపిక గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ సభలో తహసీల్దార్ ఎల్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు నిజాం, వర్క్‌ఇన్‌స్పెక్టర్ గంగాధర్, టీడీపీ నాయకులు నాగరాజు, మహబూబ్‌బాష, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ భూతాన్ని తరిమికొడదాం

ఓబుళదేవరచెరువు : విద్యార్థుల పాలిట భూతంలా మారిన ర్యాగింగ్‌ను కలసికట్టుగా తరిమి కొడతామని సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎస్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక విజ్ఞాన్ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ర్యాగిం గ్‌కు పాల్పడిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామక్రిష్ణ, కరస్పాండెంట్ ఫక్రొ ద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ సొసైటీ రుణాలు చెల్లించలేం

పుట్టపర్తి: కరువు కష్టాలు అంతాయింతా కాదు, ఇంటి నిర్మా ణం కోసం చేసిన అప్పులు చెల్లించే పరిస్థితిలో లేమంటూ ప లువురు రైతులు అధికారుల వద్ద తమ గోడు వెల్లబోసు కున్నారు. మంగళ వారం స్థానిక సహకార సంఘ భవనంలో హౌసింగ్ సొసైటీలో రుణాలు తీసుకున్న రైతులతో సమా వేశం నిర్వహించారు. ఈసం దర్భంగా సబ్ డివిజనల్ కోఆప రేటివ్ అధికారి లక్ష్మీనారాయణరెడ్డి, డీఆర్ రవిప్రసా ద్‌లు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా రుణాలను చెల్లించకపోతే నోటీ సులు పంపి వసూ లుకు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సూచించారు. తమ బాధలను ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లాలని వివరించారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరి

కొత్తచెరువు: ప్రతి ఒక్కరు వ్యక్తిగత మ రుగుదొడ్లను తప్పక నిర్మిం చుకోవాలని ఎంపీ డీఓ రఘునాథగుప్తా, తహసీ ల్దార్ వసంత కుమార్ తదితరులు కోరారు. మండలంలోని బం డ్లపల్లి, బైరాపురం, లింగా రెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఎవరైనా నిర్మించుకోలేకపోతే పీఆర్‌డీఎస్ ఆధ్వ ర్యంలో నిర్మించడానికి ఆ సంస్థ ప్రతినిధులు అంగీక రించారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసులు, కార్యద ర్శులు రమేశ్, రాజేశ్, కృష్ణమో హన్ పాల్గొన్నారు.

బుక్కపట్నం: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో అసం పూర్తిగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను లబ్దిదారులు వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. మంగళ వారం గూనిపల్లి గ్రామంలో నిలిచిపోయిన మరుగుదొడ్ల ని ర్మాణాలను ఎంపీడీఓ పరిశీలించారు. గూనిపల్లి, సిద్ధరాం పురం, మారాల, కృష్ణాపురం గ్రామాల్లో 1636 వ్యక్తిగత మరు గుదొడ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. అసంతపూర్తిగా ఉన్న వాటిని వారంలోపు పూర్తి చేయాలన్నారు.

ఓబుళదేవరచెరువు : మండలంలో ఎంపికైన లబ్ధిదారులు త్వరితగతిన మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీఓ కావలి నాగరాజు ఏపీఓ మంజుల, హౌసింగ్ ఏఈ సంపత్ కుమార్, పీఆర్‌జేఈ జమాల్‌బాష, వెలుగు ఏపీఎం నాగ మ ణిలు పేర్కొన్నారు. మంగళవారం ఓబుళదేవరచెరువు, సు న్నంపల్లి, తంగేడుకుంట, కొండకమర్ల, అల్లాపల్లి గ్రామాల్లో ప్రత్యేక అధికారులుగా నియమించిన వీరు మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగా హన కార్యక్రమంలో మండల కోఆప్షన్ నిజాం, సర్పంచు మారెన్న, ఎంపీటీసీ గంగన్నలతో పాటు సాంకేతిక సహాయ కులు లక్ష్మీకర్‌రెడ్డి, బాలక్రిష్ణ, కార్యదర్శులు ఎంజీ ప్రసాద్, మల్లికార్జున, టీడీపీ నాయకులు ఆదినారాయణనాయక్ తది తరులు పాల్గొన్నారు. వెంకటాపురంలో తహసీల్దార్ ఎల్‌రెడ్డి, సర్పంచు నాగిరెడ్డిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ఓబుళదేవరచెరువు : మండలంలోని మసకవంకపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు మం గళవారం ఉపాధ్యాయులు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఆ పాఠశాల హెచ్‌ఎం దామోదర్‌రెడ్డి అధ్యక్షతన 70 మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్థులను పంపిణీ చేస్తోందని, ఈ దుస్థులను విద్యార్థులు ప్రతి రోజూ పాఠశా లకు వేసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు కవిత, స్కూల్ కమిటీ ఛైర్మెన్ శ్రీనివాసులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం.. ఒకరి అరెస్టు

ఓడిసీ మండలంలోని దిగువపల్లి గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న అంజనప్ప షాపు పై దాడులు నిర్వహించి 20 మద్యం బాటిళ్ళు స్వాదీనం చేసుకుని అతన్ని అరెస్టు చేసినట్లు తనకల్లు ఎక్సైజ్ సీఐ హరిక్రిష్ణ, ఎస్ఐ సాధిక్ హుస్సేన్‌లు తెలిపారు. మంగళవారం బెల్టుషాపుల పై దా డులు నిర్వహించి మద్యం బాటిళ్ళు స్వాదీనం చేసుకుని అతనికి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా మద్యం బెల్టు షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోన్ నెం. 7396223919 ఫిర్యాదు చేస్తే బెల్టుషాపులపై దాడులు చేస్తామని తెలిపారు.

యాత్రికులకు సౌకర్యాలు కల్పించండి



వినతిపత్రం ఇస్తున్న బీసీ ఐక్యవేదిక నాయకులు

పుట్టపర్తిరూరల్: ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి వచ్చే యాత్రికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ బీ సీ ఐక్యవేదిక నాయకులు పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ విజ య భాస్కర్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఇటీవల మున్సిపాలిటీలో పందులు స్వైర విహారం చేస్తున్నా యన్నారు. దోమలబెడద విపరీతంగా పెరిగిపోయిందన్నారు. వాటి నివారణ కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప ట్టణాధ్యక్షుడు సూర్యగౌడ్, ఆది, జ్యోతిప్రసాద్, లక్ష్మీనారాయణ, శివప్ప, కోగిర సురేశ్, తిరుపతేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీకాతో వ్యాధులు దూరం

బుక్కపట్నం : విద్యార్థులకు ఎంఆర్ టీకా లు వేయడం వల్ల రెం డు వ్యాధులు దూరమ వుతాయని డాక్టర్ సునిల్ తెలిపారు. మండ లంలోని సిద్ధరాంపురం ఉన్నతపాఠశాల, ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సునిల్ మం గళవారం ఎంఆర్ టీకాలను వేశారు. కార్యక్ర మంలో హెల్త్ సూపర్‌వైజర్ రామ్మోహన్ చౌదరి, హెచ్‌సీ షఫి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయండి

బుక్కపట్నం: ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎం ఈఓ గోపాల్‌నాయక్ తెలిపారు. మంగళ వారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆ ఉత్తర్వులను ఎంఈఓ అంద జేశారు. ఆయన మాట్లాడుతూ...మండలంలో 30 మంది ఉపాధ్యా యులు బదిలీ అయ్యారని, వారిలో 15 మంది ఇతర మండలాలకు వెళ్లగా, 15 మంది ఇదే మండలంలో పనిచేస్తున్నారని తెలిపారు. కొత్తకోట, బుచ్చయ్యగారిపల్లి ప్రాథ మికోన్నత పాఠశాలలకు ఇద్దరు తెలుగుపం డిట్‌లు వచ్చినట్టు ఎంఈఓ తెలిపారు.

ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

నల్లమాడ : మండలంలోని చౌటకుంటపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ గాం డ్లపెంట మండలం, కటారుపల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్తున్న పార్వత మ్మ కు గ్రామస్తులు ఘనసన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం ఎన్ ఈ రామాంజినేయులు, స్కూల్ క మిటీ ఛైర్మెన్ , ఉపాధ్యాయులు పార్వత మ్మ కు పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పుట్టపర్తి: మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు ము న్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నా మని, సమావేశానికి ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, కౌన్సిల ర్లందరూ హాజరుకావాలని కమిషనర్ విజ యభాస్కర్‌రెడ్డి కోరారు. సమావేశంలో అభి వృద్ధి పనులు, పారిశుద్ధ్యం, తాగునీటిపై చర్చలు జరుగుతాయన్నారు.


ఘనంగా షాబాజ్ దీవాన్ వలీ గంధం మహోత్సవం

బొమ్మనహాళ్ : మండలంలోని కళ్లహోళ గ్రామంలో వెలసిన షాబాజ్ దీవాన్‌వలీ ఉరుసు మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ, బళ్లారి తదితర ప్రాంతాల నుంచి అనేక మంది భక్తులు తరలివచ్చి స్వామివారి దర్గాను సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా చాదర్లు, పుష్పమాలలు స్వామివారికి సమర్పించారు. అనంతరం ఆనవాయితీగా స్వామివారికి నిర్వాహకులు గంధం ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వామిదర్గా వద్ద చక్కెర చదివింపులు నిర్వహించారు.

లోకల్ గైడ్ (localguide)

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ రాష్ట్ర మంత్రి కాలవ శ్రీనివాసులు బుధవారం నంద్యాలలో ఉంటారు.



రాయదుర్గం : **మధు :** ఫిదా
కేబీ ప్యాలెస్ : నక్షత్రం
ఎస్‌వీ సినిమాక్స్ : గౌతమ్‌నందా
కణేకల్లు - **శ్రీ చిక్కణ్ణేశ్వర :** నక్షత్రం
ఉద్దేహాళ్ : **తాజ్ :** నక్షత్రం

నిత్యావసర సరుకుల ధరలు

కిలో కందిపప్పు రూ. 65, శెనగపప్పు 60, ఉద్దిబ్యాళ్లు 100, పెసరబ్యాళ్లు 90, పప్పులు 110, చింతపండు 120, పామాయిల్ 63, రిఫైండ్ ఆయిల్ 83, కొబ్బరినూనె 120, తెల్లగడ్డలు 60, చక్కెర 44, బెల్లం 55, వట్టి మిరపకాయలు 120, గోధుమపిండి 32, ఉప్మారవ్వ 40, కొబ్బరి 120, రాగులు 40, జొన్నలు 50, గోధుమలు 35, సోనామసూరి బియ్యం 55 (పాతవి).

తెలుగు యువత అధ్యక్షుడిగా వెంకటస్వామి నాయుడు



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటస్వామినాయుడు, ప్రవీణ్

రాయదుర్గం టౌన్ : పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా వెంకటస్వామి నాయుడు ఎంపికయ్యారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు పసుపులేటి రాజు, మంత్రి తనయుడు కాలవ భరత్ అధ్యక్షతన మంగళవారం మంత్రి కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. పట్టణ తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా కాంబ్లి ప్రవీణ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బీ రాఘవేంద్ర, ఎన్‌పీ సుభాష్, కార్యదర్శిగా మహేష్, నాగరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా హరికృష్ణ, ట్రెజరర్‌గా అబ్దుల్ వాహిద్, కార్యవర్గ సభ్యులుగా వైఎన్ రామక్రిష్ణ, రాఘవేంద్ర, మల్లికార్జున, నరసింహులు, గోపి, శ్రీనివాసులు, చిన్న వీరేష్, శ్రీనివాసులు సురేష్ బాబులను ఎన్నుకున్నారు. పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా వెంకటస్వామి నాయుడు రెండో సారి ఎన్నికకావడం విశేషం.

'సేవలను అందించినప్పుడే మంచి గుర్తింపు'



సన్మానం పొందిన ఉపాధ్యాయులు

రాయదుర్గం రూరల్ : ఉద్యోగులు పనిచేసిన చోట మంచి సేవలు అందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరయ్య, రఘునాథ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రాయంపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు హనుమంతరెడ్డి, నాగరాజు బదిలీ కావడంతో హెచ్‌ఎం రామచంద్రప్ప ఆధ్వర్యంలో సన్మానసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడం ఒక్క ఉపాధ్యాయుడికే సాధ్యమవుతుందన్నారు. ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు మల్లికార్జున, సిద్దప్ప, రామాంజినేయులు, ఎంపీటీసీ రామాంజినేయులు, ఎస్‌ఎంసీ ఛైర్మన్ మంజునాథ, వైస్ ఛైర్మన్ జానకమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో సౌకర్యాల పరిశీలన

కణేకల్లు : మండలానికి కేటాయించిన 108 అంబులెన్స్‌లో రోగులకు అత్యవసర చికిత్సలు అందజేసేందుకు సరైన సౌకర్యాలు ఉన్నాయా లేదా అనే విషయాలను డివిజనల్ అధికారి కే మోహన్ బాబు మంగళవారం పరిశీలించారు. అన్ని రకాల వైద్య పరికరాలు పనిచేస్తున్నాయా, క్షతగాత్రుల సమాచారం వచ్చిన వెంటనే స్పందిస్తున్నారా అనే విషయాలను ఆరా తీశారు. అలాగే 108లో రికార్డులను పరిశీలించి ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండి అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందజేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ మోహన్, పైలెట్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల్లో వ్యాధి నివారణకే ఎంఆర్ టీకాలు



బొమ్మనహాళ్‌లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

రాయదుర్గం రూరల్ : అర్హులైన చిన్నారులందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ అందించాలని ఆవులదట్ల పీహెచ్‌సీ వైద్యుడు కార్తీక్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఆర్‌బీవంక, ఆర్‌బీవంక గొల్లలదొడ్డి, చదం, చదం గొల్లలదొడ్డి, నాగిరెడ్డిపల్లి, వేపరాల, కాశీపురం, కెంచానపల్లి గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రామాంజినేయులు, పాతక్క, ఏఎన్‌ఎంలు చంద్రకళ, సరోజ, హెచ్‌ఎంలు తాడెప్ప, బసవరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

కణేకల్లు : చిన్నారుల్లో పలు వ్యాధుల నివారణకే మీజిల్స్ రూబెల్లా టీకాలు వేస్తున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారి నాగభూషణం తెలిపారు. మంగళవారం స్థానిక లిటిల్ ఏంజిల్స్ కాన్వెంట్‌లో 380 మంది విద్యార్థులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాసులు, భారతి, ఏఎన్‌ఎం గౌరి, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ : బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట పీహెచ్‌సీ పరిధిలోని గోవిందవాడ, కళ్లహోళ, బొల్లనగుడ్డం గ్రామాల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. గోవిందవాడలో ఎంఆర్ వ్యాక్సిన్ కేంద్రాన్ని సర్పంచ్ దేవేంద్రప్ప ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ ఈరణ్ణ, డాక్టర్ గౌతమి, హెల్త్ సూపర్‌వైజర్లు బాబురాజు, క్రిష్ణవేణి, రమేష్, సీహెచ్‌వోలు లోకనాథ్, ప్రదీప్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సరోజ, ఆరోగ్య కార్యకర్తలు గోవర్దన్, రమణ తదితరులు పాల్గొన్నారు.

డీ హీరేహాళ్ : మండలంలో తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా చిన్నారులకు వేస్తున్న ఎంఆర్ టీకాల కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ రామాంజినేయులు తెలిపారు. మండలంలోని 14 వేల మంది 15 సంవత్సరాలలోపు పిల్లలకు గాను ఇప్పటివరకు ఆరు వేల మంది పిల్లలకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. డీ హీరేహాళ్, నాగలాపురం, గొడిశెలపల్లి గ్రామాలకు చెందిన 20 పాఠశాలల్లో టీకాల కార్యక్రమం ముగించినట్లు తెలిపారు. మంగళవారం లింగమనహళ్లిలో టీకాలు వేశారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యానిపుణులు లక్ష్మీనారాయణ, ఆరోగ్యవిస్తరణాధికారి రాజశేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాసులు, సీతమ్మ, రమణ, హేమలత, రామలక్ష్మీ, వసంత, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి : ఎంపీడీఓ

రాయదుర్గం రూరల్ : మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భారతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల్లో అర్హులైన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ సకాలంలో అందించాలన్నారు. గ్రామాల్లో డ్రైనేజీల్లో మురుగు పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారన్నారు. ఎంపీటీసీ రామాంజినేయులు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు 200 రోజుల పాటు పనిదినాలు కల్పించాలని అధికారులను కోరారు. ఆయా శాఖల అధికారులు అభివృద్ధి, చేపడుతున్న పనుల వివరాలను సభలో వివరించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు మాట్లాడుతూ రాయదుర్గం - అనంతపురం రైల్వేగేటు, కణేకల్లు రోడ్డులోని రైల్వేగేటు వద్ద ఓవర్ బ్రిడ్జిలు మంజూరైనట్లు తెలిపారు. ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ మండలంలో విద్యార్థులకు అనుగుణంగా బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. కొన్ని గ్రామాలకు సర్వీసులు నిలిపివేశామని, త్వరలోనే పునరుద్ధరిస్తామని తెలిపారు.

ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ నందకిషోర్ మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో మెచ్చిరి, చదం గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ డీఈ శ్రీనివాసులు, సీడీపీవో సరోజమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు : తహసీల్దార్



మాట్లాడుతున్న తహసీల్దార్ ఖతిజున్ కుబ్రా

డీ హీరేహాళ్ : మరుగుదొడ్లు నిర్మించుకోవడం వల్ల తమ ఆదాయంలోని 60 శాతాన్ని పొదుపు చేసుకోవచ్చునని తహసీల్దార్ ఖతిజున్ కుబ్రా పేర్కొన్నారు. మంగళవారం మడేనహళ్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆమె ప్రసంగించారు. మరుగుదొడ్లు లేకపోవడం వల్ల 90 శాతం అంటు వ్యాధులు ప్రజలకు వ్యాపిస్తున్నాయని, ఆరోగ్య అనర్థాలకు ప్రధాన కారణం బహిరంగ మల విసర్జనేనని చెప్పారు. మడేనహళ్లి, లక్ష్మీపురం గ్రామాల్లోని 400 కుటుంబాలు తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరారు. మరుగుదొడ్లు నిర్మించుకునేవారందరికీ ఆర్థిక సహాయం వెంటనే అందేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాబోధకులు లక్ష్మీ నారాయణ, సర్పంచ్ హనుమంతు, వీఆర్వో శ్రీకాంత్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ : ప్రతి గ్రామాన్ని ఓడీఎఫ్ గ్రామాలుగా మార్చేందుకు అధికారులు కంకణం కట్టుకోవాలని ఎంపీడీవో గంగన్న సూచించారు. ప్రస్తుతం మండలంలో ఎంపిక చేసిన ఎనిమిది గ్రామాలలో వంద శాతం మరుగుదొడ్లు పూర్తి చేయాలన్నారు. బుధవారం ఆయా గ్రామాలలో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లు, వాటికి అవసరమైన ఇసుక, ఇటుకలు, మేస్త్రీల ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 19వ తేదీ లోపు గ్రామాలలోని వ్యక్తిగత మరుగుదొడ్లు యుద్ధప్రాతిపదికన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం గ్రామాల వారిగా శాఖాధికారులను నియమించినట్లు తెలిపారు. ఆయా గ్రామాలలో అధికారితో పాటు కార్యదర్శి, వీఆర్వోలు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు, మరుగుదొడ్ల నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివయ్య, ఎంఈవో భీమప్ప, ఏఈలు, ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు, వీఆర్వోలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

కణేకల్లు : ప్రభుత్వం మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రెహానా బేగం లబ్ధిదారులకు సూచించారు. మంగళవారం మండలంలోని యర్రగుంట, బ్రహ్మసముద్రం, బెణకల్లు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్లను వారు పరిశీలించి లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటి వరకూ ఆయా గ్రామాల్లో కేటాయించిన వ్యక్తిగత మరుగుదొడ్లలో పెండింగ్‌లో ఉన్న వాటిని 15 రోజులలోపు పూర్తి చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సర్దానప్ప, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శివక్రిష్ణారెడ్డి, ఈవోఆర్డీ బారెన్‌సాబ్, తదితరులు పాల్గొన్నారు.



రహదారి వెడల్పు పనులు చేస్తున్న దృశ్యం

నేమకల్లు రహదారికి మరమ్మతులు

బొమ్మనహాళ్ : మండలంలోని నేమకల్లు ఆంజనేయస్వామికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం క్రషర్ యజమానులు బళ్లారి - కళ్యాణదుర్గం రహదారికి మరమ్మతులు చేస్తున్నారు. సుమారు 20 క్రషర్ యూనిట్ల యజమానులు రోడ్డు పనులు చేపట్టారు. వాహనాల రద్దీ అధికంగా ఉండడం, రోడ్డు గుంతలమయమై నేమకల్లు పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు అవస్థలు పడుతుండటంతో క్రషర్ యూనిట్ల యజమానులు స్పందించి పనులు చేపట్టారు. ప్రస్తుతం గ్రావెల్ రోడ్డులో దుమ్ము, ధూళి లేవకుండా నీరు చల్లేందుకు ఏర్పాట్లు చేసి శ్రావణ మాసం పూర్తయ్యేవరకు భక్తులకు ఇబ్బంది కలగకుండా పనులు చేయనున్నట్లు క్రషర్ యజమానుల సంఘం తెలిపింది.

పాఠశాల మైదానం అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్ : మండలంలోని దర్గాహోన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం అభివృద్ధి పనులను మంగళవారం ఎంపీడీవో గంగన్న ప్రారంభించారు. ఎస్ఎస్ఏ, ఉపాధి పథకం ద్వారా రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. గ్రామీణ విద్యార్థుల్లో క్రీడానైపుణ్యం పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించింది. ఈ నేపథ్యంలో నూతనంగా ఆటల పోటీల కోర్టులను ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ మునెప్ప, హెచ్‌ఎం క్రైస్ట్ మేరీ, పీడీ ప్రసాద్, సర్పంచ్ కేశప్ప, ముక్కన్న, సర్మస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సేవలు అందించాలి : ఛైర్‌పర్సన్



మెప్మా విభాగంలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

రాయదుర్గం టౌన్ : పట్టణ ప్రజలకు మున్సిపల్ అధికారులు పారదర్శకంగా సేవలు అందించాలని ఛైర్‌పర్సన్ ముదిగల్లు జ్యోతి కోరారు. పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారం శాఖల వారిగా విభాగాలను కమిషనర్ మోతీకృష్ణతో కలసి పరిశీలించారు. పరిపాలనా విభాగం, మెప్మా, టౌన్ ప్లానింగ్, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల మంజూరు విభాగాల్లో రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెప్మా విభాగంలో స్టేట్‌బ్యాంకు అధికారులు రుణాలు మంజూరు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆమె దృష్టికి తీసుకువచ్చారు.

తహసీల్దార్ భవన నిర్మాణానికి నిధుల మంజూరు

ఆత్మకూరు: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి రూ. కోటి నిధులు మంజూరైనట్లు మండల టీడీపీ కన్వీనర్ సూరి, మండల ప్రధాన కార్యదర్శి శశాంకచౌదరి మంగళవారం తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థలో ఉన్నందున రాష్ట్ర స్త్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి పరిటాల సునీత ప్రత్యేక చొరవతో రూ. కోటి నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. అధునాతన హంగులతో తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు నిధులు మంజూరు చేసిన మంత్రి పరిటాల సునీత, మండల టీడీపీ ఇన్‌చార్జ్ బాలాజీకి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో కార్యాలయం నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు వివరించారు.

విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలి : సీఐ

చెన్నేకొత్తపల్లి: మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ర్యాగింగ్ జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని రామగిరి సీఐ యుగంధర్ పేర్కొన్నారు. సీకే పల్లిలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో మంగళవారం ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐతో పాటు ఎస్ఐ మహ్మద్‌రఫీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ చట్ట వ్యతిరేక చర్యలని, దానివల్ల విద్యార్థుల భవిష్యత్తును పూర్తిగా కోల్పోవాల్సి వస్తుందన్నారు. వాటి వల్ల విలువైన జీవితాన్ని పోగొట్టుకోవడంతో పాటు సమాజంలో చెడ్డపేరు కూడా వస్తుందని, విద్యార్థులు అవగాహనతో బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అలా ర్యాగింగ్ జోలికి వెళ్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, నిర్భయచట్టంతో పాటు ఇతర చట్టాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ యుగంధర్

ఇంటి స్థలాల కోసం రిలేదీక్షలు

ఆత్మకూరు: ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు రిలే దీక్షలు నిర్వహించారు. ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని, ఇంటి పట్టాలు మంజూరు చేసేంతవరకూ రిలే దీక్షలు విరమించబోమని హెచ్చరించారు. పలుసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా స్పందన లేదని విమర్శించారు. గ్రామంలో వందలాది మంది అర్హులైన వారు ఉన్నా వారికి ఇంటిపట్టాలు మంజూరులో నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఓబులేసు, అక్కులన్న పాల్గొన్నారు.

పెద్దలైట్ల ఏర్పాటు

ఆత్మకూరు: మండల కేంద్రంలో పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన నాలుగు పెద్దలైట్లను మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అట్టహాసంగా ప్రారంభించారు. గ్రామంలోని బీసీ కాలనీలోని చాకలిగేరి, అంగన్‌వాడీ సెంటర్, పీర్ల మసీదు దగ్గర పెద్దలైట్లను ప్రారంభించారు. ఒక్కో విద్యుత్ స్తంభానికి నాలుగు లైట్లు ఏర్పాటు చేశారు. వీటిని ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులు, గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. చాలా ఇబ్బందిగా ఉండే ప్రాంతంలో పెద్దలైట్లు ఏర్పాటు చేయడం హర్షనీయమని నాయకులు పేర్కొన్నారు. రూ. 4 లక్షలకు పైగా ఖర్చుచేసి పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా పెద్దలైట్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీటి ఏర్పాటుకు కృషి చేసిన మంత్రి పరిటాల సునీత, యువనాయకుడు పరిటాల శ్రీరామ్, మండల టీడీపీ ఇన్‌చార్జ్ బాలాజీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కుళ్లాయప్ప, వైస్ ఎంపీపీ ప్రతాప్, మండల టీడీపీ కన్వీనర్ సూరి, మండల ప్రధాన కార్యదర్శి శశాంకచౌదరి, నాయకులు శ్రీనివాస చౌదరి, వేణుగోపాల్, రవీంద్రారెడ్డి, ఓబులపతి, సుధాకర్ రెడ్డి, రామదాసు, పూల ఓబులపతి, ఆనంద్, సుధాకర్, నారాయణ, సూరి, వన్నూరప్ప, బొమ్మయ్య పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ పాఠశాలలో... మండల కేంద్రమైన ఆత్మకూరులోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా పెద్దలైట్లు ఏర్పాటుచేశారు. వీటి ఏర్పాటుతో పాఠశాల విద్యార్థులకు రాత్రి వేళల్లో ఇబ్బందులు లేకుండా ఉంటుందన్నారు. ఇలాంటి పెద్దలైట్లు పాఠశాలలో మరొకటి ఏర్పాటు చేయాలని ఎస్ఓ లలిత ట్రస్ట్ నిర్వాహకులను కోరారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

కనగానపల్లి: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని వైద్యాధికారి నారాయణస్వామినాయక్, సూపర్‌వైజర్ సుధాకర్ పేర్కొన్నారు. కేఏన్ పాళ్యం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వారు వివరించారు. అదేవిధంగా మద్దులచెరువు, భానుకోట, కేఏన్.పాళ్యం, వేపకుంట ప్రాథమిక, జిల్లాపరిషత్ పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు.

క్రైస్తవ బిడ్డవై... సైతాన్ బిడ్డగా ప్రవర్తిస్తావా..!

శింగనమల: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ క్రైస్తవ బిడ్డ అయి.. సైతాన్ బిడ్డగా ప్రవర్తిస్తున్నాడని ఎమ్మెల్సీ పామిడి శమంతకమణి ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల సు దీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై అనుచితవ్యాఖ్యలు చేయడం తగదన్నారు. మంగళవారం అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుపై జగన్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నేత జగన్ ఒక సైతాన్‌లా రాష్ట్రంలో తిరుగుతూ ఆయన తండ్రి వయస్సు ఉన్న చంద్రబాబు పై మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రజలే బుద్ధి చెబు తారన్నారు. కార్యక్రమంలో శింగనమల జడ్పీటీసీ అమ్మలదిన్నె శాలిని, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు దేగల కృష్ణమూర్తి, మారుతినాయుడు, ఎంపీపీ నాగరాజు, మసూల చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాఖీ పండుగనూ రాజకీయం చేయడం వైసీపీకే చెల్లింది : విప్

అన్నాచెల్లెళ్ల ఆప్యాయంగా జరుపుకునే రాఖీ పండుగను కూడా వైసీపీ మహిళా నేత రోజా రాజకీయం చేయటం బాధాకరమని ప్రభుత్వ విప్ యామినీబాల ఖండించారు. మంగళవారం ఆంధ్రజ్యోతితో ఆమె మాట్లాడారు. రాఖీ పండుగనాడు సోదరులకు రాఖీ కట్టి ఆశీర్వాదం పొందడం మన సాం ప్రదాయమని, నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి ఖరారు కావడంతో అక్కసుతోనే రోజా ఇష్టారాజ్యంగా విమర్శిస్తున్నారన్నారు. రోజా వీధికుక్కలా వ్యవహరిస్తూ నోటికి వచ్చినట్లు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నోటిదురుసుతో అసెంబ్లీలో ఏడాది పాటు సస్పెండ్ అయినా బుద్ధి రాలేదన్నారు.

ఆర్ఎంను కలిసిన ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ఆర్ఎం చిట్టిబాబును మంగళవారం ఆయన చాంబర్‌లో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ.... జిల్లాలోని కసాపురం, నేమకల్లు, మురిడిలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయాల సందర్శనకు ఆర్టీసీ ఉచిత బస్సులను ఉద్యోగులకు వేసిందన్నారు. ఇందుకు ఆర్ఎంకు సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదే విధంగా ఉద్యోగులకు దూరప్రాంతాల బస్సుల్లో ప్రయాణించుటకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు చంద్రమౌళిరెడ్డి, బాలసుబ్రమణ్యం, రామిరెడ్డి, చిన్నపరెడ్డి, ప్రభాకర్, నాగారాజారావు, రఘుపతి పాల్గొన్నారు.

డ్రిప్పు కోసం దరఖాస్తు చేసుకోండి

రాప్తాడు: బోరు బావుల్లో నీరున్న రైతులు డ్రిప్పుకోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఏఓ శరత్ తెలిపారు. డ్రిప్పు పరికరాలు కావాల్సిన రైతులు మీసేవా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన రైతులందరికి సబ్సిడీతో డ్రిప్పు పరికరాలు అందజేస్తామన్నారు. డ్రిప్పు పరికరాలు వాడకం ద్వారా తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు సాగుచేసే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్నారు.

'వృద్ధురాలికి పింఛన్ ఇప్పిస్తాం'

అనంతపురం సప్తగిరిసర్కిల్: రూరల్ మండల పరిధిలోని కురుగుంటకు చెందిన పద్మావతమ్మ అనే వృద్ధురాలికి పింఛన్ ఇప్పిస్తామని టీడీపీ మాజీ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పింఛన్ ఇప్పించండి అంటూ కలెక్టర్‌కు పద్మావతమ్మ వినతిపత్రం ఇచ్చిన సంగతి ఆంధ్రజ్యోతిలో మంగళవారం ప్రచురించిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన మాట్లాడుతూ ఆమె తమ గ్రామానికి వచ్చిన అనంతరం ఆధార్ కార్డు, రేషన్‌కార్డు ఇప్పించామన్నారు. మంత్రి పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లి పద్మావతమ్మకు త్వరలోనే పింఛన్ మంజూరు చేయిస్తామన్నారు.

టీకాల పరిశీలన

రామగిరి: మండలంలో జరుగుతున్న ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ యుగంధర్ మంగళవారం పరిశీలించారు. శుక్రవారం కుంటిమద్ది అంగన్‌వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం జరుగుతుండగా, ఆయన ఆకస్మికంగా వెళ్లి పరిశీలించారు. టీకాలు వేయించుకోని పిల్లల్ని గుర్తించి వారందరికీ ఒకరోజు ఈకార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా వ్యాక్సిన్ బాటిళ్ల భద్ర పరచడంపై సూచనలు, సలహాలు అందించారు. ప్రతి ఒక్కరికీ దీనిపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ రాజశేఖర్, ఆరోగ్య సిబ్బంది తిరుపాల్‌నాయక్, గంగమ్మ, సుబ్బలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఉచిత దంతవైద్య శిబిరం

రామగిరి: మండలంలోని గంగంపల్లి గ్రామ ఆర్డీటీ ఆస్పత్రిలో మంగళవారం ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించారు. స్పెయిన్ నుంచి వచ్చిన వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొంది. దంతాలకు సంబంధించి పరీక్షలు చేసి రోగులకు ఉచితంగా మందులు అందించారు. ఈ వైద్య శిబిరానికి సమీప గ్రామాల నుంచి ప్రజలు హాజరయ్యారు.

అర్హులందరికి ఎన్టీఆర్ గృహాలు

రాప్తాడు: గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులందరికి విడతల వారిగా ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామని తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. మంగళవారం బండమీదపల్లి, గొర్రిగుంట, బుక్కచెర్లకొత్తపల్లి, గొల్లపల్లి, హంపాపురం గ్రామాల్లో గృహనిర్మాణ లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... అర్హులైన పేదలకు సొంత ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దగ్గుపాటి శ్రీనివాసులు, ఆర్ఐ కుళ్లాయప్ప, వీఆర్ఓ గోవిందునాయక్, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి పాల్గొన్నారు.

'పది రోజుల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

అనతపురం సప్తగిరిసర్కిల్: పది రోజులలోపు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ గ్రామస్థులకు సూచించారు. మంగళవారం అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఇటుకలపల్లి, కక్కలపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యక్తిగత మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారని వివరించారు. ఈ నేపథ్యంలో మండలంలోని ప్రజలు వారికి సంబంధించిన వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇటుకలపల్లి సర్పంచ్ పెద్దిరెడ్డి, కక్కలపల్లి సర్పంచ్ లక్ష్మీనరసమ్మ, ఇటుకలపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు, కక్కలపల్లి టీడీపీ నాయకులు శంకర్, చెన్నక్రిష్ణ, పంచాయతీ కార్యదర్శులు సురేష్, రఘురామ్ పాల్గొన్నారు.


ఇటుకలపల్లి గ్రామస్థులతో మాట్లాడుతున్న ఈఓఆర్డీ

కనగానపల్లిలో: ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకుని స్వచ్ఛభారత్‌కు పాటుపడాలని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. మరుగుదొడ్లు మంజూరై వాటి నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి మంగళవారం అధికారులు గ్రామసభలు నిర్వహించారు. భానుకోటలో ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, బద్దలాపురంలో ఈఓఆర్డీ మమతాదేవి, దాదలూరులో ఏపీఓ జయమ్మ, నర్సంపల్లిలో తహసీల్దార్ సుధామణి, వేపకుంట, మద్దులచెరువులో పీఆర్ జేఈ మాధవకృష్ణ, కోనాపురంలో ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ కిరణ్‌తేజ్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఆయా పంచాయతీలకు సంబంధించి 2,750 మరుగుదొడ్లు మంజూరయ్యాయని, వాటిని ఈనెల 19లోపు పూర్తి చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు. నిర్మాణం అయిన వెంటనే బిల్లులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఓబిలేశు, కార్యదర్శులు శ్రీనివాసులు, కీర్తన, ముస్తఫా, నరసింహారెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరులో: మండలంలో వంద శాతం మరుగుదొడ్ల పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. మండలంలోని వడ్డుపల్లి, మదిగుబ్బ, సనప గ్రామాల్లో మరుగుదొడ్లపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎన్ని మంజూరయ్యాయి, ఎన్ని పూర్తీఅయ్యాయి అనే కోణంలో విచారించి వెంటనే వాటిని పూర్తి చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది మరుగుదొడ్లు పూర్తి చేయడానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరిలో: మండలంలోని గరిమేకలపల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై గ్రామసభలు నిర్వహించారు. ఆర్‌డబ్ల్యుఎస్, మండల పరిషత్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొని నిర్మాణాల గురించి తెలిపారు. ఇంటింటికి తప్పనిసరిగా వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలని, అందుకు ప్రభుత్వం రూ.15 వేలు చొప్పున అందిస్తోందని తెలిపారు. మరుగుదొడ్లు లేకపోవడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే

యల్లనూరు : స్థానిక పాతపేట 5వ వార్డులో వైద్య సిబ్బంది మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. మలేరియా జ్వరాలు అదుపులోకి రాకపోవడంతో అడిషనల్ డీఎంఅండ్‌హెచ్ఓ ఆదేశాల మేరకు రోజుకో వార్డు చొప్పున సర్వే చేపట్టారు. ఇంటి ఆవరణలో నిల్వచేసుకున్న నీటిని, పాతటైర్లు, చెత్తకుప్పలను తొలగించారు. జ్వర పీడితుల రక్తనమూనాలు సేకరించి మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రైస్తవ బిడ్డవై... సైతాన్ బిడ్డగా ప్రవర్తిస్తావా..!

- ముఖ్యమంత్రిపై జగన్ అనుచిత వ్యాఖ్యలు తగవు
- ఎమ్మెల్సీ శమంతకమణి


విలేకరులతో మాట్లాడుతున్న శమంతకమణి

శింగనమల: ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ క్రైస్తవ బిడ్డ అయి.. సైతాన్ బిడ్డగా ప్రవర్తిస్తున్నాడని ఎమ్మెల్సీ పామిడి శమంతకమణి ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై అనుచితవ్యాఖ్యలు చేయడం తగదన్నారు. మంగళవారం అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుపై జగన్ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నేత జగన్ ఒక సైతాన్‌ల రాష్ట్రంలో తిరుగుతూ ఆయన తండ్రి వయస్సు ఉన్న చంద్రబాబుపై మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ముఖ్యమంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శింగనమల జడ్పీటీసీ అమ్మలదిన్నె శాలిని, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు డేగల కృష్ణమూర్తి, మారుతినాయుడు, ఎంపీపీ నాగరాజు, మసూల చంద్రమోహన్, జొన్న రామయ్య, మదిరేపల్లి రవీంద్రరెడ్డి, దాసరి గంగాధర్, వెంకటేశ్, సోము, సాకే నారాయణస్వామి, రమణప్ప, లక్ష్మి, నారాయణ, ఎంపీటీసీ శ్రీనివాసులు, సర్పంచ్ ఆదిశేషయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

రాఖీ పండుగనూ రాజకీయం చేయడం వైసీపీకే చెల్లింది : విప్

శింగనమల: అన్నాచెల్లెళ్ల ఆప్యాయంగా జరుపుకునే రాఖీ పండుగను కూడా వైసీపీ మహిళా నేత రోజా రాజకీయం చేయటం బాధాకరమని ప్రభుత్వ విప్ యామినీబాల ఖండించారు. మంగళవారం ఆంధ్రజ్యోతితో ఆమె మాట్లాడారు. రాఖీ పండుగనాడు సోదరులకు రాఖీ కట్టి ఆశీర్వాదం పొందడం మన సాంప్రదాయమని, నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి ఖరారు కావడంతో అక్కసుతోనే రోజా ఇష్టారాజ్యంగా విమర్శిస్తున్నారన్నారు. రోజా వీధికుక్కలా వ్యవహరిస్తూ నోటికి వచ్చినట్టు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. నోటిదురుసుతో అసెంబ్లీలో ఏడాది పాటు సస్పెండ్ అయినా బుద్ధి రాలేదన్నారు. లక్షల కోట్ల అవినీతికి పాల్పడి, జైలు జీవితం గడిపిన జగన్మోహన్ రెడ్డి పార్టీలో ఉంటున్న రోజా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నిపగటి కలలు కన్నా నంద్యాలలోనూ, ఆ తర్వాత సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం విజయం ఖాయమని, రోజాలాంటి వారు రోడ్డున పడతారని తెలిపారు.

వర్షం కోసం పూజలు

నార్పల: స్థానిక పెద్దమ్మ అమ్మవారికి మంగళవారం వర్షం కోసం ప్రత్యేక పూజలు చేశారు. వర్షం కురిసి సమృద్ధిగా పంటలు పండి రైతులు బాగుండాలని జంతుబలులిచ్చారు. కార్యక్రమంలో ఆలయ పూజారి చిలమకూరి దేవా, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

జింక్, జిప్సం పంపిణీ

నార్పల: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం జింక్, జిప్సం పంపిణీ కొనసాగింది. మండల వ్యాప్తంగా 147 మంది రైతులకు పంపిణీ చేశారు. అర్హులైన రైతులందరికి వందశాతం సబ్సిడీతో ఇస్తున్నామన్నారు. మరో వారం రోజులు పాటు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు వీరాంజి మాస్తాన్, రామక్రిష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ పూర్తి

నార్పల: స్థానిక పంచాయతీ పరిధిలో మంగళవారం పింఛన్ల పంపిణీ ప్రక్రియ పూర్తి చేశామని పంచాయతీ కార్యదర్శి గోపాల్ తెలిపారు. మొత్తం 2,432 పింఛన్లు ఉండగా, అందరికీ పంపిణీ చేశామని చెప్పారు.

విధులు సక్రమంగా నిర్వహిస్తేనే గుర్తింపు : ఎంఈఓ

శింగనమల: ఉపాధ్యాయులు విధులు సక్రమంగా అంకితభావంతో నిర్వహిస్తే మంచి గుర్తింపు వస్తుందని ఎంఈఓ సాంబశివారెడ్డి తెలిపారు. మండల వ్యాప్తంగా బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు మండల ఎంఆర్‌సీలో ఎంఈఓ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది రమేష్, శంకర్‌రెడ్డి, క్రిష్ణ, ఆనంద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెన్నానదిలో పంటలు సాగు చేస్తే చర్యలు : తహసీల్దార్

గార్లదిన్నె: పెన్నానదిలో పంటలు సాగుచేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ గోపాల్‌రెడ్డి మండలంలోని కేశవాపురం రైతులకు సూచించారు. మండలస్థాయి అధికారులు వివిధ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి వ్యక్తి గత మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. అందులో భాగంగా కేశవాపురంలో తహసీల్దార్ గ్రామ సభ నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలన్నారు.గ్రామ సమీపంలో పెన్నానదిలో కొందరు అక్రమంగా పంటలు సాగుచేస్తున్నారని, చర్యలు తప్పవన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

నార్పల: మండలంలోని దుర్గం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని మంగళవారం గ్రామస్థులు నడిపెన్న, సోము, కిష్టయ్య ఈఓఆర్డీ సాల్మాన్‌కు వినతిపత్రం అందజేశారు. తాగునీటి బోరు నుంచి పైప్‌లైన్ వేస్తే సమస్య తీరుతుందన్నారు. చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు రామాంజి, పెద్దన్న, కుళ్ళాయప్ప, కేశవ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అనంత లక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల సర్వే

బుక్కరాయసముద్రం : అనంతపురం- తాడిపత్రి రహదారిలో ఇటీవల వరుస ప్రమాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రమాదాల నివారణ కోసం అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు అనంతపురం-తాడిపత్రి రోడ్డులో మంగళవారం సర్వే చేపట్టారు. ప్రరోడ్డు నిర్మాణంలో తప్పులతో పాటు ప్రమాద సూచిక బోర్డుల ఏర్పాటు, మలుపుల్లో రోడ్డు నిబంధన సూచికలు ఏర్పాటు చేస్తే కొంత మేరకు ప్రమాదాలు తగ్గుతాయని విద్యార్థులు నివేదిక ఇచ్చారు. వాహనాలు ఓవర్‌టేక్ చేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విద్యార్థుల సర్వేలో తేలినట్లు తెలిపారు.

సామాజిక సేవలపై అవగాహన కల్పించాలి : ఎస్ఐ

సలకంచెరువు (శింగనమల): విద్యార్థులకు సామాజిక సేవలపై అవగాహన కల్పించాలని ఎస్ఐ హమీద్‌ఖాన్ తెలిపారు. మంగళవారం సలకంచెరువు జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన 300 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. కష్టపడి చదువుకుని భవిష్యత్‌లో లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షించారు.


నోట్ పుస్తకాలు అందజేస్తున్న ఎస్ఐ

దివ్య దర్శనం పేదలకు వరం : జడ్పీటీసీ


బస్సుకు జెండా ఊపుతున్న విశాలాక్షి

గార్లదిన్నె: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన దివ్య దర్శనం పేద ప్రజలకు వరమని జడ్పీటీసీ విశాలాక్షి పేర్కొన్నారు. దివ్య దర్శనం వెళుతున్న ప్రజలకు మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట బస్సుకు జడ్పీటీసీ, ఎంపీపీ నాగరాజు పూజలు చేసి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు పలుదేవాలయాల దర్శనం కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా దివ్య దర్శనం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈఈ సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొడిదల రామకృష్ణ, బూడేదు ఎంపీటీసీ యల్లమ్మ, టీడీపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లపై సర్వే

బుక్కరాయసముద్రం : గ్రామాల్లో పక్కాగృహాలు లేని వారి సంఖ్య, వ్యక్తిగత మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించడానికి మంగళవారం రెవెన్యూ, హౌసింగ్ అధికారులు సర్వే చేపట్టారు. మండలంలోని బొమ్మలాటపల్లి, చెన్నంపల్లిలో హౌసింగ్ అధికారులు ఎన్టీఆర్ పక్కాగృహాలు లేని లబ్ధిదారులను గుర్తించడానికి హౌసింగ్ ఏఈ విజయ్‌భాస్కర్ సర్వే చేపట్టారు. కొర్రపాడు గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లపై తహసీల్దార్ రామక్రిష్ణయ్య, ఆర్ఐ చాంద్‌బాషా, వీఆర్వోలు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు సర్వే చేపట్టారు.

గార్లదిన్నె: అర్హులైన పేదలకు ఎన్టీఆర్ గృహాలు మంజూరుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ముకుందాపురం, తిమ్మంపేట, యర్రగుంట్ల గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ప్రజాసాధికార సర్వేలో ఇళ్లు లేవని పేదలు దరఖాస్తు చేసుకున్నారన్నారు. అర్హులను గుర్తించి ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంఈఓ చంద్రానాయక్, వర్క్‌ఇన్‌స్పెక్టర్, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

నార్పల: మండలంలోని బొందలవాడ, చామలూరు, గుంజేపల్లి గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గృహాల మంజూరుపై గ్రామసభ నిర్వహించారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరూ అర్హులేనన్నారు. అనంతరం 98 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యతోనే దేశాభివృద్ధి : సీఐ

గార్లదిన్నె: విద్యార్థినీ విద్యార్థులు విద్యలో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆత్మకూరు రూరల్ సర్కిల్ సీఐ శివనారాయణస్వామి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని మర్తాడు జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టారు. సీఐతో పాటు ఎస్ఐ ప్రదీప్‌కుమారులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో విద్య ఎంతో గొప్పదన్నారు. పోటీ ప్రపంచంలో ఎన్ని కష్టాలు ఎదురైనా చదువును మాత్రం వదులుకోరాదన్నారు. కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్‌ను ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా కార్పొరేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలన్నారు. మీమంతా కూడా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుని ఈ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.

ఇందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం మీజిల్స్ రూబెల్లా వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిదేవి, ఉపాధ్యాయులు శంకర్‌రెడ్డి, జయరామనాయుడు, సూరిబాబు, వేణుగోపాల్, ప్రవీణ్‌కుమార్, శ్రీనివాసులుతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

తహసీల్దార్ విజయకుమారిపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ


జేసీకి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

శింగనమల: శింగనమల తహసీల్దార్‌గా విధులు నిర్వహించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గుత్తి తహసీల్దార్ విజయకుమారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురంలో జాయింట్ కలెక్టర్ రమామణిని శింగనమల నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి బీ గోపాల్, మండల కార్యదర్శి చెన్నప్పయాదవ్‌లు తహసీల్దార్ విజయకుమారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మండలంలో వంకలు, గుట్టలు, భూములు ఇష్టారాజ్యంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి రూ.2 కోట్లకు పైగా అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు పోతన్న, మధు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఉండాలి


పెరవలిలో నిర్వహించిన గ్రామసభ

శింగనమల: మండలంలోని ప్రతి గ్రామానికి ఇంటింటికి మరుగుదొడ్లు ఉండాలని ఎంపీడీఓ జయరాములు తెలిపారు. మంగళవారం మండలంలోని పెరవలి, తరిమెల, సోదనపల్లిలో మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించారు. ఎంపీడీఓ జయరాములు మాట్లాడుతూ గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాల కోసం నిధులు ఉన్నాయని, లబ్ధిదారులకు నిర్మాణాలు పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. నీ బండమీదపల్లిలో 50 మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయినా ఇంతవరకూ బిల్లులు ఇవ్వలేదని లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. కార్యక్రమంలో ఐఎంపీ నీలామణి, ఏపీఓ ఓబన్న, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ శ్రీలత, టీడీపీ నాయకుడు మారుతినాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

నార్పల: మండలంలోని కేశేపల్లిలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత ఆధ్వర్యంలో విద్యార్థులకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం 2,703 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, ఎంపీటీసీ నాగరాజు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

తాడిపత్రి రూరల్ : ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో పథకాలు ప్రజల ముందుకు తెచ్చారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కాలనీవాసులకు సర్పంచ్ చింబిలి వెంకటరమణ తెలిపారు. మండలంలోని గన్నెవారిపల్లికాలనీలోని నాయిబ్రాహ్మణ ఫంక్షన్‌హాలులో మంగళవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ చలపతి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ గృహకల్ప గ్రామసభ నిర్వహించారు. పేదప్రజలకు ప్రతిఒక్కరికీ ఇల్లు ఉండాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని తేవడం జరిగిందన్నారు. పథకాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వాసుపత్రికి కొత్త డాక్టర్లు


డాక్టర్లు సూర్యప్రకాష్‌రెడ్డి, సురేఖ, హిమబిందు

తాడిపత్రి టౌన్ : స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం నూతన డాక్టర్లు నియామకమయినట్లు ఇన్‌చార్జి సూపరింటెండెంట్ అజేంద్ర తెలిపారు. ఎండీ జనరల్ డాక్టర్ సూర్యప్రకాష్‌రెడ్డి, కంటివైద్యురాలు హిమబిందు, ఈఎన్‌టీ డాక్టర్ సురేఖలు బాధ్యతలు తీసుకున్నారన్నారు. వీరంతా ప్రొద్దుటూరు నుంచి ఇక్కడికి బదిలీ అయ్యారు. మరో ముగ్గురు డాక్టర్లు ఇంకా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. వీరిలో వ్యాధి నిర్ధారణ నిపుణులు ప్రసన్న, జనరల్ సర్జన్ సునీల్ కళ్యాణ్, ఆర్థోపెడిక్ సర్జన్ సుధాకర్‌లు త్వరలో రానున్నారని తెలిపారు.

తీరనున్న రోగుల కష్టాలు

కొత్త డాక్టర్ల నియామకంతో ఇక రోగుల కష్టాలు తీరనున్నాయని పలువురు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత వేధించింది. కేవలం నలుగురు వైద్యులతోనే ఇన్నాళ్లూ నెట్టుకొచ్చారు. దీనివల్ల సరైన వైద్యసేవలు అందక రోగులు తీవ్రంగా ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా పేదలు మరింత ఇబ్బందులు పడేవారు. ఇంతవరకు ఈ ఆస్పత్రిలో కన్ను, చెవి, ముక్కు, నోటికి సంబంధించిన డాక్టర్లు లేరు. దీంతో దీనికి సంబంధించిన వ్యాధులతో వచ్చేవారు ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా పేదలు ప్రైవేటు ఆస్పత్రుల్లో వేలకు వేలు ఖర్చుపెట్టలేక అష్టకష్టాలు పడేవారు. తాజాగా ఈ వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు నియమించబడడంతో పేదలకు మేలు చేకూరనుంది.

స్పెయిన్ దేశస్థుల ఆత్మశాంతి కోసం

కొవ్వొత్తుల ప్రదర్శన

యాడికి : ఆర్డీటీ సేవాకార్యక్రమాలను పరిశీలించి పేదప్రజలకు విరాళాలిచ్చేందుకు వచ్చి రోడ్డుప్రమాదంలో మృతిచెందిన స్పెయిన్ దేశస్థుల ఆత్మ శాంతించాలని మండలకేంద్రంలో లియోక్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక విజన్ స్కూల్ వద్దనుంచి కొవ్వొత్తులతో ప్రదర్శనగా గాంధీ విగ్రహం వద్దకు ర్యాలీగా వచ్చి అక్కడినుంచి మెయిన్‌బజార్, పాత పోలీస్‌స్టేషన్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్పెయిన్ దేశస్థులు ఆర్డీటీ సంస్థ ఆధ్వర్యంలో అనేకమంది పేదప్రజలకు విరాళాలిచ్చి ఆదుకుంటున్నారని, అలాంటివారు రోడ్డుప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో లియోక్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసులు, సభ్యులు, బాబు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

తాడిపత్రి టౌన్ : ఈనెల 10న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌కు సంబంధించి మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను ఆపాలని, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ బంద్ నిర్వహించనున్నామన్నారు. విద్యార్థులందరూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బషీర్, రాజు, పుల్లయ్య, మనోహర్ పాల్గొన్నారు.

అర్హులందరికి గృహాల మంజూరు

పెద్దవడుగూరు : మండలంలోని చిత్రచేడు, రాంపురం, ఏ తిమ్మాపురం, కండ్లగూడూరు గ్రామాల్లో సొంతిల్లు లేనివారిని గుర్తించేందుకు హౌసింగ్ అధికారి వెంకటేశ్వర్లు గ్రామసభలు నిర్వహించారు. నేటికీ ప్రభుత్వం నుంచి గృహాలు మంజూరుకానివారు దరఖాస్తు చేసుకున్న పక్షంలో వాటిని పరిశీలించి త్వరలో గృహాలు మంజూరయ్యేందుకు అనుమతులు మంజూరుచేస్తామన్నారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోండి

యల్లనూరు : మండలంలో ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేయదలచిన రైతులు గడువు మీరిపోయిందని, వేరుశనగ బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవాలని ఏఓ ఆంజనేయులు తెలిపారు. వేరుశనగ విత్తుకు జులై 31 తేదీలోగా అనుకూలమన్నారు. ఇప్పటివరకు వర్షాలు పడకపోవడంతో ఈ పంట సాగుచేయలేదని, దీనిస్థానంలో ఆముదం, జొన్న, కొర్ర, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటలు సాగుచేసుకోవాలని సూచించారు.

12 వాహనాలకు రూ.2,400 జరిమానా

యల్లనూరు : మండలంలో తిరుమలాపురం క్రాస్ వద్ద మంగళవారం 12వాహనాలకు రూ.2,400ల జరిమానా విధించినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. రికార్డులు సరిగాలేని, హెల్మెట్లు ధరించనివారికి జరిమానాలు విధించినట్లు ఆయన తెలిపారు.

పనులను పరిశీలించిన డీఈ

యల్లనూరు : మండలంలోని కోడుముర్తి పంప్‌హౌస్ వద్ద జరుగుతున్న పనులను డీఈ చిన్నక్రిష్ణయ్య మంగళవారం పరిశీలించారు. పలు సూచనలు అందించారు.

ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ తహసీల్దార్

తాడిపత్రి రూరల్ : ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని ఆలూరు గ్రామంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ రామక్రిష్ణారెడ్డిల ఆధ్వర్యంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇప్పటికీ వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జనమూలంగా ఎన్నో వ్యాధులకు గురవుతారన్నారు. గ్రామస్థులతో డిప్యూటీ తహసీల్దార్ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీసుసిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : ప్రతిఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరిగా ఉండాలంటూ మంగళవారం పెద్దవడుగూరు, రాంపురం, చిట్టూరు, సీ రామరాజుపల్లి తదితర గ్రామాల్లో తహసీల్దార్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీఓ వెంకటాచలపతిలు గ్రామసభలు నిర్వహించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. అయితే నేటివరకు కొంతమంది వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవడం లేదన్నారు. మొత్తం మండలంలో 2,177మందిని వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారిగా గుర్తించగా, 974మంది మాత్రమే వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకున్నారన్నారు. వీటిని స్వచ్ఛభారత్ పథకం కింద నిర్మింపచేస్తున్నామన్నారు. ఏపీఓ రామక్రిష్ణారెడ్డి, గ్రామసర్పంచ్ మాధవిలు గ్రామంలో పర్యటించి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ అలివేలమ్మ, పంచాయతీ అధికారి చంద్రమౌళి, టీడీపీ నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తాం

పుట్లూరు : మండలంలో ఇళ్లులేని నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తామని తహసీల్దార్ పుల్లన్న తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఓబుళాపురం, దోసలేడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. పూరిగుడిసె, రేకులషెడ్డు, బండల ఇళ్లు వంటి గృహాలు ఉంటే వాటిని పరిగణనలోకి తీసుకొని ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇళ్లులేని లబ్దిదారులు అర్జీలు ఇవ్వాలని కోరారు. గ్రామసభల్లో జూనియర్ అసిస్టెంట్ ఉదయ్, టెక్నికల్ అసిస్టెంట్ నాగేంద్ర, వీఆర్వోలు, సెక్రెటరీలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మంగళగౌరీ వ్రతం



విశేషాలంకరణలో కనకదుర్గమ్మ, మంగళగౌరీ వ్రతాలను ఆచరిస్తున్న భక్తులు

అనంతపురం టౌన్ : శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకుని ఐదో రోడ్డులోని కనకదుర్గ భవాని దేవాలయంలో మంగళగౌరీ వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం కనకదుర్గమ్మ మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, అర్చనలు, వివిధరకాల పుష్పాలంకరణలు గావించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో గణపతి హోమం నిర్వహించారు. మంగళగౌరీమాతను కలశంపై ఆశీనులు గావించి విశేషంగా అలంకరించారు. పెద్దఎత్తున హాజరైన మహిళలు సామూహికంగా మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించారు. ఈసందర్భంగా మా తాభవాని హైమావతి వ్రత కథను చదవడంతోపాటు వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు. సాయంత్రం ఆలయ ఆవరణలో మహిళలు లలితాసహస్రపారాయణాలు చేయడంతోపాటు జ్యోతులు వెలిగించి అమ్మవారికి హారతులు పట్టారు.

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో

కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.50, టమోట-60, ఉల్లిగడ్డలు-20, ఉర్లగడ్డలు-20, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-40, మొటిక్కాయలు- 25, బెండకాయలు-25, బీరకాయలు-30, కాకరకాయలు-40, క్యారెట్-50, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-25, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.40.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : వైశాఖం (సెల్ ఫోన్ :085582227 72), లక్ష్మీనారాయణ : డీజే (సెల్‌ఫోన్: 9848957005), విజయ లక్ష్మి: దర్శకుడు (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: బాహుబలి-2 (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558-223078), సాయితేజ: గౌతమ్‌నంద (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: నక్షత్రం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.180, స్కిన్‌లెస్ చికెన్ : 200, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 360 హెచ్‌పీ గ్యాస్ : 340

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి బుధవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన ఎస్ఐ

పుట్లూరు : మండలకేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలను మంగళవారం ఎస్ఐ సురేష్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాల వీడియో రికార్డులను పరిశీలించారు. వాటి పనితీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎల్ఈడీ లైట్లను అమర్చారు. ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూస్తామని తెలిపారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనంతో పాటు విద్యను బోధించాలన్నారు. అనంతరం వండిన భోజనాన్ని పరిశీలించారు.

ప్రత్యామ్నాయ పంటలపై మక్కువ చూపండి

పుట్లూరు : మండలంలో వేరుశనగ పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటలపై మక్కువ చూపాలని మండల వ్యవసాయాధికారి అన్వేష్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే వేరుశనగ పంట విత్తుటకు అదును దాటిపోయిందన్నారు. జులై 31వరకే విత్తుకోవాలని శాస్త్రవేత్తలు తెలిపారన్నారు. ప్రత్యామ్నాయంగా జొన్న, కంది, పెసర, మినుము, కొర్ర, అలసంద, ఉలవ, పొద్దుతిరుగుడు వంటి పంటలు సాగుచేసుకోవాలని సూచించారు. ఈ విత్తనాలను కూడా సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు.

దాతల సాయంతో మహానుభావుల చిత్రపటాలు


పెయింటింగ్ వేసిన దృశ్యం

పుట్లూరు : మండలంలోని గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం దాతల సాయంతో వివిధ రంగాలకు చెందిన గొప్పవ్యక్తుల చిత్రపటాలను గోడలపై వేయించారు. దాతలు రంగమోహన్, నాయుడు, శివశంకర్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు, పెద్దయ్య, ప్రసాద్, రామాంజి, మల్లి, సూర్యనారాయణ, బాలులు కలిసి రూ.20వేలు అందించారని ప్రధానోపాధ్యాయుడు శంకర్ తెలిపారు. వీటితో పాటు వర్ణమాల, హల్లులు, గుణింతాలు కూడా వేశారు. కార్యక్రమంలో దాతలను ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు.

వాహనాల తనిఖీ

పుట్లూరు : మండలంలోని ఏ కొండాపురం వద్ద మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. రికార్డులు, లైసెన్సులు లేని 18వాహనాలకు రూ.2,700ల జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే తిమ్మాపురం, తక్కళ్లపల్లి, గాండ్లపాడు గ్రామాల్లో పర్యటించామన్నారు.

ఆంధ్రజ్యోతి
తాడిపత్రి
బుధవారం 09, ఆగస్టు 2017
5
● తాడిపత్రి ● తాడిపత్రి రూరల్ ● యాడికి ● పెద్దపప్పూరు ● పెద్దవడుగూరు

చింతల వెంకటరమణుడి ఆలయ హుండీ లెక్కింపు

తాడిపత్రి టౌన్ : స్థానిక శ్రీచింతల వెంకటరమణస్వామి ఆలయంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. దేవాదాయ శాఖ, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో సంవత్సర కాలంలో వచ్చిన హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ ఏడాది రూ.4,08,009లు హుండీ ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ జలదుర్గం దామోదర్‌దాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంబటి క్రిష్ణారెడ్డి, సభ్యులు పరిశె చంద్రశేఖర్, రవిప్రకాష్, శ్రీరంగయ్య, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

యాడికి : స్థానిక నెంబర్.3 పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు సూర్యప్రకాష్‌రెడ్డి, పరీదాలకు మంగళవారం తోటి సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుశీలాబాయి, ఉపాధ్యాయులు శివనాయక్, గోవిందమ్మ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, రవీంద్ర పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

పెద్దవడుగూరు : మండలంలోని గ్రామాల్లో ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులను మంగళవారం సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. 2016-17 సంవత్సరానికి సంబంధించి రూ.5.80కోట్లతో పనులు చేపట్టామని బీఆర్పీ మురాక్ తెలిపారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామసభ నిర్వహిస్తామన్నారు.

రోడ్లపై చందాలు వసూలు చేస్తే చర్యలు

పెద్దవడుగూరు : చిన్నపిల్లలు రోడ్లపై తాళ్లు అడ్డంగా పెట్టి వినాయక చవితి చందాలు వసూలు చేస్తున్నారని, ఇలా చేయకుండా తల్లిదండ్రులు చూడాలని ఎస్ఐ రమణారెడ్డి సూచించారు. రోడ్లపై తాళ్లు అడ్డంగా పెట్టడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు. పిల్లలు ఇలా చేస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని, పిల్లలు రోడ్లపై చందాలు వసూలు చేయకుండా ఆపాలని తల్లిదండ్రులకు సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి : ఏడీఏ

తాడిపత్రి రూరల్ : వేరుశనగ విత్తుకు జులై 31కి అదును దాటిందని, ప్రత్యామ్నాయ పంటలే వేసుకోవాలని ఇన్‌చార్జి ఏడీఏ రవీంద్ర తెలిపారు. జొన్న, కంది, పెసర, పొద్దుతిరుగుడు వంటి నవధాన్య పంటలు వేసుకోవాలన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో సైతం తట్టుకొని అధిక దిగుబడులు ఇస్తాయన్నారు. త్వరలోనే ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు సబ్సిడీపై అందచేస్తామని తెలిపారు. సూక్ష్మపోషకాలు సబ్సిడీపై అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కుష్టు, అంగవైకల్యంపై వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రి టౌన్ : స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం జిల్లా వైద్యాధికారులు కుష్టు వ్యాధి, అంగవైకల్యంపై వైద్యశిబిరం నిర్వహించారు. చేతివేళ్లు, కాలివేళ్ల వంకరలు పోయినవారికి, చర్మంపై దద్దుర్లు ఏర్పడిన రోగులకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో కొందరికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. వీరికి పలమనేరులో శస్త్రచికిత్సలు చేయించడం జరుగుతుందని వైద్యులు తెలిపారు. శస్త్రచికిత్స చేయించుకున్న వారికి రూ.8వేలు నగదు ఇవ్వడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సూర్యప్రకాష్‌రెడ్డి, అసిస్టెంట్ పారామెడికల్ ఆఫీసర్ బాల ఓబులు, సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

తెరుచుకున్న ఆలయాలు



ప్రత్యేక అలంకరణలో రాఘవేంద్రస్వామి

తాడిపత్రి టౌన్ : చంద్రగ్రహణం ముగియడంతో మూతపడ్డ ఆలయాలన్నీ తిరిగి తెరుచుకున్నాయి. మంగళవారం ఉదయం ఆలయాలను శుద్ధి చేసి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఆలయాలను తెరిచారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. గ్రహణదోష పరిహార పూజలు చేశారు.

యాడికి : మండలంలో చంద్రగ్రహణం సందర్భంగా మూసివేసిన పలు ఆలయాలను మంగళవారం శుద్ధిచేసి స్వామివార్లకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని చెన్నకేశవస్వామి, చింతవనం ఆంజనేయస్వామి, మండలంలోని రాయలచెరువు గ్రామంలోని చెన్నకేశవస్వామి తదితర ఆలయాలను శుద్ధిచేసి పూజలు నిర్వహించారు. చంద్రగ్రహణం దోషం ఆలయాలను శుద్ధి చేయడం వల్ల దోషం తొలగిపోతుందని పురోహితులు తెలిపారు.

ఘనంగా రాఘవేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు

తాడిపత్రి టౌన్ : స్థానిక శ్రీరామవేంద్రస్వామి మఠంలో మంగళవారం స్వామివారి ఆరాధన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు మూడురోజుల పాటు జరగనున్నాయి. ఉదయం నిర్మాల్య విసర్జన, అష్టోత్తర పారాయణ క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, పాదపూజలు, కనక మహాపూజలు, తులసీ అర్చన, హస్తోదకం, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం రథోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



పూజలందుకున్న శ్రీరాజరాజేశ్వరిదేవి, కోదండరామస్వామి



బుగ్గరామలింగేశ్వరుడు, చెన్నకేశ్వరుడికి పూజలు

ఎంఆర్ టీకాను తప్పని సరిగా వేయించాలి

తాడిపత్రి రూరల్ : మండలవ్యాప్తంగా 75 పాఠశాలలకు గాను 8,500మంది విద్యార్థులు న్నారని, వీరికి మంగళవారం నాటికి 74స్కూళ్లకు గాను 7,718మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు వేసినట్లు వైద్యాధికారి వేముల సత్యనారాయణ తెలిపారు. ఇందులో రావివెంకటాంపల్లి గ్రామంలో ఉన్న ఒక ప్రైవేటు పాఠశాలకు తప్ప మిగిలిన పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్లు వందశాతం పూర్తయినట్లు ఆయన తెలిపారు.

10 నుంచి అంగన్వాడీ సెంటర్లలో...

ఈనెల 10నుంచి అన్ని అంగన్వాడీ సెంటర్లలో ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని వైద్యాధికారి వేముల సత్యనారాయణ తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 63అంగన్వాడీ సెంటర్లకు గాను 7,500మంది 9నెలల వయస్సు నుంచి చిన్నారులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ అంగన్వాడీ సెంటర్లలో ఆరోగ్య సిబ్బంది దగ్గరుండి చిన్నారులకు వేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు అబ్దుల్‌రహిమాన్, షబ్బీర్ అహ్మద్, సుమతి, లక్ష్మీదేవి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మండలంలోని భీమునిపల్లి, రావులుడికి, కోనాపురం, చింతలచెరువు, తెలికి, మేడిమాకులపల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో క్రిష్టిపాడు వైద్యాధికారి డాక్టర్ శ్రీధర్‌రెడ్డి విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎంఆర్ టీకాను తప్పని సరిగా వేయాలన్నారు. ఈ టీకాను వేయించడం వల్ల మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఓ రామచంద్ర, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహాల మంజూరుకు గ్రామసభలు

యాడికి : మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో, మండలంలోని చందన గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ గృహాల మంజూరు కోసం అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ఎంపీపీ రంగయ్య మాట్లాడుతూ మండలంలో గతంలో నిర్వహించిన సాధికారిక సర్వేలో అద్దె ఇళ్లలో ఉన్న వారి వివరాలను తీసుకొని ఈ గ్రామసభల్లో వారికి సొంత ఇళ్లు ఉన్నాయా లేదా అని ఆరాతీసి అర్హులైనవారి జాబితాను హౌసింగ్ అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఇదివరకే ప్రభుత్వ గృహాలు పొందినవారు చాలామంది తిరిగి ఎన్టీఆర్ గృహాలు మంజూరుచేయాలని దరఖాస్తు చేసుకున్నారని, ఆ దరఖాస్తులను తిరస్కరించినట్లు తెలిపారు. అర్హులైనవారు దరఖాస్తు చేసుకుంటే ఎన్టీఆర్ గృహాలు మంజూరుచేసేందుకు వీలుగా ఉంటుందన్నారు. అనంతరం పలువురు ఎన్టీఆర్ గృహాల మంజూరు కోసం వినతిపత్రాలిచ్చారు. ఈ గ్రామసభల్లో సర్పంచ్ అనురాధ, ఎంపీటీసీ సభ్యులు బొంబాయిరమేష్‌నాయుడు, ఆదినారాయణ, ఈఓఆర్డీ నాగమ్మ, హౌసింగ్ ఏఈ వెంకటరమణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రంగయ్య

వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం

తాడిపత్రి టౌన్ : స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం సీఐ బాస్కర్‌రెడ్డి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. రానున్న వినాయకచవితి పండుగకు ఏర్పాటు చేయనున్న విగ్రహాల విషయంపై చర్చించారు. ఎక్కడెక్కడ విగ్రహాలు ఏర్పాటుచేస్తారో సమాచారం, ఏర్పాటుచేసే వారి వివరాలను అందజేయాలని సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మట్కా నిర్వాహకుల బైండోవర్



మట్కా నిర్వాహకులను హెచ్చరిస్తున్న ఎస్ఐ రమణారెడ్డి

పెద్దవడుగూరు : మండలంలోని పెద్దవడుగూరు, కిష్టిపాడు గ్రామాల్లో మట్కా నిర్వహిస్తున్న ఆరుగురు వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రమణారెడ్డి తెలిపారు. రాబోయే రోజుల్లో మట్కా నిర్వహించకుండా వారికి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. అనంతరం వారిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్

తాడిపత్రి రూరల్ : మండలంలోని ఇడుగూరు సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. వీటిని ఆర్డీవో కార్యాలయానికి బదలాయించినట్లు ఎస్ఐ తెలిపారు.

పావు గంటలో పట్టాదారు పాసుపుస్తకం

పుట్లూరు : మండలంలో పట్టాదారు పాసుపుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు పావుగంటలోనే పాసుపుస్తకం ఇస్తున్నామని తహసీల్దార్ పుల్లన్న తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టాదారు పాసుపుస్తకాన్ని రైతుకు అందించారు. మీసేవలో ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం పాసుపుస్తకం, టైటిల్‌డీడ్‌ను పొందవచ్చని తెలిపారు. రైతులు ఇక నుంచి పట్టాదారు పాసుపుస్తకాల కోసం కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగాల్సిన అవసరం లేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.